సాహితి గత వారం పుస్తకాలపై విశ్లేషణ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గుంటూరు fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

6-7-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 156, పేజీలు : 12 వెల : 6.50



కాంగ్రెస్‌లో చేరిన 'ఆదిపురుష్' హనుమాన్ 9లో

తీస్‌హజారీ కోర్టులో న్యాయవాది కాల్పులు


## ఇద్దరు నేతలపై వైఎస్సార్సీ సీరియస్

### మాజీ కార్యదర్శి మధుసూధన్‌రెడ్డి పార్టీ నుంచి సస్పెన్షన్

**అనంతపురం, జులై 5 ప్రభాతవార్త బ్యూరో :** అనంతపురం జిల్లాలో ఇద్దరు వైఎస్సార్సీ నేతలపై ఆ పార్టీ అధిష్టానవర్గం సీరియస్ అయింది. ఉరవకొండ వైసీపీ నేత అయిన వై.మధుసూధన్‌రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. శింగనమల నియోజకవర్గం వైఎస్సార్సీ నాయకుడు చామలూరు రాజగోపాల్‌పై కూడా సీరియస్ అయింది. వెంటనే సంజాయిషీకి సమాధానంచెప్పాలని ఆదేశాలుఇచ్చింది.. వివరాల్లోకి వెళితే.. గత నెల 29న సొంత పార్టీ నేతలపై వై.మధుసూధన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కూడేరులో భూ అక్రమాల్లో వైఎస్సార్సీ నాయకులు ఉన్నారంటూ వ్యాఖ్యలు, పరోక్షంగా మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి, ప్రణయ్‌రెడ్డిల మీద వ్యాఖ్యలు. మాజీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి చామలూరు రాజగోపాల్‌పై పార్టీ అధిష్టానవర్గం సీరియస్ అయింది. శింగనమల నియోజకవర్గం చామలూరు రాజగోపాల్ వివిధ కారణాల వల్ల అసంతృప్తి గళం వినిపించారని, ఆలూరు సాంబశివారెడ్డి పై ఆరోపణ చేశారని ఫిర్యాదులు పార్టీ అధిష్టాన వర్గానికి వెళ్లింది. గత ఏప్రిల్ 23వ తేదిన ఎమ్మెల్యేజొన్నలగడ్డ పద్మావతిపై వైఎస్సార్సీ నాయకులు ఆలూరు సాంబశివారెడ్డిపై చామలూరు రాజగోపాల్ ఆరోపణలు చేసినట్లు ఫిర్యాదులు ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో చామలూరు రాజగోపాల్‌పై కూడా పార్టీ అధిష్టానం సీరియస్ అయివారం రోజులలోపు వివరణ ఇవ్వాలంటూ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఇద్దరు నేతలు పార్టీ హద్దులు దాటారు అనిజిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య వెల్లడించారు. పార్టీ పరువుకు భంగం కల్గించినందుకు చర్యలు తీసుకున్నాం. పార్టీనిబంధనలకు వ్యతిరేకంగా ఎవరైనా ప్రవర్తిస్తే చర్యలుతప్పవని హెచ్చరించారు.



బుధవారం సాయంత్రం న్యూఢిల్లీలో ప్రధాని మోడీని కలుసుకున్న సిఎం జగన్

ఢిల్లీలో ప్రధానిని కలిసి రాష్ట్రానికి చెందిన ఇతర డిమాండ్లు కూడా పరిష్కరించాలని కోరిన సిఎం

ప్రత్యేక హోదా, రిసోర్స్ గ్యాప్ ఫండింగ్ తదితర అంశాలు ప్రస్తావించిన ముఖ్యమంత్రి

రాష్ట్రాభివృద్ధికి సహకరిస్తున్నందుకు ప్రధానికి ధన్యవాదాలు తెలిపిన సిఎం

## తక్షణమే పోలవరం నిధులివ్వండి

### ప్రధాని మోడీని కోరిన సిఎం జగన్

**విజయవాడ,జూలై5,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాభివృద్ధికి మీ నేతృత్వంలో కేంద్రం నుంచి అందుతున్న సహకారం మరువలేనిదని సిఎం జగన్ ప్రధాని నరేంద్రమోడీకి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రానికి జీవనాడి వంటి పోలవరం ప్రాజెక్ట్ త్వరితగతిన పూర్తికావడానికి సంపూర్ణం సహకారం ఇవ్వాలని పిఎం మోడీని సిఎం జగన్ అభ్యర్దించారు.విభజన సమయంలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని కోరారు.బుధవారం సాయంత్రం తన ఢిల్లీ పర్యటనల్లో భాగంగా సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రధాని నరేంద్ర మోడీని కలుసుకున్నారు.ఆయనను సముచిత రీతిన సత్కరించి జ్ఞాపికను అందించారు.ఆయన జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అనుసరిస్తున్న విధానాలను సిఎం జగన్ అభినందించారు. ఇటీవల ఆమెరికాతో సహా ఆయా దేశాల్లో ప్రధాని మోడీ భారతీయ ప్రతిష్టకు వన్నె తీసుకుని అనుసరించి విధానాలు స్ఫూరిదాయకమని ప్రశంసించారు.

అనంతరం ప్రధానితో భేటీ అయ్యారు.రాష్ట్రానికి సంబంధించిన వివిధంశాలపై ఆయన పోలవరం ప్రాజెక్ట్ తొలిదశ పూర్తికి కేంద్రం నుంచి 17,148 కోట్లు నిధుల మంజూరుకు అంగీకరించిన నేపథ్యంలో అత్యావరసర నిధులుగా రూ.12,911 కోట్లు నిధులు విడుదల చేయాలని ప్రధాని మోడీకి సిఎం జగన్ విజ్ఞప్తి చేసారు. డయాఫ్రం వాల్ నిర్మాణాపికి రూ.2020 కోట్లు నిదులు వెంటనే విడుదల చేయాలని కోరారు.రాష్ట్ర సమస్యలపై ఆయన వినతి పత్రం అందజేసారు.ఈ క్రమంలో లాంఛనప్రాయ మర్యాదల అనంతరం ప్రధాని మోడీతో సీఎం జగన్ భేటీ అయ్యారు. ఈ

≫2



### ఎన్సీపి అధ్యక్షుడిగా శరద్ పవార్ తొలగింపు

**ముంబయి,జులై 5:** బాబాయిపై తిరుగుబాటు చేసి డిప్యూటి సిఎంగా పదవిని పొందిన ఎన్సీపీ రెబెల్ అజిత్‌పవార్‌తాజాగా ఎన్సీపీ జాతీయ అధ్యక్షుడుగా శరద్‌పవార్‌ను తొలగిస్తున్నట్లు ప్రకటించారు. ఎన్నికల సంఘానికి రాసిన లేఖలో ఈఅంశాన్ని స్పష్టంగా వివరిస్తూ పార్టీ గుర్తు, ఎన్నికల గుర్తు, పార్టీ జెండా, పార్టీపేరు తమదేననిచెపుతూ తమను

≫11

### జగన్ ఆస్తుల వ్యవహారం

### విజయసాయికి సుప్రీం నోటీసులు

**విజయవాడ,జూలై5,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం వైఎస్ జగన్ ఆస్తులు,ఆర్ధిక లావాదేవీలు అంశానికి సంబంధించి కేసులో ఎంపి విజయసాయిరెడ్డికి సుప్రీం కోర్టు నోటీసులు జారి చేసింది. జగతి పబ్లికేషన్స్, భారతీ సిమెంటు తదితరంశాలకు సంబంధించిన ఆస్తుల ఆర్ధిక లావాదేవీలపై సిబిఐ కేసులు విచారణలో ఉన్నాయి.ఇవి అక్రమ పద్దతుల్లో సంపాదించారనే అభియోగాలపై సిబిఐ కేసులు నమోదు చేసింది.

ఈ కేసుల్లో విజయ సాయిరెడ్డిపైన అభియోగాలు ఉన్నాయి. సిబిఐ కేసుల విచారణ తేలే వరకు ఈడీ కేసుల విచారణ ఆపాలంటూ గతంలో తెలంగాణా హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను ఎన్‌ఫోర్సుమెంట్ డైరెక్టరేట్ (ఇడి) సుప్రీం కోర్టులో సవాల్ చేసింది. ఇడి పిటిషన్‌పై విచారణ చేపట్టిన సుప్రీం ధర్మాసనం సెప్టెంబరు 5వ తేదిలోగా సమాధానంచెప్పాలని ప్రతివాదులుగా ఉన్న విజయసాయిరెడ్డి,భారతీ సిమెంట్, జగతి పబ్లికేషన్లకు నోటీసులు ఇచ్చింది.

≫2

### వివేకా హత్య కేసు

### పిఎ కృష్ణారెడ్డి పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీం కోర్టు

**హైదరాబాద్, జూలై 5, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో తనను బాధితుడిగా చూడాలన్న వివేకా పిఎ కృష్ణారెడ్డి పిటిషన్‌ను సుప్రీం కోర్టు బుధవారం నాడు డిస్మిస్ చేసింది. ఇదే సమయంలో దస్తగిరి అప్రూవర్‌గా మారడాన్ని సవాల్ చేసే అధికారం తనకు వున్నట్లుగా కృష్ణారెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను కూ డా సుప్రీం కోర్టు కొట్టివేసింది. ఇదే అంశమై బుధవారం ఉదయం సుప్రీం కోర్టులో జరిగిన విచారణలో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. వివేకా హత్య కేసులో తాము జోక్యం చేసుకునేందుకు సిద్దంగా లేమని పేర్కొన్న సుప్రీం కోర్టు, ఈ విషయంలో వాద ప్రతివాదనలు తెలంగాణ హైకోర్టు ముందు చెప్పుకోవాలని పేర్కొంది.

### పోలవరం నిర్వాసితుల ఆర్తనాదాలు

## అర్యణ్యరోదనలేనా!

- ప్రభుత్వ రివర్స్ టెండరింగ్ ఓ డ్రామా
- నాలుగేళ్లుగా ఏ పనులూ జరగలేదు
- ప్రాజెక్టు నిర్మాణం పనులు ప్రశ్నార్థకమే
- మీడియాతో మాజీ మంత్రి దేవినేని



**అమరావతి, జులై5, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర రైతాంగానికి సాగునీరు అందించి, రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసే బహుళార్థ సాధక ప్రాజెక్టు పోలవరం అని టిడిపి సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. ఈ ప్రాజెక్టు 980 మెగావాట్ల విద్యుత్ అందించే గొప్ప ప్రాజెక్టు అన్నారు. అలాంటి పోలవరంను టిడిపి ప్రభుత్వం సమర్ధవంతంగా నిర్మిస్తే, జగన్‌రెడ్డి రాకతో దాని నిర్మాణం కలగానే మిగిలే పరిస్థితి ఏర్పడిందని దుయ్యబట్టారు.. బుధవారం టిడిపి జాతీయ కార్యాలయంలో దేవినేని మీడియాతో మాట్లాడారు. దివంగత రాజశేఖరరెడ్డి సిఎంగా ఉన్నపుడు పోలవరం ప్రాజెక్టునిర్వాసితులకు అందాల్సి న సాయాన్ని అప్పటి కాంగ్రెస్ దళారులు తినేశారని అన్నారు. చంద్రబాబు 2014లో సిఎం అయ్యాక ప్రాజెక్టును ఎట్టి పరిస్థితుల్లోనూ పూర్తి చేయాలన్న దృఢ సంకల్పంతో తెలంగాణ పరిధి లోని 7 ముంపు మండలాలను ఏపిలో కలపాలని కేంద్రాన్ని కోరి, పట్టుబట్టి సాధించారని అన్నారు. అదే సమయంలో గత ప్రభుత్వాలు ఆ ఏడు గ్రామాల్లోని నిర్వాసితులకు చేసిన అన్యాయాన్ని ఆయన చక్కదిద్ది వారి జీవితాల్లో వెలుగులు నింపారని అన్నారు.ప్రాజెక్టు పరిధిలోని ఒక్క నిర్వాసిత కుటుంబం రోడ్డునపడకుండా సకాలంలో పరిహారం అందించి వారికి అధునాతన హంగులతో ఇళ్ల నిర్మించారని తెలిపారు. పరిహారం కింద రూ.1150 కోట్లు వారి బ్యాంకు ఖాతాల్లో జమఅయ్యేలా చూశారని అన్నారు. టిడిపి ప్రభుత్వంలో 1440 మీటర్ల వరకు డయాఫ్రమ్ వాల్ నిర్మాణం జరిగిందన్నారు. గోదావరి గర్భంలోకి వెళ్లి అక్కడున్న కొండరాయిపై నిర్మాణం చేపట్టి, రికార్డుస్థాయిలో రూ.450 కోట్లతో జర్మనీకి చెందిన బావర్, ఎల్‌అండ్‌టి సంస్థలు డయాఫ్రమ్‌వాల్‌ను నిర్మించాయని తెలి పారు. జగన్‌మోహన్‌రెడ్డి సిఎం అయ్యాక తొలిసారి పోలవరంపై సమీక్ష చేసినపుడు ఆర్‌అండ్‌బికి సంబంధించి నిర్వాసితులకు ఇళ్ల నిర్మాణం జరుగు తోందని, డయాఫ్రమ్‌వాల్ నిర్మాణం పూర్తయిం దని, ఎర్తకమ్ రాక్‌ఫిల్ డ్యామ్ పనులు మొదలు పెడతామని అధికారులు చెప్పారని అన్నారు. ఆర్ అండ్ బి పరిహారం ఇచ్చి నిర్వాసితులకు న్యాయం చేస్తే,. సాంకేతిక కారణాల వల్ల అప్పర్ కాఫర్ డ్యామ్‌లోని గ్యాప్స్‌ను పూర్తిచేస్తామని, లోయర్ కాఫర్ డ్యామ్ ఎత్తు పెంచుతామని, తర్వాత ఈసీఆర్ఎఫ్ డ్యామ్ పనులు జరుగుతా యని అధికారులు క్లియర్‌గా చెప్పారని గుర్తుచేశారు. నాడు అధికారులు చెప్పినదానికి తలూపిన జగన్ రెడ్డి, తాడేపల్లి వచ్చి పనులు చేస్తున్న సంస్థలను తొలగిస్తున్నట్టు ప్రకటించారన్నారు. సిఎం నిర్ణ యాన్ని పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పిపిఏ) తీవ్రంగా ఖండించిందన్న విషయం ప్రజలందరికీ తెలిసిందే అన్నారు. కేంద్రానికి లేఖ కూడా రాసింద న్నారు. కాగా రివర్స్ టెండరింగ్ చేస్తే పోలవరం నిర్మాణంలో వచ్చే ఇబ్బందులకు గతంలో పనిచేసిన సంస్థలు సమాధానం చెబుతాయా? కొత్తగావచ్చిన సంస్థలు సమాధానం చెబు

≫11



### కొత్త రంగాలపై ఐటి పంజా

పన్ను ఎగవేతదారుల భరతం పట్టేందుకు చర్యలు

ఐవిఎఫ్ కేంద్రాలపై ఫోకస్

ఎన్‌ఆర్‌ఐ కోటా వైద్య సీట్లు, చెయిన్ స్టోర్లపైనా దృష్టి

వ్యాపారంగా మారిన మెడికల్ సీట్లు

కోట్లలో పన్ను ఎగవేస్తున్న మరికొన్ని రంగాలపైనా నిఘా

**న్యూఢిల్లీ, జులై 5:** దేశంలో ఇప్పటివరకూ పన్నుల ఎగవేతపై కేవలం కార్పొరేట్, వ్యాపార వర్గాలు, చలనచిత్ర నిర్మాతలు, పంపిణీ సంస్థలకే పరిమితంఅయిన ఐటిసోదాలు దాడులు ఇకపై విభిన్న రంగాలకు విస్తరించాయి. పన్ను చెల్లింపులపరిధిని మరింత విస్తృతంచేసేందుకు వీలుగా కొత్తకొత్త రంగాలపై దృష్టిసారించింది. తాజాగా దేశంలో పుట్టగొడుగుల్లా వెలుస్తున్న ఐవిఎఫ్ సెంటర్లపైనే ఫోకస్ పెంచింది. కృత్రిమ గర్భధారణ చికిత్స కేంద్రాల్లో ఐవిఎఫ్‌పేరిట లక్షల్లో గుంజుతున్న సంగతి తెలిసిందే. ఐవిఎఫ్ క్లినిక్‌లతోపాటు డిజైనర్ దుస్తుల మల్టీస్టోర్లు, చెయిన్ స్టోర్లుపైనా దృష్టి పెట్టింది. ఇక వైద్యకళాశాలల్లో ఎన్‌ఆర్‌ఐకోటా వైద్య విద్య సీట్లు కోట్లరూపాయలకు అమ్ముడవుతున్నాయి. ఎన్‌ఆర్‌ఐకోటా పిజి సీట్లకయితే ముందు ఏడాదినుంచే అడ్వాన్సు రిజర్వేషన్లలో పోతుంటాయి. 2023-24లో పన్ను పరిధిని మరింత పెంచేందుకువీలుగా ఆదాయపు పన్నుశాఖ ఈ రంగాలపై సోదాలునిర్వహించేందుకు కసరత్తులుమ్మరంచేసింది. వీరంతా కోట్లల్లోనే పన్నులు ఎగవేతకు పాల్పడుతున్నట్లు అంచనా.

చిన్న చిన్న క్లినిక్కుల తరహాలో ఇపుడు నగరానికి వెళ్లినా పదుల సంఖ్యలో కృత్రిమ గర్భోత్పత్తి కేంద్రాలు దర్శనమిస్తున్నాయి. ఐవిఎఫ్, ఐసియుఐ ఇతర విధానాల్లో మా సక్సెస్‌రేటు 90శాతం పైనే అంటూ వివిధరూపాల్లో ఇస్తున్న వ్యాపార ప్రకటనలకు పిల్లలులేని దంపతులు ఆకర్షితులవుతున్నారు. సంపన్నులయితే ఎంతైనా చెల్లించుకోగలుగుతారు. ఇపుడు సామాన్య మధ్యతరగతి కుటుంబాలు కూడా అనివార్యంగా ఈ వ్యవస్థను ఎంచుకుంటుండటంతో కోట్లల్లోనే ఈ వ్యాపారం జరుగుతోంది. దేశవ్యాప్తంగా చూస్తే మెట్రోనగరాలు, మహానగరాలు, మధ్యస్థాయి పట్టణాలకుకూడా ఈ ఐవిఎఫ్ కేంద్రాలు పుట్టగొడుగుల్లా పుట్టుకువచ్చాయి. దేశం మొత్తంగాచూస్తే లక్షల్లోనే వీటి సంఖ్య ఉంది. ఇవేమీ వీలుకానిపక్షంలో అద్దెగర్భం పద్దతి కూడా ఉందంటూ యువ దంపతులను ప్రోత్సహిస్తున్నారు. వీటి చెల్లింపులు కనిష్టంగా

≫2



బుధవారం నెల్లూరుజిల్లా కోవూరు మండలంలో యువగళం పాదయాత్రలో పాల్గొన్న లోకేష్

## రాష్ట్రానికి చంద్రబాబే బ్రాండ్ అంబాసిడర్

### పాదయాత్రలో లోకేష్

**కోవూరు(నెల్లూరు), జూలై 5 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబే బ్రాండ్ అంబాసిడర్ అని , పరిశ్రమలు తీసుకువచ్చి యువతకు 20 లక్షల మేర ఉద్యోగాలు కల్పిస్తామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్పష్టం చేశారు. శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని కోవూరు మండలం సాలు చింతల సెంటర్‌లోని యువగళం పాతయాత్ర సందర్భంగా ఏర్పాటు చేసిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేసిన ఇష్టారీతి హక్కులతో ప్రజలపై పెనుభారం పడిందన్నారు. రాష్ట్రం ఎటువైపు పోతుందనే ఆందోళన ప్రజల్లో స్పష్టంగా కనిపిస్తుందన్నారు. కులాల వారీగా, మతాల వారీగా ప్రజలను ఈ ముఖ్యమంత్రి విడదీశారని, ఐదుగురు కూడా కూర్చుని మాట్లాడే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈపాలనలో చివరకు న్యాయవాదులు కూడా రక్షణ చట్టం అడుగుతున్నారని పేర్కొన్నారు. గతంలో తమ పాలనలో 40 వేల పరిశ్రమలతో 6 లక్షల ఉద్యోగాలు ఇచ్చామని, అసెంబ్లీ సాక్షిగా దివంగత పరిశ్రమల శాఖ మంత్రి గౌతమ్‌రెడ్డి చెప్పారన్నారు. కియా పరిశ్రమ తెచ్చి 25వేల ఉద్యోగాలు కల్పించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి చేసే అప్పులు ప్రజలపై భారాలు మోపుతుందన్నారు. అగ్ర రాజ్యాల్లో సైతం సంక్షేమ పథకాలు

≫2

### ప్రధాని మోడీ రేపటినుంచి

## 4 రాష్ట్రాల పర్యటన

### ఐదు రాష్ట్రాల ఎన్నికల ప్రచారానికి శంఖారావం

**న్యూఢిల్లీ,జులై 5:** ప్రధాని నరేంద్రమోడీ ఈ వారంలో నాలుగు రాష్ట్రాల్లో సుడిగాలిపర్యటన చేయనున్నారు. ఛత్తీస్‌ఘర్, ఉత్తరప్రదేశ్‌లలో జులై ఏడున పర్యటిస్తారు. తెలంగాణ, రాజస్థాన్‌లలో మరుసటిరోజే పర్యటించనున్నారు. అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల్లో ప్రధాని పర్యటనతోనే ఎన్నికల ప్రచారానికి శంఖారావం పూరించినట్లవుతుందని పార్టీ నేతలు అంచనా. పలుప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు కూడాచేస్తారు. సుమారు 50వేల కోట్లవిలువైన ప్రాజెక్టుల ఆవిష్కరణలు ఉంటాయని పిఎంఒ వెల్లడించింది. ఉత్తరప్రదేశ్ మినహా మిగిలిన అన్ని రాష్ట్రాలుకూడా ఈ ఏడాదే ఎన్నికలకు వెళ్లనున్నాయి. ఛత్తీస్‌ఘర్‌లోని రాయ్‌పూర్‌లో ఉదయం అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనచేస్తారు. ఐదునేషనల్ హైవే ప్రాజెక్టులు సుమారు 6400 కోట్లవిలువైన వాటికి శంకుస్థాపనచేస్తారు. నాలుగుల్లే రహదారి రాయ్‌పూర్, కోడేబాద్ సెక్షన్‌లోను, జబల్‌పూర్, జగ్‌దల్‌పూర్ హైవేకు అనుసంధానంగా 53 కిలోమీటర్ల నాలుగులేన్ల రహదారి బిలాస్‌పూర్, పత్రాపలి భాగాల్లో ఎన్‌హెచ్130పై రహదారులు నిర్మిస్తున్నారు. ఇకారులేన్ల గ్రీన్‌ఫీల్డ్ రాయ్‌పూర్, విశాఖపట్టణం కారిడార్‌సెక్షన్‌కు కూడా భూమిపూజ చేస్తారు. 103 కిలోమీటర్ల పొడవాటి రాయ్‌పూర్ ఖరియార్ రోడ్‌రైల్‌లైన్‌ను జాతికి అంకితంచేస్తారు. 17 కిలోమీటర్ల కొత్త రైల్వేలైన్‌ను కూడా ప్రారంభించనున్నారు. కియోటి అంతాఘర్‌మధ్య ఈ లైన్ నిర్మించారు. ఐఒసికి సంబంధించిన బాట్లింగ్ యూనిట్‌ను కూడా ప్రారంభిస్తారు.

కోర్బా ప్రాంతంలో ఈప్రాజెక్టును ప్రారంబించనున్నారు. అలాగే ఆయుష్మాన్‌భారత్‌కింద 75 లక్షల కార్డులు కూడా అందచేస్తారు. ఆతర్వాత అక్కడి నుంచి యుపిలోని గోరక్‌పూర్‌లో పర్యటిస్తారు. గీతాప్రెస్ శతజయంత్సు వాల్లో పాల్గొంటారు. గోరక్‌పూర్‌నుంచి వందేభారత్‌ఎక్స్‌ప్రెస్‌ను కూడా ప్రారంభిస్తారు. గీతాప్రెస్ కార్యక్రమంలోనే చిత్రమయ శివపురాణ గ్రంధాన్ని విడుదలచేస్తారు. అక్కడే లీలాచిత్ర మందిరం కూడా సందర్శిస్తారు. గోరక్‌పూర్ రైల్వే స్టేషన్‌నుంచే లక్నో, జోధ్‌పూర్ అహ్మదాబాద్‌రూట్లలో వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లను ప్రారంభిస్తారు. గోరఖ్‌పూర్‌లో మోడీ రైల్వేస్టేషన్ అభివృద్ధి ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తారు. సాయంత్రం ఐదు గంటలకు వారణాశి చేరుకుని అక్కడ బహిరంగసభలో పాల్గొంటారు. అక్కడే అభివృద్ధిపనులకు శంకుస్థాపనచేస్తారు. 12,100 కోట్లవిలువైన ప్రాజెక్టులకు భూమిపూజచేస్తారని తేలింది. పండిట్‌దీన్‌దయాల్ ఉపాధ్యాయ జంక్షన్ సోన్‌నగర్ రైల్వేలైన్‌ను

≫11

హోం మంత్రి అమిత్‌షాతో సిఎం జగన్ భేటీ 2లో



బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్‌కు జ్ఞాపికను బహూకరిస్తున్న సీఎం జగన్

## కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో

# సిఎం జగన్ భేటీ

**విజయవాడ,జూలై5,ప్రభాత వార్త ప్రతినిధి:** రాష్ట్రానికి విభజన చట్టాన్ని అనుసరించి ఇంకా పెండింగ్‌లో ఉన్న నిధులు మంజూరు చేయాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు సీఎం జగన్ విజ్ఞప్తి చేసారు.బుధవారం తన ఢిల్లీ పర్యటనలో భాగంగా సీఎం జగన్ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలుసుకున్నారు. ఆమెతో సుమారు గంట పాటు పలు అంశాలు చర్చించారు. రాష్ట్రానికి రావాల్సిన పెండింగ్ నిధులు కేటాయించాలని కోరారు.కీలకంగా పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి చేసారు.రాష్ట్రంలో పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని,ఇందుకు కేంద్రం నుంచి నిధులను ఇచ్చి సహకరించాలని కోరారు. తమ ప్రభుత్వం సంక్షేమ పథకాలకు సంబంధించి నిధులను సద్వినియోగం చేస్తుందన్నారు.రాష్ట్రం ఈ విద్యా సంవత్సరం నుంచి ఐదు వైద్య కళాశాలను ప్రారంభిస్తున్నామని తెలిపారు.ఈ విషయంలో కేంద్రం నుంచి అవసరమైన నిధుల విషయంలో సహకారం అందించినందుకు ధన్య వాదాలు తెలిపారు. మరో మూడు వైద్యకళాశాలల నిర్మాణం పూర్తయినందున వాటిలో తరగతుల ప్రారంభానికి సహకరించాలని కోరారు. వచ్చే విద్యా సంవత్సరంలో ఇవి అందుబాటులోకి వచ్చేందుకు సహకరించాలన్నారు. ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయరంగంలో, పారిశ్రామిక రంగాల్లో ముందడుగులు వేస్తుందని వివరించారు. ప్రభుత్వ పాఠశాలలను గ్లోబల్ ఏడ్యుకేషన్ దిశలో తీర్చి దిద్దుతున్నామన్నారు.ఇందుకు సహకరించాలని విజ్ఞప్తి చేసారు.నిర్మలా సీతారామన్‌ను సిఎం జగన్ ఎపి ప్రభుత్వం తరపున సముచిత రీతిన సత్కరించారు. మిఠాయిలు.జ్ఞాపికను అందించారు.

# పోలవరం నిధులివ్వండి

≫ సందర్భంగా విజ్ఞాపన పత్రంలోని పలు అంశాలతో సహా పలు విషయాలను ప్రధాని దృష్టికి తీసుకుని వచ్చారు సీఎం జగన్.పోలవరం ప్రాజెక్టు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత సంకల్పంతో ముందుకు సాగుతోందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చేదిశగా ప్రాజెక్టు నిర్మాణం కొనసాగుతుందన్నారు.ఈ ప్రాజెక్టు విషయంలో కేంద్రప్రభుత్వం తగిన సహకారం అందిస్తే కొద్దికాలంలోనే ఇది వాస్తవరూపంలోకి వస్తుందన్నారు. ఫలితాలు ప్రజలకు అందుతాయన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం తాను సొంతంగా సొంత ఖజానా నుంచి ఖర్చు చేసిన నిధులు భారీగా కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్నాయని,వాటిని విడుదల చేయాలని కోరారు..పోలవరం ప్రాజెక్టు అంచనాలను టెక్నికల్ అడ్వయిజరీ కమిటీ రూ.55,548 కోట్లుగా నిర్ధారించిందన్నారు. వెంటనే దీనికి ఆమోదం తెలపాల్సిందిగా కోరుతున్నానన్నారు.మంచి నీటి సరఫరా అంశాన్ని కూడా పోలవరం ప్రాజెక్టులో భాగంగా చూడాలన్నారు. ప్రాజెక్టు నిర్మాణంలో కాంపొనెంట్ వారీగా నిబంధనలను సడలించాలని విజ్ఞప్తి చేసారు. పోలవరం బాధితులకు వీలైనంత త్వరగా పరిహారం ఇవ్వాలన్నారు. ఆలస్యం అవుతున్న కొద్ది ప్రాజెక్టు వ్యయం పెరిగిపోతుందనే విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాన్నారు.రాష్ట్ర విభజన జరిగి తొమ్మిది ఏళ్లు కావొస్తోందన్నారు. ఇప్పటి వరకు రాష్ట్రానికి నెరవేర్చాల్సిన అనేక అంశాలు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయన్నారు. తెలంగాణా డిస్కంల నుంచి ఏపీ జెన్కోకు రావాల్సిన బకాయిలు అలానే ఉన్నాయన్నారు.2014 జూన్ నుంచి 2017 జూన్ వరకు సరఫరా చేసిన విద్యుత్తుకు సంబంధించి రూ.7,058 కోట్లు రావాల్సి ఉందన్నారు.వీటిని వెంటనే ఇప్పించాల్సిందిగా కోరుతున్నానన్నారు.జాతీయ ఆహార భద్రతా చట్టం కింద లబ్దిదారుల ఎంపికలో హేతుబద్ధత పాటించకపోవడం వల్ల రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు.దీని వల్ల పీఎంజీకేవై కార్యక్రమం కిందకు రాని, 56లక్షల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వమే సొంతంగా రేషన్ ఇస్తోందన్నారు.దాదాపు రూ.5,527 కోట్ల భారాన్ని మోయాల్సి వస్తోందన్నారు.ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ చేసిన విజ్ఞప్తి సరైనదేనన్నారు. నీతి ఆయోగ్ కూడా నిర్ధయించిన నేపథ్యంలో తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం వినియోగించని కోటాను రాష్ట్రాన్ని కేటాయించాల్సిందిగా సీఎంజగన్ ప్రధాని నరేంద్రమోదీని కోరారు.రాష్ట్ర విభజన సమయంలో ప్రత్యేక హోదా ఇస్తామంటూ పార్లమెంటు సాక్షిగా కేంద్రం హామీ ఇచ్చిందన్నారు.ఈ హామీని అమలు చేయడం వలన రాష్ట్రంలో అనేక సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. రాష్ట్రానికి గ్రాంట్లు, పన్ను రాయితీలు లభిస్తాయన్నారు.ఆర్థికంగా రాష్ట్ర ప్రభుత్వానికి మేలు జరుగుతుందన్నారు.పెద్ద ఎత్తున పరి శ్రమలు రావడానికి అవకాశం ఉంటుందన్నారు.సేవారంగం విస్తరిస్తుందన్నారు. స్వయం శక్తి దిశగా రాష్ట్రం అడుగులు వేసేందుకు తోడ్పడుతుందన్నారు.రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో 13 జిల్లాలను 26 జిల్లాలుగా చేసామన్నారు.ప్రతి జిల్లాకు సుమారు 18లక్షల మంది జనాభా ఉన్నారు.కొత్తగా కేంద్రం అనుమతి మంజూరు చేసిన మూడు మెడికల్ కాలేజీలతో కలిపి మొత్తంగా 14 వైద్య కళాశాలలు మాత్రమే ఉన్నాయని సీఎం జగన్ ప్రధాని నరేంద్రమోదీకి వివరించారు.

జిల్లాకు ఒక్కటి తగ్గకుండా మిగిలిన 12 కాలేజీలకు వీలైనంత త్వరగా అనుమతులు మంజూరు చేయాలని కోరుతున్నానన్నారు. ఈ కాలేజీలకు సంబంధించి కేంద్రం తగిన విధంగా సహాయపడాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. వైఎస్సార్ కడప జిల్లాలో స్టీల్‌ప్లాంట్ ఏర్పాటు చేస్తామని ఏపీ పునర్విభజనచట్టంలో కేంద్రం హామీ ఇచ్చిందన్నారు.ఈ ప్లాంట్ నిలదొక్కుకోవాలంటే ఖనిజ కొరత లేకుండా ఏపీ ఎన్ఎండీసీకి గనులు కేటాయించాలని సీఎం జగన్ ప్రధానికి విజ్ఞప్తి చేసారు.ఏపీ తెలంగాణా రాష్ట్రాలకు సంబంధించిన చాలా ద్వైపాక్షిక అంశాలు పరిష్కారానికి నోచుకోలేదన్నారు.వీటిపై వెంటనే దృష్టి సారించమని కోరుతున్నా మన్నారు. గతంలో ప్రస్తావించిన ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో పేర్కొన్న అంశాలపై కేంద్ర ఆర్థిక కార్యదర్శి నేతృత్వంలో ఒక కమిటీని ఏర్పాటు చేసారు.ఈ కమిటీ ఇప్పటికే పలు ధపాలుగా చర్చల జరిపి కొంత పురోగతి సాధించిందన్నారు.కీలక అంశాలన్నీ ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయన్న విషయాన్ని ప్రధాని దృష్టికి సీఎం జగన్ తీసుకుని వచ్చారు.2014-15 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రిసోర్స్ గ్యాప్ ఫండింగ్ కింద రూ.36.625 కోట్ల రూపాయిలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం చెప్పింది.ఈ నిధులను వెంటనే విడుదలచేయాల్సిందిగా,సంబంధిత శాఖలకు తగిన ఆదేశాలు ఇవ్వాల్సిందిగా కోరుతున్నానన్నారు.గతంలో ఉన్న ప్రభుత్వం పరిమితికి మించి రుణాలు వాడిందన్న కారణంతో ఇప్పుడు రాష్ట్ర రుణాల పరిమితులపై ఆంక్షలు విధించారు.ఈ ప్రభుత్వం తప్పులేక పోయినప్పటికి నిబంధనల ప్రకారం ఇచ్చిన రుణపరిమితినికుడా తగ్గించారు.2021-22లో రూ.42,471 కోట్లు రుణపరిమితికి కల్పించింది. తదుపరి కాలంలో రూ.17,923 కోట్లు తగ్గించారు. కోవిడ్ మహమ్మారి సృష్టించిన ఆర్థిక విపత్తు సమయంలో కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది.ఈ విషయంలో జోక్యం చేసుకుని సానుకూల నిర్ణయం తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నానన్నారు,.దాదాపు గంటన్నర పాటు సీఎం జగన్, ప్రధాన మంత్రి నరేంద్రమోదీ మధ్య భేటీ జరిగింది.



కియా మోటార్స్ ప్రతినిధులను సత్కరిస్తున్న మంత్రి అమర్‌నాథ్

## మంత్రి అమర్నాధ్‌ను కలిసిన

# కియా మోటార్స్ ప్రతినిధులు

**విశాఖపట్నం, జూలై 5, ప్రభాతవార్త:** రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్‌ను కియా మోటార్స్ ప్రతినిధులు గురువారం స్థానిక సర్క్యూట్ హౌస్‌లో కలుసుకున్నారు. కియా మెటార్స్ కంపెనీ గడిచిన నాలుగు సంవత్సరాలలో 10లక్షల కార్ల ఉత్పత్తిని పూర్తి చేసుకున్న నేపధ్యంలో ఈనెల 13వ తేదీన అనంతపురంలో నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమానికి మంత్రి అమర్నాధ్‌ను ఆహ్వానించారు కియా మోటర్స్ డాంగ్ లీ తదితరులు మంత్రి అమర్నాధ్‌తో మాట్లాడుతూ గడిచిన నాలుగు సంవత్సరాలలో తమ కంపెనీ ఎదుగుదలకు ప్రభుత్వం ఇచ్చిన సహాయ సహకారాలు కృతజ్ఞతలు తెలియజేశారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం సహకారంతో భారతదేశంలో కియా కంపెనీ ఆటోమోటివ్ మ్యానుఫ్యాక్చరింగ్ రంగంలో ఉన్నత శిఖరాలకు చేరుకుందని చెప్పారు.

13వ తేదీ జరిగే కార్యక్రమంలో కంపెనీ తయారు చేసిన 10లక్షల కారు విడుదల మంత్రి అమర్నాధ్ డాంగ్ లీ కోరారు.

# ఐటి పంజా

≫ 30 లక్షలవరకూ ఉంటుందన్న అంచనాలు న్నాయి. వీటన్నింటి గణాంకాలు సేకరించిన ఆదాయపు పన్నుశాఖ ఇపుడు ఈ రంగాలపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. వాటి ఆదాయపు పన్ను రిటర్నులను పరిశీలించి తద్వారా వాటికి నోటీసులు జారీచేయాలన్న నిర్ణయానికి వచ్చింది. అలాగే డిజైనర్ బ్రాండ్ దుస్తులవ్యాపారం కూడా వందల కోట్లలో ఉంది. ప్రభుత్వ కల్పించే ప్రోత్సాహకాలు అందుకుంటున్న ఈ వ్యాపార వేత్తలు పన్నులు ఎగవేతకు పాల్పడుతున్నట్లు కచ్చితమైన నిర్ధారణకు వచ్చిన ఐటిశాఖ వీటిపైనా సోదాలకు ఉపక్రమి స్తోంది. ఇక వైద్యవిద్య అంటేనే కోట్లరూపాయల్లో ఖర్చు. అందులోనూ పిజి సీట్ల వ్యాపారం సంగతి ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలే ఈ సీట్లను వాణిజ్యక్రమంచేయడంలో పాలుపంచుకుంటున్నాయి. నిర్వహణ, మౌలిక వనరుల పెంపుకోసమే అభివృద్ధినిధులు రూపంలో తీసుకుంటున్నట్లు మేనేజ్‌మెంట్లు చెపుతున్నాయి.

# సుప్రీం నోటీసులు

≫ ఈ కేసు పూర్తి స్థాయి విచారణ ద్విసభ్య ధర్మాసనంతో చేపట్టాలో, త్రిసభ్య ధర్మాసనం చేపట్టాలో అదే రోజు నిర్ణయిస్తామని సుప్రీం కోర్టు వెల్లడించింది.

సిబిఐ, ఇడి కేసుల విచారణ సమాం తరంగా కొన సాగించవచ్చునని గతంలో హైదారా బాద్‌లని సిబిఐ కోర్టు తీర్పును ఇచ్చింది.దీనిపై 2021లో తెలంగాణా హైకోర్టు సిబిఐ చార్జీషీట్లు తీర్పు వెల్లడై తరు వాతనే ఇడి కేసులు విచారణ చేపట్టాలని తీర్పు ఇచ్చింది.ఈ తీర్పుకు వ్యతిరేకంగా ఇడి సుప్రీం కోర్టును ఆశ్రయించింది. ఆ న్యాయ స్థానం కేసును విచారిస్తుంది.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:05/07/23

DAY - SINGAM SERIES Dr No:194
1st Prize Rs.100000/- 489869
2nd Prize Rs.7000/- 95115
3rd Prize Rs.3500/-
05701 18049 20373 26414 47096
50082 51028 57674 76501 94474
4th Prize Rs.200/-
0167 0413 2266 3564 6117 6660 6899
7537 8077 8093
5th Prize Rs.100/-
0153 0686 1395 1764 2684 3809 4046
6207 6771 8023
6th Prize Rs.50/-
0042 1623 2651 4835 6394 7838 9174
0169 1728 2668 4881 6484 7865 9251
0331 1799 2891 4958 6504 7899 9268
0344 1929 2921 5126 6664 7925 9295
0393 1942 3605 5290 6950 8192 9377
0516 2036 3909 5325 7098 8419 9533
0597 2064 4238 5410 7122 8656 9650
0684 2157 4296 5642 7210 8782 9656
0970 2165 4328 5739 7250 8817 9705
1007 2239 4362 5855 7283 8836 9828
1056 2263 4570 5932 7546 8924
1246 2428 4572 5994 7547 8963
1275 2543 4626 6269 7652 8988
1550 2621 4638 6321 7662 8999
1607 2645 4729 6362 7687 9027

DAY - KUIL SERIES Dr No:194
1st Prize Rs.100000/- 287350
2nd Prize Rs.7000/- 90685
3rd Prize Rs.3500/-
10167 17079 24563 34750 40085
48580 63532 65318 71823 99959
4th Prize Rs.200/-
0115 1321 2173 3726 4870 5019 6825
6931 7117 9605
5th Prize Rs.100/-
1505 3428 3510 4592 5454 6073 6269
7610 7619 8938
6th Prize Rs.50/-
0023 1174 2743 4159 5967 7268 8820
0049 1518 2828 4198 5980 7468 8884
0091 1532 3034 4419 6162 7543 9158
0140 1585 3048 4444 6262 7625 9209
0296 1726 3073 4652 6393 7655 9226
0401 1884 3171 4909 6411 7856 9297
0413 1960 3229 5049 6420 7920 9585
0447 1964 3339 5126 6442 8131 9636
0486 1977 3347 5194 6635 8383 9754
0583 1990 3404 5466 6650 8427 9762
0602 2098 3423 5536 6679 8499
0781 2448 3472 5635 6700 8508
0856 2596 3561 5725 6874 8604
0972 2719 3676 5828 7070 8654
1074 2734 4158 5870 7176 8656

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:05/07/23

DAY - ROSA SERIES Dr No:194
1st Prize Rs.100000/- 592947
2nd Prize Rs.7000/- 72821
3rd Prize Rs.3500/-
11370 16274 23150 33530 47872
72670 80366 90453 98646 99297
4th Prize Rs.200/-
0910 1359 1405 1617 2678 2759 3262
3297 7597 9043
5th Prize Rs.100/-
0437 0660 2013 2863 4092 4952 6992
8700 9176 9972
6th Prize Rs.50/-
0110 1237 2681 4240 5508 7358 8685
0163 1437 2731 4322 5726 7443 8909
0223 1613 2897 4331 5743 7516 8942
0478 1762 2925 4364 5843 7663 8959
0514 1983 3072 4630 5992 7667 9010
0548 2033 3108 4704 6063 7677 9033
0694 2073 3148 4777 6118 7841 9039
0819 2099 3290 4838 6326 8138 9193
0837 2277 3306 4949 6436 8214 9265
0905 2280 3735 5010 6452 8320 9952
0913 2532 3739 5229 6485 8321
0958 2556 3955 5255 6525 8344
1153 2567 3964 5377 6727 8473
1155 2647 4035 5455 6818 8474
1218 2673 4214 5464 6854 8518

DAY - DEAR SERIES Dr No:194
1st Prize Rs.100000/- 617385
2nd Prize Rs.7000/- 10754
3rd Prize Rs.3500/-
10813 15192 17927 22278 41822
57745 77438 84103 91262 99970
4th Prize Rs.200/-
0200 0864 4891 5619 5971 6246 6616
8662 9492 9847
5th Prize Rs.100/-
0028 0074 3144 4954 5339 6923 8747
8781 9198 9551
6th Prize Rs.50/-
0027 1457 3138 4588 6350 7688 9152
0134 1577 3241 4834 6391 7766 9169
0211 1581 3243 4903 6661 7956 9254
0283 1613 3249 4961 6708 7971 9416
0284 1661 3291 4976 6733 8615 9455
0327 1857 3339 4994 6858 8657 9457
0665 2044 3400 4996 6912 8660 9506
0765 2083 3425 5109 6963 8685 9671
0803 2086 3450 5241 7114 8786 9684
0825 2162 3818 5501 7240 8811 9912
0872 2336 4005 5930 7328 8814
0943 2337 4053 5995 7434 8829
0947 2521 4201 6091 7561 8854
1205 2605 4343 6272 7603 8927
1260 2899 4479 6287 7677 9026

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:05/07/23

DAY - THANGAM SERIES Dr No:194
1st Prize Rs.100000/- 215803
2nd Prize Rs.7000/- 49521
3rd Prize Rs.3500/-
09419 12841 14772 18633 38617
38656 45120 75888 85286 94214
4th Prize Rs.200/-
0076 0724 0871 0924 2453 3454 4741
5669 6736 9170
5th Prize Rs.100/-
0196 2033 2355 2364 2493 2850 3956
4451 9092 9594
6th Prize Rs.50/-
0036 1858 3234 4992 6374 8308 9292
0114 2102 3236 5007 6404 8343 9323
0143 2185 3276 5264 6876 8386 9325
0459 2227 3280 5464 6886 8430 9371
0494 2278 3529 5474 7092 8500 9447
0673 2360 3777 5599 7181 8545 9480
1029 2458 3782 5629 7210 8675 9561
1048 2462 3926 5717 7305 8694 9843
1129 2511 3929 5720 7332 8746 9954
1256 2562 4016 5737 7399 9005 9995
1270 2606 4116 5845 7578 9028
1478 2892 4483 6121 7885 9033
1736 2930 4689 6130 8119 9175
1758 3188 4803 6255 8147 9218
1817 3215 4966 6314 8235 9256

DAY - VAIRAM SERIES Dr No:53
1st Prize Rs.50000/- 964972
2nd Prize Rs.7000/- 92836
3rd Prize Rs.3500/-
36561 40793 51243 53618 71714
82283 89722 95412 97125 99415
4th Prize Rs.200/-
0216 1525 2029 2806 2860 4707 5352
6562 7902 8656
5th Prize Rs.100/-
0963 3457 3470 4835 5529 7092 7280
8916 8978 9134
6th Prize Rs.50/-
0075 1139 2863 4915 6347 7455 9127
0150 1278 3017 4933 6402 7543 9220
0228 1508 3113 4955 6456 7585 9221
0268 1603 3185 5045 6550 7655 9263
0359 1668 3375 5370 6591 7688 9510
0381 1858 3467 5674 6595 7749 9530
0469 1917 3583 5727 6658 7806 9785
0526 1973 3774 5741 6741 7961 9821
0543 2065 3816 5822 6819 8117 9871
0578 2106 3833 5830 6924 8169 9952
0597 2152 4115 5867 7038 8444
0665 2359 4167 6036 7064 8670
0798 2405 4294 6138 7190 8674
0927 2682 4728 6318 7206 8798
1058 2824 4840 6345 7446 8813

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:05/07/23

DAY - NALLANERAM SERIES Dr No:194
1st Prize Rs.50000/- 514955
2nd Prize Rs.7000/- 27466
3rd Prize Rs.3500/-
00226 29867 32351 33007 42742
47024 51613 51924 78784 98132
4th Prize Rs.200/-
1396 2027 2324 2535 3291 5955 6010
6448 7960 8628
5th Prize Rs.100/-
1354 1466 2496 3411 4554 5387 6712
7911 8546 8688
6th Prize Rs.50/-
0006 1851 3270 4719 5829 7223 8456
0190 1917 3522 4722 5863 7311 8882
0352 1920 3688 4751 5866 7376 8940
0480 2110 3728 4940 5962 7411 9006
0912 2148 3996 5045 6383 7458 9302
1100 2262 4053 5046 6409 7624 9359
1129 2300 4184 5101 6443 7647 9659
1146 2611 4193 5104 6474 7669 9780
1332 2679 4204 5116 6547 7768 9812
1385 2757 4350 5124 6797 7914 9917
1601 2889 4423 5140 6850 8050
1632 2920 4469 5186 6920 8125
1786 2921 4513 5254 7035 8170
1817 2981 4582 5534 7073 8192
1829 3254 4659 5638 7126 8434

DAY - MANI SERIES Dr No:53
1st Prize Rs.50000/- 983574
2nd Prize Rs.7000/- 56247
3rd Prize Rs.3500/-
12979 16796 35594 39131 48259
49334 69107 72843 84525 90492
4th Prize Rs.200/-
0740 1912 2582 5992 6015 6101 7027
8271 8332 8950
5th Prize Rs.100/-
2200 2258 4076 5045 8384 8471 8893
9257 9311 9975
6th Prize Rs.50/-
0174 1609 3308 5252 6419 7661 9065
0198 1724 3338 5399 6564 7748 9132
0268 1798 3351 5448 6589 7820 9175
0351 2147 3362 5526 6667 7829 9219
0377 2252 3684 5778 6745 7863 9402
0520 2259 3800 5804 6978 8118 9468
0526 2319 4086 5816 7059 8200 9502
0710 2597 4400 5929 7105 8438 9850
0713 2621 4599 5970 7378 8482 9881
0905 2636 4650 6051 7409 8508 9988
0924 2904 4711 6137 7427 8649
1038 3033 4898 6251 7485 8662
1082 3099 4951 6332 7496 8699
1447 3202 5079 6339 7498 8851
1564 3266 5235 6349 7615 8964

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:05/07/23

DAY - KUMARAN SERIES Dr No:194
1st Prize Rs.50000/- 946813
2nd Prize Rs.7000/- 32285
3rd Prize Rs.3500/-
05175 13552 28373 42542 45262
62007 64368 68140 76650 88944
4th Prize Rs.200/-
0113 1200 1526 2504 2772 4604 6195
6336 7793 8002
5th Prize Rs.100/-
0597 2158 2283 4258 4323 5105 5338
5359 5896 8626
6th Prize Rs.50/-
0098 1498 3524 5535 7071 8692 9455
0112 1594 3564 5544 7174 8839 9500
0477 1663 3584 5679 7262 8874 9511
0512 1728 3632 5831 7276 8896 9639
0604 2057 3673 5956 7319 8898 9678
0764 2076 3694 6035 7475 8934 9679
0815 2143 3719 6219 7647 9132 9691
0848 2215 3781 6246 7739 9175 9697
1012 2335 4019 6318 7848 9192 9880
1016 2645 4062 6368 8041 9200 9910
1088 3117 4153 6404 8059 9273
1160 3181 4533 6449 8099 9337
1329 3182 4973 6729 8413 9410
1337 3372 5152 6744 8459 9414
1435 3478 5529 6993 8649 9436

DAY - VISHNU SERIES Dr No:194
1st Prize Rs.50000/- 748504
2nd Prize Rs.7000/- 57357
3rd Prize Rs.3500/-
17297 21411 23012 24970 62105
71678 72260 77276 82385 97076
4th Prize Rs.200/-
0666 1445 2439 4520 5202 6147 7301
7518 8265 8273
5th Prize Rs.100/-
0965 3515 4648 4752 5734 6256 6597
7350 7685 9550
6th Prize Rs.50/-
0033 1738 3185 4346 6358 7543 9265
0047 1907 3343 4406 6372 7591 9368
0092 1987 3437 4454 6482 7624 9397
0096 2018 3511 4488 6591 8007 9398
0103 2024 3656 4678 6924 8164 9468
0241 2074 3734 4896 7034 8279 9561
0409 2085 3774 5226 7053 8366 9617
0931 2489 3790 5277 7065 8472 9717
1076 2490 3799 5456 7093 8595 9738
1095 2551 3817 5522 7208 8678 9998
1107 2854 4007 5609 7306 8839
1448 2864 4032 5933 7373 8951
1524 2928 4069 5995 7394 8966
1702 2940 4108 6095 7410 9108
1703 3083 4146 6210 7536 9165

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:05/07/23

SWARNALAXMI SERIES Dr No:194
1st Prize Rs.50000/- 816263
2nd Prize Rs.7000/- 38100
3rd Prize Rs.3500/-
16855 27342 38944 49314 51685
62433 73107 84439 84910 95513
4th Prize Rs.200/-
1797 2225 2708 5240 5261 6264 6324
6488 6914 9760
5th Prize Rs.100/-
1004 1992 3890 4530 5573 7382 7460
7939 8733 9392
6th Prize Rs.50/-
0079 1742 3059 3855 6032 7181 9151
0158 1772 3092 4093 6219 7525 9168
0183 1833 3127 4103 6286 7583 9448
0204 2136 3132 4687 6347 7747 9467
0550 2264 3323 4711 6428 7795 9561
0574 2273 3463 4741 6536 8085 9622
0751 2483 3602 4764 6641 8256 9634
0870 2691 3622 5028 6661 8290 9678
0890 2729 3634 5201 6727 8297 9955
1082 2869 3653 5393 6753 8364 9997
1088 2906 3662 5483 6780 8394
1259 2911 3699 5493 6815 8534
1287 2933 3735 5551 6850 8964
1570 2991 3749 5568 6997 9098
1741 3034 3819 5570 7115 9150

DAY - LION SERIES Dr No:53
1st Prize Rs.50000/- 948665
2nd Prize Rs.7000/- 26815
3rd Prize Rs.3500/-
15206 15660 26356 37461 48113
59240 61748 72698 83446 94712
4th Prize Rs.200/-
0428 2057 2510 2638 2861 6943 7017
7500 8305 9498
5th Prize Rs.100/-
1505 2157 2229 2682 3942 4759 6594
7186 7504 9268
6th Prize Rs.50/-
0017 1698 3530 4528 6464 7525 8520
0143 1704 3615 4636 6491 7542 8678
0632 1909 3622 4672 6602 7785 8799
0681 2167 3707 4819 6715 7813 8828
0930 2180 3786 4912 6723 7855 8857
0960 2344 3832 4932 6921 7943 9018
1011 2547 3940 5235 6952 7981 9019
1044 2644 3969 5236 6953 8043 9074
1046 2709 3999 5627 6980 8065 9439
1239 2715 4088 5644 7065 8097 9958
1244 2808 4230 5947 7070 8129
1248 2923 4277 6138 7233 8332
1300 3070 4296 6257 7305 8396
1471 3124 4346 6305 7415 8430
1511 3521 4410 6384 7433 8515



బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో భేటీ అయిన సిఎం జగన్

## కేంద్ర హోం మంత్రి అమిత్‌షాతో సిఎం జగన్ భేటీ

**విజయవాడ, జులై5,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో సిఎం జగన్ భేటీ అయ్యారు. ఈ రోజు విజయవాడ నుంచి ఆయన ప్రత్యేక విమానంలో ఢిల్లీ చేరుకున్నారు.అక్కడి విమానా శ్రయంలో సిఎం జగన్‌కు ఎంపీలు విజయసాయిరెడ్డి,మిధున్‌రెడ్డి స్వాగతం పలికారు.తరువాత ఆయన జనపథ్-1లోని తన నివాసగృహం చేరుకున్నారు. కొద్ది సేపు అందుబాటులో ఉన్న పార్టీ ఎంపీలతో సమావేశమయ్యారు. తరువాత కేంద్రమంత్రి అమిత్‌షా ఇంటికి చేరుకున్నారు.ఆయనతో 45 నిమిషాలు పాటు భేటీ అయ్యారు.ఈ సందర్భంలో ఇరువురి మధ్య రాష్ట్ర విభజనరశాలతో పాటు కీలక విషయాలపై బేటీ జరిగింది.అందిన సమాచారాన్ని అనుసరించి రాష్ట్రంలో దిశ చట్టం అమలుకు అనుగుణంగా అవసరమైన చర్యలకు కేంద్ర సహకారం ఇవ్వాలని సిఎం జగన్ అమిత్‌షాను అడిగారు.ఇందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం రూపొం దించిన బిల్లు, సంబంధిత ప్రతిపాదనలను ఇప్పటికి కేంద్ర అంతరంగిక మంత్రిత్వశాఖ వద్ద పెండింగ్‌లో ఉన్నాయని సీఎం జగన్ కేంద్రమంత్రి అమిత్‌షాకు తెలిపారు. బిల్లు త్వరగా ఆమోదించాలని కోరారు.మహిళలపై జరుగుతున్న దాడుల నియంత్రించేందుకు నిర్దేశించిన చట్టానికి కేంద్రం అమలుకు అనుమతినిస్తే ఇటువంటి కేసులను నియంత్రించడం సులభతరం అవుతుందని సిఎం జగన్ అమిత్‌షాకు చెప్పినట్లు సమాచారం.ఈ అంశంతో పాటు రాష్ట్రానికి రావాల్సిన పెండింగ్ నిధులు,కేంద్రం నుంచి తమ ప్రభుత్వానికి ఆయా పథకాల విషయంలో కేంద్ర సహకారాన్ని కోరినట్లు సమాచారం. అమిత్‌షా, జగన్‌ల భేటీ సౌహార్ధ్రవతావరణంలో జరిగినట్లు సమాచారం.

# బ్రాండ్ అంబాసిడర్

≫ఉన్నాయని, ఎకానమిని ముందుకు తీసుకెళ్లే బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కేవలం ధరలు పెరగడం వలనే పెట్టుబడిలు పెరిగి చేపలు, రొయ్యల సాగులో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గతంలో ఆక్వా రైతులకు విద్యుత్ తక్కువ ధరకే అందించామని, ప్రస్తుతం ఆ పరిస్థితి లేదన్నారు. ఆక్వా ఏపీకి అవసరమని, పక్క రాష్ట్రాల్లో వరి సాగు చేస్తున్నారని, మనం కూడా వరి సాగు చేస్తే కుదరదన్నారు. గతంలో తమ ప్రభుత్వంలో సొసైటీల ద్వారా రుణాలు అందించేవారమని, ప్రస్తుతం ఆ పరిస్థితి లేదన్నారు. నెల్లూరు జిల్లాలో టిడినికి మంచి ఆదరణ ఉందని, మంగళవారం 8 కిలోమీటర్లు నడిచేందుకు 7 గంటలు పట్టిందన్నారు. మహిళలు పెద్దఎత్తున బయటకు వచ్చి సమస్యలు చెప్పుకుంటున్నారన్నారు. జర్నలిస్టులకు సంక్షేమ నిధి, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్, ప్రత్యేక చట్టం గురించి పార్టీ ప్రజలతో మాట్లాడి నిర్ణయం ప్రకటిస్తామన్నారు. ఈ ముఖ్యమంత్రిలా ఊరికో హామీ నేను ఇవ్వను.. రక్షణ చట్టంపై స్టడీ చేయడం జరుగుతుందన్నారు. 2012 నుంచి నన్ను.. నా శ్రీమతి బ్రాహ్మణిని ట్రోల్ చేస్తున్నారని, వ్యక్తిగతంగా వెళ్తే బయపడతారనేది వైఎస్సార్సీ విధానం అన్నారు. కేవలం బకాయిల కారణంగానే ఆరోగ్యశ్రీ పనిచేయడం లేదన్నారు. మిగులు విద్యుత్‌లో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో ఉండాలనేది చంద్రబాబు ఆలోచన అని, ఈ ప్రభుత్వం వచ్చాక 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిందన్నారు. చివరకు స్మార్ట్ మీటర్ల కొనుగోలులోనూ ఈ ప్రభుత్వం అవినీతికి పాల్పడుతుందన్నారు. ముఖ్యంగా రాష్ట్రానికి పరిశ్రమలు రావాలంటే విద్యుత్ ఛార్జీలు తక్కువగా ఉండాలి. ప్రస్తుతం రాష్ట్రంలో అధిక ఛార్జీల వలన ఆశించిన మేర పరిశ్రమలు రావడం లేదన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో తొలిసారిగా కుప్పంలో రెండు ఎకరాల భూమిని కొన్నామని, ఉద్యోగాల కోసమే పరిశ్రమలకు విలువైన భూములు ఇచ్చాం తప్ప ఈ ముఖ్యమంత్రిలా మా ఆస్తులు పెంచుకోలేదన్నారు. నేను తీసుకున్న నిర్ణయాలు తప్పుగా ఉంటే సరిదిద్దుకోవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.

## వారం - వర్జ్యం

**6-7-2023 గురువారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
ఆషాఢ మాసం, కృష్ణ పక్షం, కార్తి పునర్వసు
తదియ ఉ.10-29; శ్రవణం ఉ.07-11
తదుపరి ధనిష్ట తె.05-30
వర్జ్యం ఉ.10-54 ల 12-23
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** ఉద్యోగులకు పనివత్తిడి అధికం. భాగస్వామ్య వ్యాపారులకు సమస్యలు.

**వృషభం:** ఆరోగ్య సమస్యలుంటాయి. వ్యాపారులకు శ్రమ అధికంగా ఉంటుంది.

**మిథునం:** క్రయ-విక్రయాలు లాభదాయకం. రుణాలు తీరుస్తారు.

**కర్కాటకం:** శుభ కార్యాల్లో పాల్గొం టారు. మిత్రులను కలుసుకుంటారు.

**సింహం:** కొత్త విషయాలు తెలుసుకుం టారు. వృత్తి ఉద్యోగులకు బాగుంటుంది.

**కన్య:** మనోధైర్యంతో సమస్యలు ఎదుర్కొం టారు. ధార్మిక చింతన అలవడుతుంది.

**తుల:** ఉద్యోగులకు స్థాన చలనం. విద్యార్థులకు శ్రమ అధికం.

**వృశ్చికం:** ఉత్సాహంగా గడుస్తుంది. స్వల్ప ధన నష్టం. వ్యాపారులకు పోటీ అధికం.

**ధనుస్సు:** ఉద్యోగాభివృద్ధి తృప్తినిస్తుంది. ఉత్సాహంగా గడుస్తుంది.

**మకరం:** విదేశీ వస్తువులు కొనుగోలు చేస్తారు. కుటుంబంలో మనస్పర్థలు.

**కుంభం:** ప్రయాణాల్లో అప్రమత్తంగా ఉండండి. ఖర్చులు అధికం.

**మీనం:** దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించు కుంటారు. కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# రాష్ట్రంలో ప్రజాస్వామ్యం నడుస్తోందా! లేక పోలీస్ రాజ్యమా?

### న్యాయం కోసం రైతులు ఆందోళన చేస్తే కేసులు పెట్టి నేరస్తులుగా చిత్రీకరిస్తారా?

### ప్రభుత్వంపై మండిపడ్డ ఉరవకొండ ఎమ్మెల్యే, పిఎసి చైర్మెన్ పయ్యావుల కేశవ్

### రైతులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలంటూ పోలీస్ స్టేషన్‌లో బైఠాయింపు

### శనివారంలోపు కేసు ఎత్తేయకుంటే జైల్‌భరో నిర్వహిస్తామని అల్టిమేటం




పోలీస్ స్టేషన్ ముందు నిరసన తెలుపుతున్న ఎమ్మెల్యే, పిఎసి చైర్మెన్ పయ్యావుల కేశవ్

**ఉరవకొండ, జూలై 5 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రజాస్వామ్యం నడుస్తోందో లేక పోలీస్ రాజ్యమో అర్థంకావడంలేదని బీమా పరిహారం మంజూరులో తమకు అన్యాయం జరిగిందని శాంతియుతంగా ఆందోళన చేసిన రైతులపై అక్రమ కేసులు పెట్టడం దారుణమని ఉరవకొండ ఎమ్మెల్యే, పిఎసి చైర్మెన్ పయ్యావుల కేశవ్ ఆవేదన వ్యక్తం చేశారు. బీమా కోసం చిన్నముష్టూరు సచివాలయం ముందు జాతీయ రహదారిలో కుర్చొని మంగళవారం ఆందోళన చేసిన రైతులపై ఉరవకొండ పోలీసులు కేసు నమోదు చేయడాన్ని నిరసిస్తూ ఎమ్మెల్యే బుధవారం బాధిత రైతులు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే అనంతపురం జిల్లా ఉరవకొండ పోలీస్ స్టేషన్ చేరుకొని రెండు గంటలపాటు బైఠాయించి కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. అంతకు ముందు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి పోలీస్ స్టేషన్ వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ వి.హరినాథ్, ఎస్ఐ టి.పి.వెంకటస్వామిని రైతులపై కేసులు ఎలా పెడతారని నిలదీశారు. కేసును ఎత్తివేయడమా లేక మాపై కూడా కేసులు పెట్టి జైలుకు పంపడమో చేయాలని రోజుకు 100 మంది అరెస్టు కావడానికి కూడా తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. భయంకరమైన లా అండ్ ఆర్డర్ సమస్య వచ్చినప్పుడు కేసులు పెట్టడం సహజమని అంతేగాని ఇలా తమకు జరిగిన అన్యాయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవడానికి నిరసన తెలిపిన రైతులపై కేసులు పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. మీరు సుమోటోగా పెట్టిన కేసు కాబట్టి వెంటనే ఉప సంహరించుకోవాలని పట్టుబట్టారు. దీంతో సీఐ ఎస్ఐలు ఎమ్మెల్యేకు నచ్చజెప్పే ప్రయత్నం చేసినా ఆయన కేసు ఎత్తివేయాలని డిమాండ్‌కు కట్టుబడి ఉంటంతో వారు డీఎస్పీ యు.నరసింగప్పకు ఫోన్‌చేసి విషయాన్ని వివరించి ఎమ్మెల్యేతో ఫోన్లో మాట్లాడించారు. శనివారంవరకు గడువిస్తామని ఆలోపు కేసు ఎత్తివేయకుంటే జైల్ భరో నిర్వహిస్తామని అప్పుడు ఎంతమందినైనా కేసులు పెట్టి జైలుకు పంపుకోవాలో తేల్చుకుంటామని ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ అల్టిమేటం జారీ చేసి ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రేగటి నాగరాజు, వి.సుంకర్తన్నయ్య, ఎన్.విజయభాస్కర్, నూతేటి వెంకటేశ్వర్లు, యుగంధర్ వెంకటేశులు, నెట్టం రాంబాబు, మోపిడి గోవిందు, దేవనేని పురుషోత్తం, బి.సి.మారెన్న, సుభాష్ చంద్రబోస్, పి.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

**365 రోజులూ 30 పోలీస్ యాక్టు అమలు చేస్తారా:** భయంకరమైన శాంతి భద్రతల సమస్య ఉత్పన్నమైనపుడు 30 పోలీస్ యాక్ట్ అమలు చేస్తారని అయితే ప్రశాంతమైన ఉరవకొండ ప్రాంతంలో మాత్రం ఏడాదిలో 365 రోజులూ పోలీస్ యాక్ట్ అమలులో ఉండటంతో ప్రజాస్వామ్య దేశంలో రాజ్యాంగం కల్పించిన నిరసన తెలియజేసే హక్కును పోలీసులను అడ్డుపెట్టుకొని ప్రభుత్వం హరిస్తోందని ఎమ్మెల్యే, పిఎసి చైర్మెన్ పయ్యావుల కేశవ్ వాపోయారు. పోలీస్ స్టేషన్‌లో బైఠాయింపు అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. గడిచిన 4 సంవత్సరాల కాలం నుండి 30 పోలీస్ యాక్ట్ అమలవుతూనే వస్తున్నారంటే రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవని ప్రభుత్వమే ఒప్పుకొంటోందన్నారు. నిరసనకారులు ప్రజలు, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించినప్పుడు, కొట్లాటకి వచ్చినప్పుడు కేసులు పెట్టాలిగాని ప్రశాంతంగా న్యాయం కోసం అధికారుల కాళ్ళ సైతం పట్టుకొని నిరసన తెలియజేసే వారిపై కేసులు పెట్టడం ఏంటి ప్రశ్నించారు.

## చంద్రయాన్ ప్రయోగానికి ఏర్పాట్లు ముమ్మరం

### మోసుకెళ్లేందుకు సిద్ధంగా భారత భారీ రాకెట్




**శ్రీహరికోట (తడ), జూలై 5 ప్రభాతవార్త:** అంతరిక్ష పరిశోధనలో ఇస్రో రూపొందించిన అతిపెద్ద రాకెట్లలో ఒకటైన ఎల్‌విఎం3 ఈ నెల 13న చంద్రయాన్-3 ఉపగ్రహాన్ని మోసుకెళ్లనుంది. చంద్రునిపై పరిశోధనలకు ల్యాండర్, రోవర్‌తో కూడిన చంద్రయాన్-3ని ఇప్పటికే ఎల్‌విఎం3 రాకెట్ శీర్షభాగంలోని హీట్‌షీల్డ్‌లో భద్రపరిచారు. రాకెట్‌ను రెండవ ప్రయోగ వేదిక వద్దకు భద్రంగా తీసుకొచ్చి తుదిపరీక్షలు చేస్తున్నారు. ఈ నెల 13న భారీ రాకెట్ ద్వారా ప్రతిష్టాత్మక చంద్రయాన్-3 ప్రయోగం చేపట్టనున్నారు.

గత అనుభవాల దృష్ట్యా ఈ సారి జాబిల్లిపైకి విభిన్న పరిశోధనలు ధ్యేయంగా ఈ ఉపగ్రహాన్ని రూపొందించారు. ఇందుకు తగ్గట్లే ఎల్‌విఎం3 రాకెట్ వరుస విజయాలతో ఉంది. ఈ ఉత్సాహంతోనే ఇస్రో శాస్త్రవేత్తలు షార్‌లో రాకెట్ ప్రయోగం ఏర్పాట్లలో పాలుపంచుకుంటున్నారు.

## మొదటిఘాట్‌లో ప్రమాదాల నివారణపై భక్తులకు అవగాహన

### అనంతపురం రేంజి డిఐజి అమ్మిరెడ్డి

**తిరుమల, జులై 5ప్రభాతవార్త ప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం దేశంనలుమూలలనుంచి భక్తులు తమతమ వాహనాల్లో, ట్యాక్సీల్లో తిరుమలకు వస్తున్నారని, తిరుగు ప్రయాణంలో మొదటిఘాట్‌లో ప్రమాదకర మలుపుల వద్ద అప్రమత్తంగా ఉండాల్సిన విషయంపై అవగాహన కల్పిస్తున్నామని అనంతపురం రేంజి డిఐజి ఆర్‌ఎన్ అమ్మిరెడ్డి తెలిపారు.

మొదటిఘాట్‌లో తిరుపతికి దిగే సమయంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న 7ప్రాంతాలను గుర్తించి, అక్కడ పోలీసులను, టిటిడి విజిలెన్స్ సిబ్బందిని నియమించి సమన్వయంతో వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రమాదాల నివారణకు అన్ని రకాల చర్యలు తీసుకున్నామని, ముందస్తుగా వాహనాలు నడిపే డ్రైవర్లు, భక్తులకు సూచనలు చేస్తున్నారన్నారు. దీనివల్ల ప్రమాదాలు తగ్గుముఖం పట్టాయన్నారు. బుధవారం ఉదయం తిరుమలకు వచ్చిన డిఐజి అమ్మిరెడ్డి ఉదయం ఆలయం వద్దకు చేరుకుని విఐపి బ్రేక్ దర్శనంలో ఇష్టదైవమ్ వెంకన్నను దర్శించుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. డిఐజి అమ్మిరెడ్డి వెంట తిరుమల సిఐ పి.జగన్మోహన్‌రెడ్డి ఉన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ సిఫార్సు టిక్కెట్లు బ్లాక్‌లో

### విఐపి బ్రేక్ రూ.36 వేలకు విక్రయం

**తిరుమల,జులై 5ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి సామాన్యభక్తులు ఎంతో ఉబలాటపడుతుంటారు. స్వామివారి దర్శనం మరింత దగ్గరగా చేసుకునే వీలు కలిగితే తమకు మరింత ఆనందం కలుగుతుందని భక్తులు భావిస్తారు. దీన్ని ఆసరాగా తీసుకుంటున్న కొందరు దళారులు సామాన్యభక్తులను పలు రకాలుగా నమ్మించి మోసం చేస్తున్నారు. తాజాగా ఏకంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ సిఫార్సు లేఖపై 6విఐపి బ్రేక్ దర్శనాలు జారీచేయించుకున్న దళారీ శంకర్ ఆ టిక్కెట్లను 6మందికి 36వేల రూపాయలకు హైదరాబాద్ భక్తులకు విక్రయించారు. దీనిపై టిటిడి విజిలెన్స్ వింగ్‌కు అనుమానం రావడంతో ఆరా తీయగా భక్తులు అధికమొత్తం చెల్లించి బ్లాక్‌లో బ్రేక్ దర్శనాల టిక్కెట్లు కొన్నట్లు తెలిపారు. దీనిపై భక్తుల నుంచి ఫిర్యాదు తీసుకున్న విజిలెన్స్ అధికారులు తదుపరి చర్యలకు తిరుమల 2టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## తెలుగు సంస్కృతి, భాష పరిరక్షణకు ఎన్టీఆర్ సేవలు చిరస్మరణీయం

### మెల్‌బోర్న్‌లో ఘనంగా ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు

### విక్టోరియా రాష్ట్ర ప్రీమియర్ (సిఎం) ప్రత్యేక లేఖ విడుదల

**అమరావతి, జూలై 5, ప్రభాతవార్త ప్రతినిధి:** మెల్‌బోర్న్‌లో ఎన్టీఆర్ శతజయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.. నందమూరి కటుంబ సభ్యుల సమక్షంలో విక్టోరియా పార్లమెంట్‌లో రాష్ట్రపార్లమెంట్ ప్రతినిధులు ఎన్టీఆర్‌కు ఘనంగా నివాళులర్పించారు.. దీనికి కొనసాగింపుగా బుధవారం రాష్ట్ర ప్రీమియర్ (ముఖ్యమంత్రి) డానియల్ ఆండ్ర్యూస్ ప్రత్యేకంగా తెలుగువారి గొప్పతనాన్ని, ఎన్టీఆర్ విస్తృత విజయాలను, గొప్పతనాన్నిప్రస్తావించారు. నందమూరి తారకరామారావు శతజయంతి ఉత్సవాల సందర్భంగా భారతీయ వారసత్వపు విక్టోరియన్లకు ముఖ్యంగా మన రాష్ట్రాన్ని ఇల్లు అని పిలుచుకునే చాలా మంది తెలుగు మాట్లాడేవారికి శుభాకాంక్షలు అని తెలిపారు. భారతదేశ చరిత్రపై ఎన్టీఆర్ ప్రభావం చాలా ముఖ్యమైందని అన్నారు. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు, భాషా పరిరక్షణకు ఆయన చేసిన అంకితభావం నేటికీ ప్రశంసనీయమని పేర్కొన్నారు. సినిమాతోపాటు రాజకీయాల్లోనూ కొత్త పుంతలు తొక్కారన్నారు.. జీవితంలో చాలా మంది పదవీ విరమణ వైపు ఆలోచనలు పడే సమయంలో ఎన్టీఆర్ అందుకు బదులుగా తెలుగు ప్రజల కోసం ప్రచారం చేస్తూ కొత్త మార్గంలో బయలుదేరారని అన్నారు.. ఆయన శాశ్వత వారసత్వం, సాధికారత, ఐక్యత, గర్వం నేడు తెలుగును ప్రపంచ వ్యాప్తంగా 96 మిలియన్ల మంది ప్రజలు మాట్లాడుతున్నారని, ఇది ప్రపంచంలోనే అత్యధికంగా మాట్లాడే 14వ స్థానిక భాషగా నిలిచిందన్నారు. తెలుగు ప్రజల పట్ల ఆయనకున్న ప్రేమ, మరియు సేవ, న్యాయవాదం విశేషమైందని కొనియాడారు. అందుకే తాము ఎన్టీఆర్ జీవితం, అనేక విషయాలను ప్రతిబింబిస్తున్నపుడు, మా రాష్ట్రాన్ని మరింత బలమైన, సరసమైన, మెరుగైన ప్రదేశంగా మార్చటానికి మీరు చేసే ప్రతిదానికీ మేం విక్టోరియా భారతీయ సమాజానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని పేర్కొన్నారు.

## పోలవరం ఇక పూర్తి కాదనే స్థితికి తీసుకొచ్చారు

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

**విజయవాడ, జూలై 5, ప్రభాతవార్త ప్రతినిధి:** పోలవరం ప్రాజెక్టు ఇక పూర్తి కాదనే స్థితికి ప్రజలను తీసుకొచ్చారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎంఎల్ఏ కె.రామకృష్ణ ఏపీ ప్రభుత్వంపై ఆరోపణలు చేసారు. పోలవరం నిర్మాణం చేస్తున్న వారే నష్టం జరిగిందని చెప్తున్నారన్నారు. విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ పోలవరం నిర్మాణానికి కేంద్రం పూర్తి నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేసారు. సంవత్సరానికి రూ.15వేల కోట్లు చొప్పున విడుదల చేసిఉంటే ఈ పాటికే పోలవరం పూర్తయ్యేదన్నారు. ఇప్పుడు కేంద్రమే పూర్తి బాధ్యత తీసుకుని, పోలవరం పూర్తి చేయాలని కోరారు. అమూల్ కంపెనీకి విజయ ఆస్తులు ఎందుకు దోచిపెడుతున్నారంటూ ఆరోపించారు. ఈ విషయంలో రైతు సంఘాల ఉద్యమానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. ప్రస్తుతం ఢిల్లీలో ఉన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తాను ఏయే అంశాలపై మాట్లాడింది ప్రజలకు స్పష్టతను ఇవ్వాలన్నారు. ప్రధాని, హోం మంత్రిలను కలిసి ఏం మాట్లాడారో వివరణ ఇవ్వాలని డిమాండ్ చేసారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి సహకారం సక్రమంగా రావడం లేదన్నారు. సీఎంరమేష్, సత్యకుమార్ వంటి బిజెపి నేతలు రాష్ట్ర అధ్యక్ష పదవిని ఆశించి భంగపడ్డారన్నారు. వారిని కాదని దగ్గుబాటి పురంధ్రేశ్వరికి ఇచ్చారన్నారు. ఎవ్వరు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులైనా ప్రజల్లో స్పందన ఉండదన్నారు. ఆ పార్టీకి ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. సోము వీర్రాజు బిజెపి అధ్యక్షుడిగా చేసి ప్రజల్లో నెగిటివిటి తెచ్చుకున్నారన్నారు. చంద్రబాబు బిజెపితో పొత్తుకు తెగ ఆరాట పడుతున్నాడన్నారు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పంచాయతీరాజ్ శాఖ
నెం.45/2023-24, నిట్ నెం.391. ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన తేదీ: 03.07.2023
పంచాయతీరాజ్ డివిజన్, తెనాలి పరిధిలోని పొన్నూరు నియోజకవర్గంలో జగనన్న కాలనీ లేఅవుట్‌కి వెళ్ళు అప్రోచ్‌రోడ్డు ఏర్పాటు చేయు 1 పనికి అంచనా విలువ: రూ.3.50 లక్షలతో OTS గ్రాంటు క్రింద మంజూరు చేయబడినవి. టెండర్లు 07.07.2023 నుండి https://www.apeprocurement.gov.in ద్వారా కోరబడుచున్నవి.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, పంచాయతీరాజ్ డివిజన్, తెనాలి.
DIPR.No.10058/CL/Advt/1/1/2022-23 తేదీ: 05.07.2023



## రేపు డయల్ యువర్ ఇఒ

**తిరుమల,జులై 5ప్రభాతవార్తప్రతినిధి:** దేశవిదేశాల నుండి తిరుమలకు వచ్చిన భక్తులు ఇక్కడ సౌకర్యాలు, సమస్యలపై సూచనలు, సలహాలతోబాటు ఫిర్యాదు చేయడానికి వీలుగా ప్రతినెలానిర్వహించే "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం (రేపు)శుక్రవారం ఉదయం జరుగుతుంది. ఉదయం 9గంటల నుండి 10గంటల వరకు తిరుమల అన్నమయ్యభవనంలో ఏర్పాటు చేసిన 0877--2263261 నంబర్‌కు భక్తులు ఫోన్‌చేసి నేరుగా ఇఒ ఏవి ధర్మారెడ్డికి తమ సమస్యలు తెలియజేయవచ్చు.



## ఎస్వీ వేద పరిరక్షణ ట్రస్టుకు విరాళం

**తిరుమల,జులై 5ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహిస్తున్న అనేక పథకాలు,ట్రస్టులలో ఎస్వీవేదపరిరక్షణ ట్రస్టుకు 10,00,108లక్షల రూపాయలు విరాళంగా అందాయి. కర్నాటక బెంగుళూరుకు చెందిన ఎన్‌టి రంగరాజన్ ఈ విరాళాలను బుధవారం దాతలవిబాగం కార్యాలయంలో సూపరింటెండెంట్ ఈశ్వరయ్యకు చెక్కును అందజేశారు జాతీయ సంస్కృత వర్సిటీ ఆచార్యులు చక్రవర్తి రాఘవన్ పాల్గొన్నారు.

## ముస్లింల ఆత్మీయ సమావేశం

### పాల్గొన్న తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు హసీం బేగ్



మాట్లాడుతున్న తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు హసీం బేగ్

**విజయవాడ,జులై 5,ప్రభాతవార్త:** కృష్ణాజిల్లా, మచిలీపట్నం పార్లమెంట్ ముస్లింల ఆత్మీయ సమావేశంలో తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు హసీం బేగ్ పాల్గొని ప్రసంగించారు. రెవిన్యూ కళ్యాణమండపంలో జరిగిన ఈ ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా పొలిట్ బ్యూరో సభ్యులు,మండలి మాజీ చైర్మన్ అహ్మద్ షరీఫ్, టిడిపి మైనార్టీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు మౌలాలి, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర,టిడిపి నాయకులు కొనకళ్ళ బుల్లయ్యలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా షరీఫ్‌ను మౌలాలీని తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు హసీం బేగ్ మర్యాదపూర్వకంగా కలిసి వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వాసుపత్రి మాజీ డైరెక్టర్ అబ్దుల్ అజీం,బందరు నియోజక వర్గ మైనార్టీ అధ్యక్షులు ఫిరోజ్,మచిలీపట్నం పార్లమెంటు నియోజక వర్గం ప్రచార కార్యదర్శి దాస్,పివి ఫణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

**హసీం ఇంటికి విచ్చేసిన శాసనమండలి మాజీ చైర్మన్**

మచిలీపట్నం, ఇంగ్లీష్‌పాలెంలోని గౌసియా మసీదులో ప్రార్థనల కోసం మసీదుకు వచ్చిన మాజీ శాసనమండలి చైర్మన్ అహ్మద్ షరీఫ్ రాష్ట్ర తెలుగుయువత ఉపాధ్యక్షులు హసీం ఇంటికి విచ్చేయగా ఆయనను సాదరంగా హసీం బేగ్ ఆహ్వానించారు.

## ఆధునిక టెక్నాలజీతో పటిష్ట భద్రత

### దాడి జరిగితే తిప్పికొట్టేలా తర్ఫీదు

### ఆక్టోపస్ దళాలతో మాక్‌డ్రిల్‌లో డిఐజి అమ్మిరెడ్డి



**తిరుమల,జులై 5ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచంలోనే ప్రసిద్ధ హిందూ పుణ్యక్షేత్రం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ రోజువారీగా వస్తున్న లక్షలాదిమంది భక్తులకు,వెంకన్న ఆలయానికి రక్షణకల్పించడంలో ప్రత్యేక తర్ఫీదు పొందిన ఆక్టోపస్ బలగాలు నిరంతరం అప్రమత్తతో వ్యవహరిస్తున్నాయి. ఇదే సమయంలో ఆధునిక టెక్నాలజీని వినియోగించుకుని సంఘ విద్రోహులు దివ్యక్షేత్రం తిఉమలలో ఏదేని ప్రదేశంపై దాడిచేసినపుడు ఎలా తిప్పికొట్టాలి,భక్తులకు రక్షణ కల్పించాలని అనే దానిపై దృష్టి సారించి, బుధవారం దీనిపై మాక్‌డ్రిల్ నిర్వహించారు. తిరుమల ఆలయభద్రత, భక్తుల రక్షణకు సంబంధించి ప్రధాన అంశాలపై బుధవారం ఉదయం అనంతపురం రేంజ్ డిఐజి ఆర్‌ఎన్ అమ్మిరెడ్డి నేతృత్వంలో తిరుమల అదనపు ఎస్‌పి మునిరామయ్య, ఆక్టోపస్ డిఎస్‌పి నరసింహారావు, టిటిడి విజిఒ గిరిధర్, తిరుమల 1టౌన్ సిఐ పి.జగన్మోహన్‌రెడ్డి పర్యవేక్షణలో ఆక్టోపస్ బలగాలు శ్రీవారి ఆలయం, మహద్వారం ముందు ప్రాంతం,గొల్లమండపం, పద్మావతి విశ్రాంతి గృహం పరిసర ప్రాంతాల్లో ఆక్టోపస్ బలగాలు మాక్‌డ్రిల్ నిర్వహించారు. ఆధునిక టెక్నాలజీతో తిరుమలలో పటిష్టమైన భద్రతా వ్యవస్థ ఉందని, ఎలాంటి భద్రతాపరమైన సమస్యనైనా ఎదర్కొనేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆక్మోపస్ అదనపు ఎస్‌పి నగేష్‌బాబు తెలిపారు. తిరుమలలో తరచుగా ఇలాంటి మాక్‌డ్రిల్స్ నిర్వహించడం వల్ల భద్రత లోపాలను అధిగమించవచ్చన్నారు. సంఘ విద్రహాశక్తులను ఎదుర్కొనేటపుడు ఏ విభాగం కార్యక్రమాలు నిర్వహించాలని విషయంపై పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో తిరుమల డిఎస్‌పి భాస్కర్‌రెడ్డి, టిటిడి విజిఒ గిరిధర్, అగ్నిమాపకవిభాగం అధికారి సుబ్రమణ్యంరెడ్డి, ఏవిఎస్‌ఒలు సతీష్, గిరిధర్, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## ఎపిలో నంది నాటకోత్సవాలు

### ఎపిఎఫ్‌టివిడిసి చైర్మన్ పోసాని కృష్ణమురళీ




**విజయవాడ,జూలై5,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో నాటకరంగాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ఏపీ ఫిల్మ్,టీవీ,డ్రామా డెవలప్‌మెంట్ సంస్థ(ఎపిఎఫ్‌టివి విడిసి) చైర్మన్ పోసాని కృష్ణ మురళీ తెలిపారు. నాటక కళాకారులను ప్రోత్సహించేందుకు నంది నాటక పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ పోటీల్లో పాల్గొనే ప్రదర్శనల్లో వినూత్న,ఆధునీక సామాజికంశాలతో కూడిన,చైతన్యపూరిత సామాజిక నాటికలకు మంచి ప్రోత్సహం ఉంటుందన్నారు. ఇందుకు సంబంధించి నోటిఫికేషన్‌ ఈ రోజు (బుధవారం) జారీ చేసేందుకు అన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఏపీ పౌరాణిక, పద్యనాటకాలను, సామాజిక నాటికలకు ఊపిరిపోసిందన్నారు. తెలుగునాట అనే చైతన్య ఉద్యమాలకు స్ఫూర్తిగా నిలిచిన సాంఘిక నాటకాలు గతంలో ప్రదర్శితమయినట్లు తెలిపారు. పద్యనాటకాలకు పూర్వ వైభవం తీసుకుని రావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పోసాని మీడియాతో మాట్లాడుతూ పద్య,సాంఘిక,నాటికలు,బాలల నాటికలు,యువత నాటికలకు సంబంధించి ఐదు విభాగాల్లో 73 అవార్డులు ఇస్తామన్నారు. నంది అవార్డులు కోసం పోటీ పడే వారు ఏపీఎఫ్‌డీసీ వెబ్‌సైట్ ద్వారా నెల్లోపుగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎవ్వరైనా తమ దరఖాస్తును ఉప సంహరించుకోవడానికి వారం గడువు ఉంటుందన్నారు. నాటక సమాజాలు ఎక్కడ తమ నాటికలు,నాటకాలు ప్రదర్శించాలనుకుంటే అక్కడికే ఇందుకోసం నియమించిన జ్యూరీ వచ్చి తిలకిస్తుందన్నారు. ప్రాథమిక పరిశీలనలో ఎంపికైన సమాజాలు వారం పాటు నాటికలను ప్రదర్శిస్తారన్నారు,విజేతలకు ఏడో రోజు అవార్డుల ప్రధానం ఉంటుందన్నారు. ఇతర రాష్ట్రాల్లోని తెలుగు నాటక సమాజాలు ఈ పోటీలకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు చిత్ర రంగాభివృద్ధికి ప్రభుత్వపరంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రంలో ఎక్కడైనా నిర్మాతలు ఉచితంగా సినిమాలను తీసుకోవడానికి వీలు కల్పించినట్లు తెలిపారు. రాష్ట్రంలో చిత్రీకరణ చేసే సినిమా వారికి అన్ని విధాలుగా ప్రభుత్వ సహకరిస్తుం దన్నారు. ఈ విషయంలో ఏమైనా ఇబ్బందులుంటే ఏపీ సీఎం జగన్,తెలంగాణా సీఎం కేసిఆర్‌ల నడుమ చర్చలు జరిపించి వాటిని పరిష్కరిస్తా మన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ కమీషనర్ తుమ్మా విజయ కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

## మహిళలను కించపరిస్తే కఠిన చర్యలు

### ఎపి మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ




సెమినార్‌లో మాట్లాడుతున్న మహిళాకమిషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ

**విజయవాడ, జులై 5 , ప్రభాతవార్త ప్రతినిధి:** మహిళలను కించపరిచే రీతిలో సామాజిక మాధ్యమాల్లో పోస్టింగ్‌లు పెట్టేవారిని ఇకపై వదిలిపెట్టేది లేదని మహిళా కమిషన్ చైర్మన్, సీనియర్ న్యాయవాది వాసిరెడ్డి పద్మ స్పష్టం చేసారు. ప్రతి శుక్రవారం రాష్ట్రంలో మహిళా ఆత్మగౌరవ దినంగా అమలు చేస్తామన్నారు. విజయవాడలోని ఐలాపురం హోటల్ సమావేశ ప్రాంగణంలో ఎపి మహిళా కమీషన్ ఆధ్వర్యంలో సోషల్ మీడియాలో మహిళలపై వేధింపులు అనే అంశంపై సెమినార్‌ను నిర్వహించారు. ఈ సదస్సులో వాసిరెడ్డి పద్మ మాట్లాడుతూ సోషల్ మీడియాలో మహిళలపై అభ్యంతరకర పోస్టులు పెట్టడాన్ని ఖండిస్తున్నామన్నారు. రాష్ట్రంలో సోషల్ మీడియా రాతి యుగం కంటే హీనంగా మారిందన్నారు. మహిళలే మహిళలపై అసభ్యకర పోస్టులు పెడుతున్నారని, రాజకీయ కారణాలతో వారిని మరి కొందరు ప్రోత్సహించడం దారుణమన్నారు. మార్ఫింగ్ ఫోటోలు పెట్టి మహిళలను కించపరుస్తున్న వారి భరతం పట్టాలన్నారు. ఇలాంటి చర్యలను ప్రతి ఒక్కరు ఖండించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దేశ అత్యున్నత న్యాయస్థానం ఒక కేసు తీర్పును ఆధారంగా చేసుకొని సోషల్ మీడియాలో కొందరు రెచ్చిపోతున్నారన్నారు. ఇది మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. కొందరు ముసుగేసుకొని ఇష్టారీతిన మహిళలపై సైతం అసభ్యకరంగా పోస్టులు పెట్టడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి,బాలల హక్కుల సంస్థ చైర్మన్ అప్పారావు, రేషిమున్నీసా బేగం. విజయవాడ డిసిపి అజిత, విజయవాడ నగర డిప్యూటీ మేయర్లు శ్రీశైలజారెడ్డి, బెల్లం దుర్గా. రిటైర్డ్ ఐఏఎస్ ఉషాకుమారి, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ కరుణ కీర్తి, రాజ్యలక్ష్మి, సెర్ప్ డైరెక్టర్ విజయకుమారి,డాక్టర్ శారద,ఐద్వా రమాదేవి,సుప్రజ తదితరులు ఈ పాల్గొన్నారు.

**సెమినార్‌కు అనుమతించాలంటూ తెలుగుమహిళా, వీర మహిళలు ఆందోళన**

విజయవాడ ఐలాపురం హోటల్‌లొ జరుగుతున్న మహిళలపై వేధింపులుపై సదస్సుకు తమను అనుమతించాలంటూ తెలుగు మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత,కార్యకర్తలు,జనసేన వీరమహిళా నేతలు బయట ఆందోళన చేసారు. వారు ఈ సందర్భంలో పోలీసులతోను వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలో విషయం తెలిసిన మహిళా కమీషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ ఆయా సంఘాలకు చెందిన నాయకులను లోపలిపిలిపించారు. మహిళలపై రాష్ట్రంలో చోటు చేసుకుంటున్న పరిణామాలపై చర్యలు తీసుకోవాలని, సామాజిక మాధ్యమాల్లో అశ్లీల పోస్టుల విషయంలో అందరి విషయంలో ఒకే విధంగా స్పందించాలని కోరుతూ వంగలపూడి వనిత మహిళా కమీషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మకు వినతి పత్రం సమర్పించారు. వినతి పత్రం ఇవ్వడానికి వచ్చిన తమ పట్ల పోలీసుల ప్రవర్తనా తీరుపై మహిళా కమీషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మకు ఫిర్యాదు చేసారు. సెమినార్ అశ్లీల పోస్టులపైన రాజకీయాలకతీతంగా నిర్ణయం తీసుకుందని మహిళా కమీషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ ఆమెకు తెలిపారు. మహిళలంటే ఒకే రాజకీయ పక్షానికి చెంది ఉండరన్నారు. ఈ విషయంలో ఏ పార్టీ మహిళను కించపర్చినా స్పందిస్తామని మహిళా కమీషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ తెలిపారు.

వార్త

ధనికులను నాశనం చేసి పేదలను బాగుచేయలేము.

- అబ్రహం లింకన్

# 'కల్తీ'కి కాపలాదారులెవరు?

ధర్మాధర్మాలు తెలియవని కాదు. మొదటిది వంటబట్టడం లేదు. రెండోది విడిచిపెట్టడం లేదన్నట్లుగా ఉంది కల్తీ విషయంలో పాలక పెద్దలు అనుసరిస్తున్న వైఖరి. కల్తీవల్ల జరుగుతున్న కష్టనష్టాల గూర్చి పాలకులకు తెలియందికాదు. దేశవ్యాప్తంగా కేవలం ఈ కల్తీ కారణంగానే కోట్లాది మంది రోగపీడితులు అవుతున్నారు. యేడాదికి లక్షలాది మంది అసువులు బాస్తున్నారు. మరికొందరు ఏళ్లతరబడి మంచానికే పరిమితమై కృంగికృశించి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. అయినా ఎందుకోఏమో కానీ ఈ కల్తీని అరికట్టే విషయంలో పాలకులు సమర్థవంతంగా వ్యవహరించలేకపోతున్నారనే విమర్శలు ఏనాటి నుంచో ఎదుర్కొంటున్నారు. ఫలితంగా కల్తీ పొగమంచులా విస్తరించిపోతున్నది. తినే పప్పులో కల్తీ, ఉప్పులో కల్తీ,నూనెలో కల్తీ, కారంలో కల్తీ, చివరకు ప్రాణాపాయస్థితి నుంచి కాపాడే అత్యవసర మందుల్లో కల్తీ. అదే కాదు పౌష్టికాహారంగా వయసుతో ప్రమేయం లేకుండా పసిపిల్లల నుండి వృద్ధుల వరకు సేవించే పాలల్లో కల్తీ. ఇదీఅదీ అనకుండా మొత్తం కల్తీమయమై పోతున్నది. మొన్న హైదరాబాద్ నేరేడ్‌మెట్ పోలీసు స్టేషన్ పరిధిలో పందుల మాంసం, కొవ్వుతో నూనె తయారుచేసి మార్కెట్లో విక్రయిస్తున్న ముఠా పట్టుబడింది. దాదాపు రెండుమూడేళ్లుగా ఆ ముఠా ఈ వ్యాపారం చేస్తూ కొన్ని హోటల్స్‌కు, మరికొన్ని దుకాణాలకు తక్కువ ధరకు అమ్ముతున్న విషయం వెలుగుచూసింది. అంతకుముందు పిల్లలు తినే చాక్లెట్లలో, తినుబండారాల్లో కల్తీ జరుగుతున్న విషయం కూడా వెలుగు చూసింది. నీళ్లలో జరుగుతున్న కల్తీ గురించి ప్రత్యేకంగా చర్చించాల్సిన పనిలేదు. రానురాను ఈకల్తీ మనిషి మనుగడకే ప్రమాదం వాటిల్లే సూచనలు కన్పిస్తున్నాయి. కల్తీ ఇంత ప్రమాదకరంగా మారుతున్నా, అంతటా వ్యాపిస్తున్నా అడిగేవారు, అడ్డగించేవారు కరవైపోతున్నారేమోననిపిస్తున్నది. ఒకరకంగా చెప్పాలంటే అవినీతికి, కల్తీకి అవినాభావ సంబంధం ఉంది. ఒకటి విడిచి మరొకటి ఉండదు. అందుకే పెరుగుతున్న అవినీతికి రెట్టింపు స్థాయిలో కల్తీ జరుగుతున్నది. కల్తీని అరికట్టేందుకు పటిష్టమైన చట్టాలే చేశారు. ఆ చట్టాలు అమలు చేసి కల్తీ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకునేందుకు కోట్లాది రూపాయల ప్రజాధనం వెచ్చించి దేశవ్యాప్తంగా వేలసంఖ్యలో అధికారులను నియమించారు. సదరు చట్టాలు కానీ, ఆ అధికారులు కానీ ఈ కల్తీని నిరోధించలేకపోతున్నారు. దేశంలో విలయతాండవం చేస్తున్నా పాలకులు అవసరం మేరకు శ్రద్ధ తీసుకొని చర్యలు చేపట్టలేకపోతున్నారు. జనం కన్నీరు తుడవడానికి తమ ఉనికిని గుర్తుచేయడానికి మొక్కుబడిగా దాడులు చేస్తున్నారే తప్ప ప్రజల ప్రాణాలతో ఆటలాడుకుంటున్న ఈ కల్తీని నిరోధించేందుకు నిర్మాణాత్మకమైన, పటిష్టమైన చర్యలు చేపట్టి పునరావృతం కాకుండా చేయలేకపోతున్నారు. ఈ కల్తీ ఎక్కడో మూడోకంటికి తెలియకుండా ప్రజలకు చేరుకుంటున్నదంటే అదేమీలేదు. ఇందులో రహస్యమేమీలేదు. పరిశోధించి పరిశీలించి రాత్రింబవళ్లు శ్రమించి మాటువేసి పట్టుకోవాల్సిన పని అంతకంటే లేదు. కల్తీ అమ్మకాలు రహస్యంగా కూడా జరగడం లేదు. ఇందులో దొంగచాటు అసలే లేదు. పబ్లిక్‌గా ప్రదర్శించి అమ్ముకుంటున్నారు. ఎక్కడో మారుమూల గ్రామాల్లో జరగడం లేదు. ఇక్కడా అక్కడా అనితేడా లేకుండా దేశంలోని అన్ని పట్టణాల్లోనూ, నగరాల్లోనూ చివరకు కేంద్రమంత్రులు, ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు, సీనియర్ అధికారులు కొలువై ఉండే రాజధాని నగరాల్లో సైతం ఈ కల్తీ నిరాటంకంగా జరుగుతున్నది. అమాయక ప్రజలు నిలువుదోపిడీకి గురవుతున్నారు. క్షయ, కేన్సర్, కిడ్నీ వ్యాధులు లాంటి రోగాలకు గురై కోలుకోలేక ఆర్థికంగా చితికిపోయి కృంగికృశిస్తున్నారు. కల్తీవ్యాపారులను పట్టుకుంటూనే ఉన్నారు. కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయినా ఇది ఆగడం లేదు. అంతకంతకు పెరుగుతూనే ఉన్నది. నిరుపేదల నుండి కోటీశ్వరులు నిత్యం వాడే కాఫీ, టీ పొడుల్లో పెద్దఎత్తున కల్తీ జరుగుతున్నట్లు సమాచారం. భారత్‌లో కాఫీ,టీపొడి దాదాపు నలభై, యాభైకోట్ల కిలోలకుపైగా వాడుతుండగా తెలుగు రాష్ట్రాల్లో మూడునాలుగు కోట్లకుపైగా వినియోగిస్తున్నట్లు అధికారవర్గాల అంచనాను బట్టి తెలుస్తున్నది. ఇందులో భారీఎత్తున కల్తీ జరుగుతున్నది. జీడిమామిడికాయల పైపొరతోపాటు ఆకులను ఎండబెట్టి పొడిచేసి కలుపుతున్నారు. జీడిమామిడితోటలు విస్తారంగా ఉండే ఉత్తరకోస్తా ప్రాంతాల్లో ఈ కల్తీ కార్య క్రమం ఒక కుటీర పరిశ్రమగా వర్ధిల్లుతున్నది. దీనికితోడు ఇష్టానుసారంగా తూకం బాగా పెరిగేందుకు ఏకంగా ఇనుపరజను కలుపుతున్నారు. అసొం తదితర ప్రాంతాల నుంచి వచ్చే టీ పొడుల్లో క్యాష్యూహస్క్ కలుపుతున్నారు. ఇంకొన్ని ప్రాంతాల్లో హోటళ్లలో వాడేసిన టీపొడిని సేకరించి అందులో నాలుగోవంతు కొత్తపొడిని కలిపి ఇనుపరజను జోడించి అమ్ముకుంటున్నారు.ఇవేవీ కొత్త విషయాలు కాదు. అప్పుడప్పుడు అధికారులు చేసినదాడుల్లో బయటపడు తూనే ఉన్నాయి.ఇలాంటి పొడులు వాడితే తొలిదశలో అజీర్ణ సమస్యతో ప్రారంభమై క్రమంగా అల్సర్‌గామారి తుదిదశలో కేన్సర్‌కు దారితీసేప్రమాదం ఉందని డాక్టర్లే చెబుతున్నారు.కారం పొడిలో రంపంపొట్టు, కందిపొట్టు కలుపుతున్నారు.నూనెల్లో కల్తీ తారా స్థాయికి చేరింది. అసలు స్వచ్ఛమైన కల్తీలేని నూనెదొరకడం అసాధ్యంగా మారిపోయింది.రానురాను ఈ కల్తీ మానవజీవనానికి ప్రశ్నార్థకంగా పరిణమిస్తున్నది. పాలకులు రాజకీయాలకు అతీతంగా కల్తీని అరికట్టేందుకు త్రికరణశుద్ధిగా కృషి చేయాలి.

యుద్ధకాలంలోనైనా, శాంతి సమయంలోనైనా ప్రభుత్వ ఆశయం ఒక్కటే కావాలి.



విలియం హెన్రీ హ్యారిసన్

ఇద్దరితోగాని, ముగ్గురితో గాని యదార్థాన్ని గురించి ధైర్యంగా చెప్పలేనివారు బానిసల వంటివారు.



లోవెల్

# ప్రజావాక్కు



## ఎత్తులు పైఎత్తులు

అధికార రాజకీయాలు కూడా సినిమా డైలాగుల స్థాయిలో మాట్లాడటానికి అనువుగా తయారయ్యాయి. నిన్న మహారాష్ట్రలోఅజిత్‌పవార్,ఆయన చీల్చిన ఎన్సీపిపార్టీకి చెందిన తొమ్మిది మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. 2019లో ప్రజలు తీర్పు ఇచ్చిన పిమ్మట నాలుగేళ్లలో మహారాష్ట్రలో ఏర్పడిన మూడు ప్రత్యర్థి ప్రభుత్వాలు మంత్రివర్గాల్లోనూ అజిత్ పవార్ డిప్యూటీ సిఎంగా మూడు ప్రమాణ స్వీకారాల ద్వారా కొనసాగడం ఆధునిక రాజకీయ స్థితికి దర్పణం. గోడ దూకుళ్లను పై లెవెల్‌కి తీసుకెళ్లిన ఘట్టం. మొదట స్నేహం చేసిన బిజెపిని దూరం పెట్టి అంతదాకా ప్రత్యర్థిగా ఉన్న ఎన్‌సిపితో శివసేన చేతులు కలిపింది. అప్పుడు ఎన్‌సిపి నుండి అజిత్ పవార్ బిజెపితో చేతులు కలిపి కొన్ని రోజుల ప్రభుత్వం ఏర్పడటానికి సహకరించాడు. తర్వాత శివసేన ప్రభుత్వంలోకి వచ్చినా డిప్యూటీ సిఎంగా కొనసాగాడు. ఈ చీల్చివేతలు ప్రజాస్వామ్యసంప్రదాయానికి కూల్చివేతలు. నేతల పార్టీల ఎత్తులూ పై ఎత్తులూ ఎలా ఉన్నా చిత్తయ్యేది ప్రజాభిప్రాయం.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

## పెండింగ్‌లో బిల్లులు

ఉద్యోగ, ఉపాధ్యాయుల వేతన బిల్లులు తప్ప మరేరకమైన సప్లిమెంటరీ బిల్లులు, జిపిఎఫ్, టిఎస్‌జిఎల్, సరెండర్‌లీవ్, మెడికల్ బిల్లులు నెలల తరబడి పెండింగ్‌లో ఉంటున్నాయి. ఉపాధ్యాయులు, ఉద్యోగులు వైద్య అవసరాల కోసం, గృహ నిర్మాణం కొరకు పిల్లల చదువుకు, వివాహాలకు, ఇతరత్రా అవసరాలకు పొదుపు చేసుకునే జిపిఎఫ్,టిఎస్‌జిఎల్‌ఐ నుండి లోన్లు తీసుకోవాలనుకున్నా నెలలతరబడి జాప్యం జరిగి సరైన సమయంలో సొమ్ము అందక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన హెల్త్‌కార్డులు సక్రమంగా అమలుకు నోచుకోవడం లేదు.

-కె. సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## అవగాహన అవసరం

కేంద్ర ప్రభుత్వఆస్పత్రుల్లోని కొందరు వైద్యులు రోగులకు బ్రాండెడ్ మందులు రాస్తున్న దృష్టాంతాల నేపథ్యంలో వీటికి బదులు చౌకగా లభించే జనరిక్ మందులనే రాయాలని కేంద్ర ప్రభుత్వం హెచ్చరిక జారీ చేయడంతోపాటుగా ఆస్పత్రుల ప్రాంగణాలకుమెడికల్ రిప్రజెంటేటివ్‌ల రాకపోకలను పూర్తిగా తగ్గించేలా చూడాలని సూచించడం చాలా హర్షణీయం. దీనివలనరోగులపై ఆర్థికభారం తగ్గుతుంది.

-మోహన్‌రావు, శ్రీకాకుళంజిల్లా

## ఇంధన పొదుపు అవసరం

సహజ వనరుల లభ్యత తగ్గుముఖం పడుతున్న వేళ దేశ ఆర్థిక ప్రగతికి ప్రధాన మూలమైన ఇంధనాన్ని ఆదా చేయాలి. ఇంధనాలు అమూల్యమైనవి. ఆ వనరులను కాపాడుకోవడం మన బాధ్యత. వృధా చేసినందువల్ల అటు దబ్బుదండగ. ఇటు ఇంధనానికి కొరత వచ్చే ప్రమాదం ఉంది. ఈ రెండింటిని మించిన మరో జటిలసమస్య పొంచిఉంది. అదే వాతావరణ కాలుష్యం. ఇంధనాలనుఅతిగా ఖర్చుపెట్టడం వల్ల మొక్కలు, జంతువులు, ఇతర సహజ వనరులన్నీ దెబ్బతింటాయి. చెట్లు, జంతువులే లేకపోతే మానవ మనుగడే ప్రశ్నార్థకం అవుతుంది. నదీనదాలు ఎండిపోవడం, ఓజోన్‌పొరకు మరింత చిల్లులు పడటం లాంటి అనర్థాలతో కష్టాల ఊబిలో కూరుకుపోయినట్లవుతుంది మన పని.వాతావరణ కాలుష్యంఅతివృష్టి, అనావృష్టి, భూకంపాలు, మితిమీరిన ఎండలు లాంటి ప్రమాదాలు, ప్రకృతి వైపరీత్యాలన్నింటికీ కారణమవుతుంది. కనుక ఇంధనాన్ని పొదుపు చేయడం మన కనీస కర్తవ్యంగా భావించాలి.

-పి. బాలాజీరావు, హనుమకొండ

## ఉపాధి కల్పించాలి

తెలంగాణ రాష్ట్రంలోని కెజి టు పిజి విద్యాసంస్థలలో విద్యాబోధన చేయడానిగాను అంధులైన నిరుద్యోగ పట్టభద్రులను, సబ్జెక్టులపై పట్టు కలిగిన వారిని, వివిధ రకాల బోధన శిక్షణ, బిఈడి పొందినవారిని ఉన్నత విద్యఅభ్యసించినవారిని, అండర్ గ్రాడ్యుయేషన్, పోస్టుగ్రాడ్యుయేషన్ పరిశోధక విద్య, పిహెచ్‌డి పట్టభద్రులకు నిరుద్యోగ నిర్మూలనకోసం ఉపాధి కల్పించడంలో భాగంగా ప్రతి విద్యాసంస్థలలో ప్రతి వంద నియామకాలలో వికలాంగులైన అంధబోధకులకు అవకాశాలు కల్పించాలి. వైకల్యం శరీరాలకి కానీ నైపుణ్యానికి కాదు అని గుర్తించాలి.

-రాపాక రవీందర్, జనగాం

## తెలంగాణ ఏ ఒక్కరిదో కాదు

ఎన్నికల్లో గెలిచినా,గెలవకపోయినా అధికారంలోకి వచ్చినా రాకపోయినా వివిధపార్టీలకు చెందిన నాయకులు రాష్ట్రాల్లో పర్యటిస్తూ ప్రచారం చేసుకుంటారు.అది వారి జన్మహక్కు. అయితే రాష్ట్ర నాయకులు కొందరు వీరి పర్యటనలను విమర్శిస్తున్నారు. జాతీయనేతలు రాష్ట్రంలో అడుగు పెట్టకూడదన్నట్టుగా మట్లాడుతున్నారు. కెసిఆర్ మహారాష్ట్రకు వెళుతూబిఆర్ఎస్‌కు ప్రచారం చేసుకుంటున్నట్టుగానే వివిధ పార్టీలకు చెందిన జాతీయ నేతలు కూడా తెలంగాణకు వస్తూ తమ పార్టీలకు ప్రచారం చేసుకుంటున్నారు.

-రాశి, హైదరాబాద్

# నేతన్నలను పట్టించుకోని పాలకులు!

**ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే రాజకీయ పార్టీలకు చేనేత కార్మికులు, చేనేత కులాలు గుర్తుకువస్తాయి. గెలిచిన తర్వాత పేరుకి మాత్రమే ఏదో ఒక పథకం ప్రవేశపెట్టి మమ అనిపిస్తారు. ఇన్ని కోట్లు ఇచ్చాం, అన్ని కోట్లుఇచ్చాం అనిలెక్కలు చెప్పేస్తారు. నిజంగా నేత నేసే కార్మికులకు ఆ పథకం అందినా అందకపోయినా పట్టించుకోరు. రాజకీయ పార్టీలకుగాని, ప్రభుత్వాలకుగాని చిత్తశుద్ధి ఉంటే ఒక్క నెలరోజుల స్పెషల్‌డ్రైవ్ ద్వారా చేనేత కార్మికులను శాస్త్రీయంగా లెక్కించవచ్చు. చేనేతసహకార వంటి సంబంధితశాఖల అధికారులు మండలాలవారీగా ప్రతి చేనేత కార్మికుని ఇంటికి, ప్రతి సొసైటీకి, ప్రతిచేనేత షెడ్డువద్దకు వెళ్లి మగ్గాలను ప్రత్యక్షంగా పరిశీలించి, ఆ మగ్గాలను నేసే స్త్రీ, పురుష కార్మికులను గుర్తించాలి. అలాగే పడుగుల సాగుల వద్దకు, ఆసుల వద్దకు వెళ్లి అక్కడ పనిచేసే కార్మికులను గుర్తించాలి. చేనేత కార్మికులుగా వారికి అధికారికంగా ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలి. ఆ కార్డులద్వారా వారు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పథకాలను పొందే అవకాశం కల్పించాలి.**



శిరందాసు నాగార్జున
సీనియర్ జర్నలిస్టు

దేశంలో చేనేత రంగం తర్వాత అత్యంత ప్రాధాన్యం కలిగి అత్యధిక మందికి ఉపాధి కల్పించేది చేనేత రంగం. స్వాతంత్ర్యోద్యమంలో కూడా ఈ రంగం కీలకపాత్ర పోషించింది. భారతీయ చేనేత వస్త్రాలకు ప్రపంచవ్యాప్తంగా మంచి డిమాండ్ ఉంది. చేనేత అనేది ఎంతో కళాత్మకమైనది. మనదేశ ఆర్థిక వ్యవస్థ బలపడటంలో కీలకపాత్ర పోషిస్తోంది. అయితే ప్రభుత్వాలు మాత్రం ఈ రంగం అభివృద్ధికి తగిన ప్రాధాన్యం ఇవ్వడం లేదు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కేంద్రంలో, రాష్ట్రంలో అనేక ప్రభుత్వాలు మారాయి.కానీ దేశంలో రాష్ట్రంలో ఎన్ని చేనేత మగ్గాలు ఉన్నాయో, ఎంతమంది చేనేత కళాకారులు లేక కార్మికులు ఉన్నారో లెక్కలు తేల్చలేకపోయాయి. ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే అన్ని రాజకీయ పార్టీలకు చేనేత వర్గాలు గుర్తుకు వస్తాయి. ఆ సమయంలో ఎక్కడలేని ప్రేమ ఒలకపోస్తాయి. అవి చేస్తాం, ఇవి చేస్తాం అని హామీలపై హామీలు ఇస్తారు. అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం చిత్తశుద్ధిని ప్రదర్శించవు. తూతూ మంత్రంగా ఆకర్షణీయమైన పథకాలు ప్రవేశపెట్టి చేతులు దులుపుకుంటాయి. ఆంధ్రప్రదేశ్‌లో చేనేత మగ్గం చేసే కార్మికులు దాదాపు మూడు లక్షల మంది వరకు ఉన్నారు. దేశంలో అత్యధిక మంది చేనేత రంగంపై జీవిస్తున్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారమే ఆంధ్రప్రదేశ్‌లో చేనేత సహకార సంఘం సభ్యులు 2,00,310 మంది ఉన్నారు. సహకార సంఘాలలో లేని కార్మికులు 1,58,902 మంది ఉన్నారు. అంటే మొత్తం దాదాపు 3.60 లక్షల మంది ఉన్నారు. సహకార సంఘాల్లో ఓ లక్ష మంది బోగస్ సభ్యులు ఉన్నా 2.60 లక్షల మంది చేనేత కార్మికులు ఉంటారు. వైఎస్ఆర్ నేతన్న నేస్తం పథకం కింద 81,700 మంది మాత్రమే లబ్ధిపొందుతున్నారు. లక్ష మందికిపైగా కార్మికులకు ఈ పథకం అందడం లేదు. ఈ పథకం వర్తించడానికి రూపొందించిన నిబంధనలు కూడా చాలా విచిత్రంగా ఉన్నాయి. సొంత ఇల్లు లేక అద్దెకు ఉండే ఇంట్లో మగ్గం ఉన్న కార్మికులకు మాత్రమే ఈ పథకాన్ని వర్తింపచేశారు. ఇల్లు లేక మగ్గం పట్టేంత ఇంటికి అద్దె చెల్లించలేక మగ్గాల షెడ్లలో నేత నేసే నిజమైన చేనేత కార్మికులకు మాత్రం ఈ పథకం వర్తించడం లేదు. వారు ఈ పథకం కింద లబ్ధిపొందలేకపోతున్నారు. ప్రభుత్వం దృష్టిలో వారు చేనేత కార్మికులు కారు. చేనేత కార్మికులను శాస్త్రీయంగా గుర్తించే విధానాన్ని ఏ ప్రభుత్వం అనుసరించలేదు. ఆ ఆలోచన కూడా ఏప్రభుత్వం చేయలేదు. ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే రాజకీయ పార్టీలకు చేనేత కార్మికులు, చేనేత కులాలు గుర్తుకువస్తాయి. గెలిచిన తర్వాత పేరుకి మాత్రమే ఏదో



ఒక పథకం ప్రవేశపెట్టి మమ అనిపిస్తారు. ఇన్ని కోట్లు ఇచ్చాం, అన్ని కోట్లు ఇచ్చాం అని లెక్కలు చెప్పేస్తారు. నిజంగా నేత నేసే కార్మికులకు ఆ పథకం అందినా అందకపోయినా పట్టించుకోరు. రాజకీయ పార్టీలకు గాని, ప్రభుత్వాలకు గాని చిత్తశుద్ధి ఉంటే ఒక్క నెల రోజుల స్పెషల్‌డ్రైవ్ ద్వారా చేనేత కార్మికులను శాస్త్రీయంగా లెక్కించవచ్చు. చేనేత సహకార వంటి సంబంధిత శాఖల అధికారులు మండలాల వారీగా ప్రతి చేనేత కార్మికుని ఇంటికి, ప్రతి సొసైటీకి, ప్రతిచేనేత షెడ్డు వద్దకు వెళ్లి మగ్గాలను ప్రత్యక్షంగా పరిశీలించి, ఆ మగ్గాలను నేసే స్త్రీ, పురుష కార్మికులను గుర్తించాలి. అలాగే పడుగుల సాగుల వద్దకు, ఆసుల వద్దకు వెళ్లి అక్కడ పనిచేసే కార్మికులను గుర్తించాలి. చేనేత కార్మికులుగా వారికి అధికారికంగా ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలి. ఆ కార్డుల ద్వారా వారు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పథకాలను పొందే అవకాశం కల్పించాలి. ఈ విధంగా లెక్క తేల్చి, వారికి గుర్తింపు కార్డులు ఇచ్చిన నాడే వారికి న్యాయం చేసినవారవుతారు. ఏ ప్రభుత్వం అయిన ఈ పద్ధతిని పక్కాగా అనుసరించవలసిన అవసరం ఉంది. గతంలో కేంద్ర ప్రభుత్వం కార్వే సంస్థ ద్వారా సర్వే చేయించి కొంతమందికి కార్డులు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం కూడా హ్యాండ్‌లూమ్ శాఖ ద్వారా గుర్తింపు కార్డులు ఇచ్చింది. కానీ ఇప్పుడు వారికి పథకాలు వర్తించడం లేదు. అంటే ప్రభుత్వం కార్డులు ఇచ్చినా ప్రయోజనం లేకుండాపోయింది. ఇక పథకాల విషయానికివస్తే ప్రభుత్వం మారినప్పుడల్లా వారి పేర్లతో పథకాలు ప్రవేశపెడతారు. పాత పథకాలు రద్దు చేస్తారు. వారికి ఏ పథకాలు ఉపయోగపడతాయో ఆలోచన చేయరు. పాఠశాలలు పిల్లలకు చేనేత వస్త్రాలతో తయారు చేసిన యూనిఫాం ఇవ్వవలసిన పథకాన్ని రాష్ట్రంలో అమలు చేయడంలేదు. కేంద్ర ప్రభుత్వం 2014 తర్వాత నేషనల్ హ్యాండ్లూమ్ బోర్డు, హోంషర్ వర్క్‌షెడ్, మార్కెటింగ్ ఇన్సెంటివ్, చేనేత కార్మికులకు ఎంతో ప్రయోజనకరమైన మహాత్మాగాంధీ బంకర్ బీమావంటి పథకాలను రద్దుచేసింది. దేశంలో నూలు ఉత్పత్తి చేసే స్పిన్నింగ్ మిల్లులు 40 శాతం చిలప నూలును గతంలో చేనేత అవసరాల కోసం సరఫరా చేసేవారు. ఇప్పుడు దాన్ని 15 శాతానికి తగ్గించారు. దీంతో నూలు ధరలు పెరిగాయి. ముడిసరుకు అందుబాటులో లేకపోవడంతో చేనేత వృత్తికి తీరని అన్యాయం జరుగుతోంది. లక్షలాది మంది జీవిస్తున్న చేతివృత్తి ద్వారా తయారయ్యే చేనేత వస్త్రాలపై కేంద్రం ఐదు శాతం జిఎస్టీ విధించడం అత్యంత దారుణం. అంతేకాకుండా చేనేతకు ఉపయోగించే నూలుకు వేసే రంగులు, రసాయనాలపై 18 శాతం జిఎస్టీ విధించారు. చేనేతపై జిఎస్టీ రద్దు చేయాలని, రద్దు చేసిన చేనేతకు సంబంధించిన పథకాలను పునరుద్ధరించాలని, చేనేత వృత్తి చేస్తూ 80 సంవత్సరాలుపైబడి మరణించిన చేనేత కార్మికుల కుటుంబాలకు కేంద్ర మత్స్యకారులకు ఇచ్చే విధంగానే ఐదు లక్షల రూపాయల బీమా వర్తింపచేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. చేనేతను జౌళి రంగం నుంచి విడగొట్టాలని చేనేతకు బడ్జెట్‌లో యేటా కేంద్రం రూ.ఐదువేల కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం రూ. 2వేల కోట్లు కేటాయించాలని, స్పిన్నింగ్ మిల్లులు చేనేతకు ఉపయోగించే నూలుని 50 శాతం ఉత్పత్తి చేయాలని, 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇవ్వాలని వారు కోరుతున్నారు. చేనేత సమస్యలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లి,వాటి పరిష్కారంకోసం చీరాలలో భారీప్రదర్శన,బహిరంగసభ నిర్వహించాలని చేనేత ఐక్యకార్యాచరణ కమిటీ నిర్ణయించింది.●

# చికిత్సకాదు నివారణే ప్రధానం

ఎస్.కిష్టయ్య

పశువుల, జంతువుల నుండి మానవాళికి వ్యాప్తి చెందే వ్యాధులను 'జునోటిక్ వ్యాధులు' అంటారు. ఈవ్యాధి కారకాలు సూక్ష్మజీవి, సూక్ష్మాతి సూక్ష్మజీవులు (వైరస్), పరాన్న జీవులు( ప్యారసైట్స్ )లు ఏమైనా కావచ్చు.ఈ వ్యాధుల గురించి మానవాళి తెలుసుకునేందుకు, తీసుకునే జాగ్రత్తల గురించి అప్రమత్తంగా ఉండేందుకు 1885 జులై 6న 'లూయిపాశ్చర్' అనే శాస్త్రవేత్త మొట్టమొదటిసారిగా పిచ్చికుక్క కాటుకు గురైన బాలునికి, వ్యాధి రాకుండా వ్యాధి నిరోధక టీకా మందును, విజయవంతంగా ఇచ్చిన నేపథ్యంలో జులై 6న జూనోసిస్ డేగా జరుపుకోవడం ఆనవాయితీగా మారింది. జంతు సాంక్రమిత వ్యాధులలో బ్రుసెల్లోసిస్, జపనీస్ ఎన్సిపిలైటిస్, రేబిస్, దొమ్మరోగం, హైడాటిడోడిస్, అనే వ్యాధులు ముఖ్యమైనవి. బ్రూసెల్లోసిస్ వ్యాధిని పశువుల్లో అకాల ప్రసవం అని, మనుషుల్లో మాల్టా ఫీవర్ అని పిలుస్తారు. ఇది అంటువ్యాధి. ఇది అన్ని పశువులను, పశువుల నుండి మనుషులకు వస్తుంది. బ్రుసెల్ల అనేది సూక్ష్మజీవి. ఇవి పశువుల్లో గర్భాశయంలో పెరిగి కోడెల ద్వారా, ఇతర పశువులకు సంక్రమిస్తుంది. మనుషులకు పాలు, వెన్న, మాంసపు ఉత్పత్తుల ద్వారా వ్యాపిస్తుంది. ఇది ఎక్కువగా పశువులతో సమేతంగా ఉండే పశువుల కాపరులకు, పశువైద్యులకు, సిబ్బందికి గర్భస్రావ పదార్థాల ద్వారా వ్యాపిస్తుంది. ఈ వ్యాధి సోకిన పశువుల్లో గర్భస్రావం జరుగుతుంది. ఈ వ్యాధి వలన మనుషులలో జ్వరం వస్తుంది. కీళ్లనొప్పులు, వృషణాల వాపు, వంధ్యత్వము ఉంటాయి. రేబిస్ వ్యాధిని 'పిచ్చి కుక్క కాటువ్యాధి' అని పిలుస్తారు. పిచ్చికుక్క మనుషులను, పశువులను కరవడం వల్ల ఈ వ్యాధి సంక్రమిస్తుంది. ఈ వ్యాధి 'రాబ్డో జాతి'కి చెందిన వైరస్ వలన వస్తుంది. ఈ వైరస్ గబ్బిలాలలో వృద్ధిచెంది వాటి ద్వారా అడవి జంతువుల నుండి నక్కలకు, కుక్కలకు సంక్రమించి అవి పిచ్చిగా మారి వాటికి ఎదురు వచ్చిన పశువులు, మనుషులను కరచినప్పుడు మాత్రమే వారికి సోకుతుంది. ఈ వ్యాధి సోకిన కుక్కల నోటి నుండి చొంగ కారడం, నాలుక బయట పెట్టడం, మతిలేక తిరగడం, కనబడిన వస్తువులను మనుషులను, పశువులను కరవడం, అరవడం మొదలగు లక్షణాలు లేదా కొన్ని కుక్కలు తిండిలేక



నిశ్శబ్దంగా పడుకొని ఉంటాయి. ఈ వ్యాధి సోకిన కుక్కలు వారం రోజుల్లో చనిపోతాయి. వ్యాధి లక్షణాలు 10 రోజుల నుండి 10 సంవత్సరాలలో ఎప్పుడైనా కనబడవచ్చు. వ్యాధి సోకిన మనుషులు నీరును చూసి భయపడడం, గొంతు కండరాలు బిగుసుకుపోవడం, శరీర కండరముల విపరీతంగా నొప్పి కలగడం, అరవడం ఇలాంటి లక్షణాలు కాకుండా, మరణించడం జరుగుతుంది. ఈ వ్యాధికి చికిత్స దు. నివారణ ఒక్కటే మార్గం. జపనీస్ ఎన్‌సెపలైటిస్ ఈవ్యాధిని 'మెదడువాపు' అని కూడా అంటారు. ఇది దోమకాటు ద్వారా మనుషులకు సంక్రమిస్తుంది. పందులలో, కొంగలలో ఈ వ్యాధి కారకం అభివృద్ధి చెందుతుంది. ఇది 'ఆర్బోజాతి'కి చెందిన వైరస్ వల్ల వస్తుంది. ఈ వైరస్ పందులలో, కొంగలలో వృద్ధిచెంది వీటిని దోమలు కుట్టినప్పుడు, వాటి రక్తంతోపాటు వైరస్ దోమలోకి ప్రవేశించి తర్వాత మనుషులకు కుట్టినప్పుడు సోకుతుంది. సాధారణంగా మూడు నుండి 12 సంవత్సరాల మధ్య గల పిల్లలు వ్యాధికి గురి అవుతారు. ఇది ఎక్కువగా దోమలు వృద్ధి చెందే కాలంలో సంభవిస్తుంది. వ్యాధి సోకినప్పుడు మనుషులలో వారి ప్రవర్తన ప్రవృత్తిలో తీవ్ర మార్పులు సంభవిస్తాయి. తీవ్ర జ్వరం, తలనొప్పి ఉంటుంది. వాంతులు, మెడనొప్పి, మెలికలు తిరగడం, మగత వంటి లక్షణాలు ఉంటాయి. ఈ వ్యాధికి చికిత్సలేదు. నివారణ ఒక్కటే మార్గం. ఆంత్రాక్స్ ఈ వ్యాధిని 'దోమరోగం' అంటారు. ఇది పశువుల వ్యర్థ పదార్థాల నుండి పశువు ఉత్పత్తుల నుండి వస్తుంది. ఇది ఎక్కువగా పశువుల కాపరులు, గొర్రెల కాపరులు, పశువుల తోలుపరిశ్రమలలో పనిచేసే వారిలో కనబడుతుంది. ఇవి బేసిల్లస్ ఆంత్రాసిస్ వల్ల వస్తుంది. గాలి ద్వారా తొందరగా వ్యాపిస్తుంది. ఈ వ్యాధి సోకిన పశువులలో జ్వరం తీవ్రత పెరిగి నోటి నుండి, మలద్వారం నుండి రక్తం స్రవించి 24గంటల్లో చనిపోవడం జరుగుతుంది. హైడాటిడోసిస్ ఈ వ్యాధి ఎకైనోకోకస్ అను వైరస్‌వల్ల వస్తుంది. ఇది కుక్క ల్లోని చిన్న ప్రేవులలో ఉండి, వాటి గుడ్లు మలవిసర్జన ద్వారా బయటకు వస్తుంది. కుక్కల ద్వారా ఈ వ్యాధి మనుషులు సోకే ప్రమాదం ఉంది. ఈ వ్యాధిసోకితే మెదడు, కాలేయం, ఊపిరి తిత్తులలో కాయల రూపంలో పెరుగుతాయి. ఈ వ్యాధి మనిషి శరీర ప్రక్రియలకు అడ్డుగాఉండి మనిషి పెరుగుదలను క్షీణింప చేస్తుంది. ఇది కుక్కల మలం ద్వారా వ్యాపి చెందుతుంది. కనుక పరిశుభ్రతను పాటించాలి. పెంపుడు కుక్కలకు పరీక్ష చేసి క్రమం తప్పకుండా

# ఆర్టీఐ చట్టం అమలు పటిష్టం చేయాలి

డాక్టర్ పి.ఎస్.చారి

సమాచార హక్కు అనేది 2005లో చేసిన భారత పార్లమెంటు చట్టం. ఇది పౌరుల సమాచార హక్కుకు సంబంధించిన నియమాలు, విధానాలను నిర్దేశిస్తుంది. ఇది పూర్వపు సమాచారస్వేచ్ఛ చట్టం 2002 స్థానంలో తెచ్చారు. ఆర్‌టిఐచట్టం నిబంధనల ప్రకారం భారతదేశంలోని ఏ పౌరుడైనా పబ్లిక్ ఆథారిటీ నుండి సమాచారాన్ని అభ్యర్థించవచ్చు. దీనికి త్వరితగతిన లేదా ముప్పైరోజులలోపు సమాధానం ఇవ్వాలి. దరఖాస్తుదారు స్వేచ్ఛకు సంబంధించిన అంశం విషయంలో 48 గంటల్లో సమాచారాన్ని అందించాలి. పౌరుల అధికారికంగా సమాచారం కోసం అభ్యర్థించడానికి అవసరమయ్యేలా ప్రతి పబ్లిక్ ఆథారిటీ విస్తృత వ్యాప్తి కోసం వారి రికార్డులను కంప్యూటరీకరించాలని, నిర్దిష్ట వర్గాల సమాచారాన్ని ముందస్తుగా ప్రచురించాలని చట్టం పేర్కొంటుంది. సెప్టెంబర్ 20, 2020న అశ్వినీ కె.సింగ్ కేసులో సమాచార హక్కు ప్రాథమిక హక్కు అని నిర్ధారించబడింది. సమాచార హక్కు చట్టం 2005 లక్ష్యాలు ప్రతి పబ్లిక్ ఆథారిటీ పనిలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని ప్రోత్సహించడం. ఈచట్టం మొత్తం భారత దేశానికి వర్తిస్తుంది. ఇది కార్యనిర్వాహక, న్యాయవ్యవస్థతో సహా అన్ని రాజ్యాంగ అధికారాలను కవర్ చేస్తుంది. పార్లమెంటులో లేదా రాష్ట్ర శాసనసభ చట్టం ద్వారా స్థాపించబడిన ఏదైనా సంస్థ, ప్రైవేట్ సంస్థలు ఈ చట్టం పరిధిలోకి రావు. సర్బజిత్ రాయ్ వర్సెస్ ఢిల్లీ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ నిర్ణయంలో ప్రైవేటీకరించబడిన ప్రజాప్రయోజనం కలిగిన కంపెనీలు ఆర్‌టిఐ పరిధిలోకి వస్తాయని కేంద్ర సమాచార కమిషన్ కూడా పునరుద్ఘాటించింది. రాజకీయ పార్టీలు ప్రజా అధికారాలనీ, సమాచార హక్కు చట్టం ప్రకారం పౌరులకు జవాబుదారీగా ఉంటాయని కేంద్ర సమాచార కమిషన్ (సీఐసీ) పేర్కొంది. 2013 ఆగస్టులో ప్రభుత్వం సమాచార హక్కు (సవరణ)బిల్లును ప్రవేశపెట్టింది. ఇది చట్టం పరిధి నుండి రాజకీయ పార్టీలను తొలగిస్తుంది. ప్రస్తుతం ఏ పార్టీలు ఆర్టీఐ చట్టం కింద లేవు. అన్ని రాజకీయ పార్టీలను దాని పరిధిలోకి తీసుకురావడానికి కేసునమోదు చేయబడింది. సమాచార హక్కు చట్టం 2019జులై 25, 2019న ఆమోదించబడింది. కేంద్రం, రాష్ట్రాల్లోని సమాచార కమిషనర్ల సేవా నిబంధనలు షరతులను సవరించింది.సమాచార కమిషన్లస్వతంత్ర ప్రతిపత్తిని నీరుగార్చడమేనని విమర్శించారు. భారత ప్రధాన న్యాయమూర్తి కార్యాలయాన్ని సమాచార హక్కుచట్టం పరిధిలోకి తెస్తూ ఢిల్లీ హైకోర్టు నిర్ణయాన్ని 13 నవంబర్ 2019న భారత సుప్రీంకోర్టు సమర్థించింది. ఈ చట్టం ప్రయోజనాలు చూస్తే దేశంలోని సామాన్యులు చొరవ ద్వారా ఏదైనా సమాచారం గురించి తెలియచేయడానికి పూర్తి హక్కులనుపొందడం. సమయ పరిరక్షణ, సమాచార రక్షణ, బాధ్యతాయుతమైన అధికారి ద్వారా సమాచారాన్ని పొందడం, అవినీతికి అవకాశాలు తగ్గడం లాంటివి చెప్పుకోవచ్చు. ఆర్‌టిఐ ప్రతికూలతలు చూస్తే తప్పుడు సమాచారాన్ని పొందడం, వివిధ స్థాయిల్లోని వివిధ అధికారుల నుండి




ఆకస్మిక సమాచారం ఆడగడంపై కేసులు నమోదు చేయడం, ప్రక్రియను నిర్వహించడం అధికారులకు అదనపు భారం, మినహాయించబడిన సంస్థలు ఆర్‌టిఐ రూపంలో ఎక్కువగా ఉండడం మొదలైనవి. చట్టం పనితీరు చూస్తే ఆర్‌టిఐ అభ్యర్థనలు తిరస్కరించబడటమే కాక అధికార వ్యవస్థలు లక్షలాది అభ్యర్థలనతో కూరుకుపోవడంతో ప్రభుత్వాన్ని పారదర్శకంగా జవాబుదారీగా చేయాలనే సమాచార హక్కుచట్టం అసలు ఉద్దేశం కుంటుపడుతుందని మేధావులు వాదిస్తున్నారు. ఢిల్లీలోని సమాచార కమిషనర్‌లకు చేసిన ఆర్‌టిఐ అప్పీళ్లలో 60శాతం అప్పీళ్లు టైప్ చేయకపోవడం లేదా ఇంగ్లీషులో రాయకపోవడం లేదా జతచేసిన పేపర్‌ల లేక తేదీల జాబితా లేకపోవడం వంటి వివిధ కారణాలతో తిరస్కరించబడ్డాయి. చాలామంది పౌరులు తమ ఆర్‌టిఐలను ఫైల్ చేయడానికి ఎన్‌జిఓలు, ఆర్‌టిఐ కార్యకర్తలు లేదా న్యాయవాదులను సంప్రదించవలసి వస్తుంది. బీహార్, మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, కేరళ, సమాచార హక్కు చట్టం 2005 కింద సంవత్సరానికి గరిష్ట సగటు దరఖాస్తులను స్వీకరించిన మొదటి ఐదు భారతీయ రాష్ట్రాలు. బీహార్ రాష్ట్ర సమాచార కమిషన్ దాని పనితీరును గణనీయంగా మెరుగుపరిచింది. 2022లో కోరిన సమాచారంలో 67 శాతం అందించినది. మహారాష్ట్రలో అత్యధికంగా ఒక లక్ష సమాచార హక్కు అప్పీళ్లు,ఫిర్యాదులు బ్యాక్‌లాగ్ ఉంది. గుజరాత్ సమాచార కమిషన్ గత రెండేళ్లలో ఆర్‌టిఐ చట్టం కింద దరఖాస్తులను దాఖలు చేయకుండా తొమ్మిది మంది దరఖాస్తుదారులను బ్లాక్‌లిస్ట్ చేసి నిషేధించింది. అలాగే 44 శాతం సమాచార కమిషనర్ల కొరత, అవగాహన లేకపోవడం, దేశంలోని అత్యధిక జనాభాలో పేదల అక్షరాస్యత అవగాహన లేకపోవడం వల్ల ప్రజాప్రయోజనాలను నిర్ధారించడం కోసం వచ్చిన ఆర్‌టిఐ పేలవమైన నిర్వాహనతో ఉంది. ఇటీవల సత్కార్ నాగ్రిక్ సంగతన్(ఎస్ఎన్ఎస్) ఆర్‌టిఐ చట్టం 2021-22 కింద ప్రతిస్పందన నివేదికను విడుదల చేసింది. ఇది తమిళనాడు ఆర్‌టిఐ ప్రతిస్పందనలో అత్యంత అధ్వాన్నంగా ఉందని, కోరిన సమాచారంలో 14 శాతం మాత్రమే అందించిందని చూపిస్తుంది. అడిగిన సమాచారంలో 23శాతం షేర్ చేసుకుంటూ మహారాష్ట్ర రెండోస్థానంలో ఉంది. ఈ మదింపులో భాగంగా దాఖలైన ఆర్టీఐ దరఖాస్తులకు 10రాష్ట్రాలు మాత్రమే పూర్తి సమాచారాన్ని అందించాయి.వీటిలో ఆంధ్రప్రదేశ్, హర్యానా,జార్ఖండ్, ఈశాన్య రాష్ట్రాలు సిక్కిం, నాగాలాండ్, త్రిపుర ఉన్నాయి. ఉత్తరప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ తమకు అందిన అప్పీళ్లు లేదా ఫిర్యాదులలో దాదాపు 40శాతం తిరిగి వచ్చాయి. 18 మంది సమాచార కమిషనర్లలో 11 మంది ఎటువంటి ఉత్తర్వులు జారీచేయకుండానే అప్పీళ్లు లేదా ఫిర్యాదులను తిరిగి ఇచ్చినట్లు అంచనా. ఈ చట్టం సమర్థవంతమైన అమలు కోసం ప్రభుత్వ సంస్థలు తమ వెబ్‌సైట్లలో బహిర్గతం చేయదగిన మొత్తం సమాచారాన్ని ఉంచాలి. నకిలీ కేసులను తొలగించడానికి ఒక వ్యవస్థను ఏర్పాటుచేయాలి. పిటిషన్ దాఖలు చేయడానికి కారణాన్ని తెలుసుకునే నిబంధనను ప్రవేశపెట్టడం ద్వారా ఆర్‌టిఐ దుర్వినియోగాన్ని నిరోధించవచ్చు. సమాచార కమిషన్ విలువైన సమయాన్ని వృధా చేసినందుకు జరిమానా విధించే నిబంధన ఉండాలి. సమాచార హక్కుచట్టం పరిధిలోని గోప్యత హక్కుతో సమతుల్యత కలిగిఉండాలి. సంబంధిత స్థానిక ప్రాంతాల్లో ప్రాం తీయ భాషల్లో రేడియో, టెలివిజన్, ప్రింట్ మీడియా ద్వారా అవ గాహన ప్రచారాలను ప్రారంభించడం ద్వారా ప్రజల్లో అవగాహన పెంచడం సాధ్యమవుతుంది. ●

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# గుంటూరు వార్త



## కాకాని శివాలయం పాలకమండలి ప్రమాణ స్వీకారం

పెదకాకాని.జులై.5,ప్రభాతవార్త: పెదకాకాని శ్రీమల్లేశ్వరస్వామివారి దేవస్థానం ధర్మకర్త మండలి సభ్యులచే బుధవారం ఉదయం ప్రమాణస్వీకారం చేయించినట్లు ఆలయసహయ కమీషనర్ యం.శ్రీనివాసరెడ్డి తెలిపారు, ఛైర్మన్‌గా వెంకటకృష్ణాపురంకు చెందిన అమ్మిశెట్టి శివశంకరరావు



ప్రమాణస్వీకారం చేశారు,పెదకాకానికి చెందిన తోట రవీంద్ర,గంగవరపు మల్లేశ్వరరావు,గుజ్జల సుబ్బాయమ్మ,కారంకి నాగేశ్వరమ్మ,కొమ్మూరిశివ రత్నాలు,తక్కెళ్ళపాడు, మందాలజ్యోతి నంబూరు,పాలడుగు వెంకటేశ్వరరావు,సుద్దపల్లి,గుమ్మల వెంకటరావు గొళ్ళమూడి,చీడిపూడి అరుణ,కాట్రొత్తు పార్వతిచ వెనిగండ్ల,ఎక్స్ అఫీషియో సభ్యునిగా పొత్తూరి లక్ష్మీనారయణ వరప్రసాద్ నియమించుచూ ఉత్తర్వులు జారీ చేసినట్టు తెలిపారు.

## ఆటోడ్రైవర్లు, ఓనర్లకు అవగాహన సదస్సు

గుంటూరు క్రైమ్, జూలై 5, ప్రభాతవార్త : గుంటూరు టౌన్ ట్రాఫిక్ డిఎస్పీ బాలసుందరరావు,ఈస్ట్ ట్రాఫిక్ పోలీస్టేషన్ సిఐ ఎండి నిసార్ భాషా,ఎస్సై హరిబాబు బుధవారం ఉదయం 11గంటలకు గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రి,రైల్వే స్టేషన్ ఏరియాలోని ఆటో డ్రైవర్స్,ఓనర్స్ కు అవగాహన సదస్సు ను ఏర్పాటుచేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఆటో డ్రైవర్ విధిగా డ్రైవింగ్ లైసెన్స్




కలిగి ఉండాలని,ఆటో ఓనర్స్ డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి ఆటోను ఇవ్వరాదని,ట్రాఫిక్ రూల్స్,సిగ్నల్స్ విధిగా పాటించాలని,ఆటోలో అధిక ప్యాసింజర్‌లను ఎక్కించరాదని,డ్రైవర్స్ మధ్యం సేవించి వాహనాలను నడుపరాదని ఆదేవిధంగా గోడ ప్రక్కన గల రోడ్డుమార్జిన్ల ఆక్రమణలను తొలగించడం జరిగింది.ఇక మీదట ఎవరైనా అక్కడ ఎలాంటి తోపుడు బండ్లుకానీ,ఆటోలను కానీ పెట్టినయెడల చట్టప్రకారం తీసుకొనే చర్యలకు బాద్యులు అగుదురని,అలాగే నాజ్ సెంటర్ ఏరియాలోని డిమార్ట్ ఎదురుగా,గుంట గ్రౌండ్స్ పక్కన నోపార్కింగ్ జోన్‌గా కేటాయించి ట్రాఫిక్‌కి అంతరాయం లేకుండా చేయడానికి నోపార్కింగ్ బోర్డులను ఏరా ్పటుచేయడం జరిగింది కావున అందరూ విధిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని గుంటూరు ట్రాఫిక్ డిఎస్పీ బాలసుందరరావు తెలిపారు.

## ఆలయాలకు నూతన శోభ

గుంటూరు కల్చరల్, జూలై 5, ప్రభాతవార్త : స్థానిక లాలాపేట శ్రీవేంకటేశ్వరసా ్వమి,కొత్తపేట శ్రీఆంజనేయస్వామి దేవాలయాలకు దేవాదాయ శాక మరియు దాతల ఆర్థికసహాకారంతో పూర్తిచేసిన పనులకు గాను గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహ్మద్ ముస్తాఫా శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముస్తఫా మాట్లాడుతూ ఆంజనేయస్వామి



దేవస్థానంలో గ్రానైట్ రాయి ఫ్లోరింగ్,ధ్వజస్థంభం చుట్టూ స్టి ల్ రైలింగ్,హోమ మండపం ఆధునీకరణ,రథం షెడ్డు నిర్మాణం,ఏర్పాటు చేశామన్నారు.లాలాపేట వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో గర్భాలయం, అంతరాలయం, ముఖమండపంలో నూతనంగా కరెంటు వైరింగ్,సీలింగ్, విమాన గోపురం,గాలిగోపురం,ముఖమండపం,కార్యాలయ భవనానికి కొత్తగా రంగులు వేయడం,గాలిగోపురం ముందు షెడ్డునిర్మాణం పూర్తి చేయడం జరిగిందని చెప్పారు.ఈ సందర్భంగా స్వామివారికి విశేష పూజలు నిర్వహించి అభివృద్ధి పనులకు సహకరించిన దాతలను ఎమ్మెల్యే ముస్తఫా సత్కరించారు.కార్యక్రమంలో దేవస్థానాల పాలకవర్గ అధ్యక్షులు పిచ్చుల జయప్రకాష్‌రెడ్డి,అసిస్టెంట్ కమీషనర్ మరియు కార్యనిర్వాహణాధికారి దీవి శ్రీనివాసరావు,డిప్యూటీ మేయర్ షేక్ సజీలా,స్థానిక కారొ ్పరేటర్ కాజా మొహిద్దీన్ చిషి ,ధర్మకర్తల మండలి సభ్యులు విశాలాక్షి,వెంకట జ్యోతి,నరేష కుమార్,రామకోటేశ్వరరావు,వీర వెంకటరత్నం,శ్రీనివాసులు,అనిత,శివకుమారి,దేవస్థానాల అర్చకులు ప్రసాద్,నరసింహాచార్యులు,శ్రీనివాసాచార్యులు,తదితరులు పాల్గొన్నారు.

## హత్యకేసులో ముగ్గురు నిందితుల అరెస్టు
### -- బైక్, ఫోర్క్ రాడ్,కత్తి స్వాధీనం

గుంటూరు క్రైమ్, జూలై 5, ప్రభాతవార్త : గుంటూరు జిల్లా నల్లపాడు పోలీస్టేషన్ ఫరిధిలో ఉన్న ఏటుకూరు పొలాల వద్ద సాయి ఎస్టేట్స్ ప్లాట్‌స దగ్గర జరిగిన మర్డర్ కేసులో షేక్ షబ్బీర్,షేక్ రఫీ,షేక్ షాహీన అను ముగ్గురు ముద్దాయిలను నల్లపాడు పోలీసులు అరెస్టు చేశారు.ఈ మేరకు బుధవారం స్థానిక నల్లపాడు పోలీస్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల స వ ా వే శ ం లో ముద్దాయిలను హాజరు పరచి సౌత్ డిఎస్పీ మహబూబ్ భాషా,సీఐ



బత్తుల శ్రీనివాసరావు వివరాలను వెల్లడించారు.పోలీసులు వివరాల మేరకు షేక్ షబ్బీర్,షాహీనతో అక్రమ సంబంధం పెట్టుకొని ఆమెను పెళ్ళి చేసుకుంటానని చెపి ్ప ఫిర్యాది భర్త మృతుడు అడ్డుగా ఉన్నాడని అతడ్ని చంపితే ఎలాంటి అడ్డు ఉండదని తనకు వరుసకు అన్న అయిన షేక్ రఫీతో చెప్పి అతన్ని సహకరించమని సాక్ష్యాలు లేకుండా చేయాలని ముగ్గురు కలసి ఒకపథకం ప్రకారం మృతుడ్ని ఏటుకూరు పొలాల్లో సాయి ఎస్టేట్స్ ప్లాట్స్‌లోకి పిలిపించి రెండవ ముద్దాయి బాగా మద్యం తాగించి మృతుడు మధ్యం మత్తులో ఉన్న సమయంలో జూలై1వ తేది రాత్రి షేక్ షబ్బీర్,షేక్ రఫీ ఇద్దరు కలసి మృతుడిపై మోటారు సైకిల్ ఫోర్క్ రాడ్,కత్తితో దాడిచేసి క్రూరంగా చంపారు.కేసును చాలెంజ్‌గా తీసుకున్న నల్లపాడుపోలీసులు జూలై 5వ తేది ఉదయం 10.00గంటలకు సదరు ముద్దా ్దయిలను గుంటూరు రూరల్,ఏటుకూరు బైపాస్ వద్ద షేక్ షబీ ్బర్ మరియు షేక్ రఫీ ఇద్దరు బండిపై వస్తుండగా పట్టుకొని వారిని విచారించి తదుపరి మృతుడి భార్య ఫిర్యాది మరియు మూడవ ముద్దాయి అయిన షేక్ షాహినాను కూడా అరెస్టుచేసి వారు నేరానికి ఉపయోగించిన బండిని,ఫోర్క్‌రాడ్,కత్తిని స్వాధీనం చేసుకున్నారు.తదుపరి ముద్దాయిలకు రిమాండ్ నిమిత్తం కోర్టుకు హాజరు పరిచారు.గుంటూరు జిల్లా ఎసీ ్ప ఆరీఫ్ హాఫీజ్ ఆదేశాలతో సౌత్ సబ్‌డివిజన్ మహబూబ్ భాషా ఆధ్వర్యంలో నల్లపాడు పోలీస్టేషన్ సిఐ బత్తుల శ్రీనివాసరావు తన సిబ్బంది సహాయంతో ఎటువంటి ఆధారాలు లేని హత్యకేసులోని ముద్దాయిలను చాకచక్యంగా పట్టుకొని రిమాండ్‌కు తరలించడంలో ప్రతిభ కనబరిచిన సీఐ బత్తుల శ్రీనివాసరావు తన సిబ్బందిని గుంటూరు జిల్లా ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్ అభినందించారు.

## డైరెక్టర్ ఆఫ్ ఎగ్జామినేషన్‌కు అభినందన

గుంటూరు కల్చరల్, జూలై 5, ప్రభాతవార్త : గొల్లపూడిలోని రాష్ట్ర పరీక్షల విభాగ సంచాలకుల కార్యాలయంలో డైరెక్టర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డి.దేవానందరెడ్డిని 'మేడ్' రాష్ట్ర అధ్యక్షుడు మురికిపూడి దేవపాల్ అభినందించారు.ఈ ఏడాది 10పరీక్షల విజయవంత నిర్వహణ,విత్‌ఇన్ టైమ్‌లో ఫలితాల విడుదల అంతేకాక ప్రతిష్టాత్మకమైన జాతీయస్థాయిలో జాతీయ విద్యా విధాన నిర్ణాయకసంస్థ అయిన ఎన్‌సిఆర్‌ఎఫ్ కమిటీలో దక్షిణభారతదేశంలోనే ఏకైక సభ ్యనిగా నియమింపబడినందుకు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా మురికిపూడి దేవపాల్ మాట్లాడుతూ



నిరాడంబరుడు నిగర్వి ప్రచారం కోరుకోని పని విధానంతో విద్యావ్యవస్థలో అనేకుల చేత మంచి అధికారిగా పేరొందిన దేవానందరెడ్డి ఇంకా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అకాంక్షిస్తున ్నట్లు తెలిపారు.ఈ సందర ్భంగా పూలమాలలతో దుశా ్శలువాతో ఆయనను సన్మానించారు.కార్యక్రమంలో పేరకలపూడి రమేష్, పెద్దిపాగ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఓపితో ఉచిత వైద్యసేవలు

గుంటూరు విద్య, జూలై 5, ప్రభాతవార్త : నగరంలో అతి తక్కువ ఖర్చుతో అత్యాధునిక వైద్యసేవలు అందిస్తూ అందరి మన్ననల నుపొంది మొదటి వార్షికో త్స వం,డాక్టర్ ్స డే సంద ర్భంగా కేర్ వెల్ హాస్పటల్లో ఉచిత ఓపి సేవలు మరియు అన్ని రకాల వైద్యపరీక్షలపై ప్రత్యేక రాయితీ ఇస్తున్నట్లు తెలిపారు.

## నూర్‌భాషా ముస్లీంలపై వైకాపా సర్కార్ వివక్షత

గుంటూరు, జూలై 5, ప్రభాతవార్త : వైసీపీ ప్రభుత్వం అధికారంలోనికి వస్తే ముస్లీం మైనార్టీ వర్గాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని సీఎం జగన్మోహనరెడ్డి తన పాదయాత్రలో ఇచ్చిన హామీలు నీటి మూటలేనని భారత రాష్ట్ర సమితి ఆం ధ్రప్రదేశ్ అధ్యక్షులు డాక్టర్ తోట చంద్రశేఖర్ విమర్శించారు.బుధవారం బిఆర్‌ఎస్ కార్యాలయంలో వివిధ జిల్లాల నుంచి వచ్చిన ముస్లీం మైనార్టీ పెద్దలతో ఆయన భేటీయై వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 20లక్షలకు పైగా ఉన్న దూదేకుల ముస్లీం జనాభా కూడా ముస్లీంలలో అంతర్భాగమని సీఎం గుర్తించాలని సూచించారు.రాష్ట్రంలో పేద ముస్లీంలకు అందుతున్న అన్ని ప్రభుత్వ పథకాలను దూదేకుల ముస్లీంలకు వర్తింపచేయాలని కనీస అవగాహన లేని వైసీపీ ప్రభుత్వానికి నూర్‌భాషా ముస్లీంల నుండి తీవ్ర వ్యతిరేకత ఎదుర్కొక తప్పదని తోట హెచ్చరించారు.ఎన్నికల మ్యానిఫెస్టోలోముస్లీం మైనార్టీ చెల్లెమ్మల వివాహానికి దుల్హన్ పథకం కింద వైఎస్సా ర్ కానుకగా లక్ష రూపాయల ఆర్థిక సహాయం చేస్తానని నాలుగేళ్ళ క్రితం హామీ ఇచ్చి నిబంధనల పేరుతో ఆ పథకాన్ని సంపూర్ణంగా అమలు చేయకపోవడం దారుణమన్నారు.దీని కారణంగా పేద ముస్లీం కుటుంబాల్లో తమ కుమార్తెలకు ఆర్థి కభారం చేత పెళ్ళిళ్ళు చేయలేక తల్లిదండ్రులు తల్లడిల్లిపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.ముస్లీం మైనార్టీలకు వైఎస్సా ర్ షాదితోఫా అందిస్తూ,ముస్లీం దూదేకులకు వైఎస్సా ర్ కళ్యాణమస్తు అందిస్తున్నారని మండిపడ్డారు.

## ఏఎన్‌యు పరిశోధకునికి ప్రతిష్టాత్మక ఫెలోషిప్



ఆచార ్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూలై5, ప్రభాతవార్త: వర్సిటీలోని కామర్స్ అండ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో పరిశోధన చేస్తున్న బయ్యా రాజేష్ ప్రతిష్టాత్మక ఫెలోషిప్‌కు ఎంపికయ్యారు. హైద్రాబాద్‌లోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజ్ (ప్రభుత్వ బిజినెస్ స్కూల్) అందించే పరిశోధన ఫెలోషిప్‌ను పొందారు. మూడంచెల విధానంలో ఈ ఫెలోషిప్‌కు ఎంపికలు జరుగుతాయి. వివిద రాష్ట్రాల నుంచి 150మంది పోటీపడగా వారిలో 50మంది ఇంటర్వ్యూకు ఎంపికవగా నలుగురు మాత్రమే ఎంపికయ్యారు. వీరిలో ఏపి నుంచి రాజేష్ ఒక్కరే ఎంపికవడం గమనార్హం. యూపి, కాశ్మీర్, తమిళనాడు నుంచి మిగిలిన ముగ్గురు ఎంపికయ్యారు. ఈఫెలోషిప్‌ను నెలకు రూ.33 వేల చొప్పున మూడేళ్ళ పాటు అందిస్తారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ వర్సిటీ వీసి ఆచార్య పి.రాజశేఖర్ వర్సిటీలో సమకూర్చిన విద్యా వనరులు, పరిశోధక సెల్ తోడ్పాటు తనకు ఫెలోషిప్ రావడానికి దోహదపడ్డాయన్నారు. తనకు పరిశోధన పర్యవేక్షకునిగా ఉన్న ఆచార్య శివరాం ప్రసాద్ నిరంతరం జాతీయ సదస్సులు, వర్క్‌షాపులు నిర్వహించడం ద్వారా పరిశోధనలకు నిరంతర మద్దతు అందించారన్నారు. రైతు కుటుంబానికి చెందిన రాజేష్, దేశంలో నిరుద్యోగ సమస్యను తగ్గించడానికి సాధ్యమైనంత ఉత్తమ విధానాలను అందించడం కోసం ఈ ఫెలోషిప్‌ను సద్వినియోగం చేసుకుంటానన్నారు.

## 'కేంద్రం యుసిసి తెచ్చే ప్రయత్నం మానుకోవాలి'

గుంటూరు విద్య, జూలై 5, ప్రభాతవార్త : మైనార్టీ మతాలను అణచివేస్తూ,దేశాని ్న ఆర్థికంగా కృంగదీసి,దేశాభివృద్ధిని పట్టించుకోకుండా పరిపాలనలో విఫలమైన దేశప్రధాని మోడీకి కర్నాటకలో ఎన్నికల పరంగా ఓటమిని చవి చూశారని,ఇప్పటికైనా కేంద్రంలో ఉన్న బిజేపి ప్రభుత్వం యూసిసి ని తెచ్చే ప్రయత ్నం విరమించుకోవాలని సామాజికవేత్త డాక్టర్ గోళ్ళమూడి రాజసుందరబాబు పేర్కొన్నారు.బుధవారం స్థానికంగా జరిగిన విలేకరుల సమావేశంలో రాజ సుందరబాబు మాట్లాడుతూ ఇప్పుడు యుసిసి అంటూ దేశంలో వివిధ మతాలు కులాల మధ్య చిచ ్చపెట్టి అల్లర్లు సృష్టించేందుకు బిజేపి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని మోడి ప్రభుత్వ వైఖరిని విమర్శించారు.













# లోకేష్‌ను గెలిపిస్తే అభివృద్ధితోపాటు మార్కెట్ యార్డు కూడా అభివృద్ధి

**మంగళగిరి, జూలై 5, ప్రభాతవార్త :** లోకేష్‌ను గెలిపిస్తే నియోజకవర్గం అభివృద్ధి చెందడంతోపాటు మార్కెట్‌యార్డు కూడా అభివృద్ధి చెందుతుందని టిడిపి నాయకులు కన్నా లక్ష్మీనారాయణ వ్యాఖ్యానించారు."భవిష్యత్‌కు గ్యారంటీ" జన చైతన్య యాత్ర (బస్సుయాత్ర)జోన్-3 పరిధిలోని గుంటూరు పార్లమెంట్ మంగళగిరి నియోజకవర్గంలో బుధవారం జరిగింది.దుగ్గిరాల మండలం,దుగ్గిరాల హెచ్‌పి గ్యాస్ కంపెనీ నుంచి బస్సుయాత్ర ప్రారంభించారు.



ముస్లీం సెంటర్‌లోని కొత్త లాకులు జెండా చెట్టు వద్ద కొబ్బరికాయలు కొట్టి ర్యాలీగా మార్కెట్‌యార్డు వరకు నాయకులు నడుచుకుంటూ వెళ్ళారు.దుగ్గిరాల శివాలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం దుగ్గిరాల పోలీస్టేషన్ వద్ద రోడ్డుపై అధ్వాన్నంగా ఉన్న నీటి గుంత వద్ద సెల్ఫీ ఛాలెంజ్ చేశారు.తర్వాత గాంధీ,అంబేడ్కర్,బాబు జగ్జీవన్‌రామ్,ఎన్టీఆర్,పొట్టి శ్రీరాములు,ఏకలవ్యుని విగ్రహాలకు నివాళులర్పించారు.పోలీస్టేషన్ వద్ద ఉన్నటువంటి చర్చిలో ప్రార్ధనల్లో పాల్గొన్నారు.దారిపొడవునా మహిళలు హారతులతో నాయకులు స్వాగతం పలికారు.ప్రజలకు భవిష్యత్తు టిడిపితోనే సాధ్యం అంటూ భరోసా కల్పిస్తూ టిడిపి నాయకులు కరపత్రాలను పంపిణీచేశారు.అనంతరం దుగ్గిరాల పసుపు మార్కెట్ యార్డును పరిశీలించి రైతు సమస్యలను అడిగి తెలుసుకున్నారు.మాజీ మంత్రి కన్నా లక్ష్మీ నారాయణ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ మాట్లాడుతూ జగన్ అధికారంలోనికి వచ్చిన తర్వాత రాష్ట్రంలో దోపిడి,అరాచకం ఒక్కటే జరుగుతుందని విమర్శించారు.రాష్ట్రంలో అసమర్ధ ప్రభుత్వం పాలన చేస్తుందని దుయ్యబట్టారు.ఏపిలోపూర్తిగా వ్యవసాయం రంగం నష్టపోయేలా జగన్ నిర్ణయాలు తీసుకుంటున్నారని అన్నారు.రైతులకు విత్తనం దొరకదని పండించిన పంటకు గిట్టుబాటు ధర కూడా ఈ ప్రభుత్వంలో దక్కడం లేదని విమర్శించారు.ఆరుగాలం శ్రమించిన పసుపు రైతులకు సరైన ధర లభించడంతోరైతుల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు.నాలుగు సంవత్సరాలుగా పసుపు రైతులు నష్టపోతూనే ఉన్నారన్నారు.వైసీపీ అనుసరిస్తున్న విధానాల వలన రైతు కనుమరుగయ్యే ప్రమాదం ఉందని వ్యాఖ్యానించారు.రాష్ట్ర సంపదను అమూల్‌కు దోచిపెడుతూ సీఎం జగన్ క్విడ్‌ప్రోకో కు పాల్పడుతున్నారని వందల కోట్ల విలువైన రాష్ట్ర సంపదను అప్పణంగా కట్టబెడుతున్నారని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తంచేశారు.రాష్ట్ర సంపదను అమూల్‌కు దోచిపెడుతున్నారని విజయ డెయిరీని అభివృద్ధి చేసే ఉద్దేశ్యం ఈ ముఖ్యమంత్రికి లేదన్నారు.మోదీ,అమిత్‌షా వద్ద పరపతి కోసం అమూల్ డెయిరీని మధ్యవర్తిగా పెట్టుకున్నట్లు కనిపిస్తుందన్నారు.ప్రాజెక్టులు అన్ని పూర్తి అవ్వాలంటే మరల చంద్రబాబు అధికారంలోనికి రావాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు పత్తిపాటి పుల్లారావు,జివి ఆంజనేయులు,తెనాలి శ్రావణ్‌కుమార్,మంగళగిరి సమన్వయకర్త నందం అబద్దయ్య,పోతినేని శ్రీనివాసరావు,జవ్వాది కిరణ్‌చంద్,ఆరుద్ర భూలక్ష్మీ,ఆకుల జయసత్య,షేక్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# చెత్తాచెదారాలు ఎక్కడ పడితే అక్కడ పడేయొద్దు

- శానిటరీ ఇన్‌స్పెక్టర్ టివిఎస్ఎన్ ప్రసాద్

**పొన్నూరు,జూలై 5,ప్రభాతవార్త:** చెత్తా చెదారాలను ఎక్కడ పడితే అక్కడ పడేయొద్దని శానిటరీ ఇన్‌స్పెక్టర టివిఎస్ఎన్ ప్రసాద్ కోరారు. పట్టణంలోని 13వ సచివాలయం పరిధిలోని 23వ వార్డులో బుధవారం ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహించారు. వార్డులోని కాలువల్లో సిల్ట్ తొలగించి, కాలువలు, రోడ్ల వెంట పెరిగిన పిచ్చిమొక్కలను, ముళ్ళపొదలను తొలగించారు. దోమల నివారణకు కాలువల్లో మలాథిన్ ఆయిల్ పిచికారి చేశారు.



మురుగుల కాలువలపై బ్లీచింగ్, సున్నం చల్లారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ తడి, పొడి,హానికర చెత్తలను విడివిడిగా అందించాలన్నారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఇంటి పరిసరాలలో మురుగునీరు నిల్వలేకుండా చూసుకోవాలన్నారు.

# రికార్డులు సక్రమంగా నిర్వహించాలి

- మండల విద్యాశాఖాధికారి-2 శ్రీనివాసరెడ్డి

**పొన్నూరు,జూలై 5,ప్రభాతవార్త:** పాఠశాలకు సంబంధించిన అన్ని రికార్డులను సక్రమంగా నిర్వహించాలని మండల విద్యాశాఖాధికారి-2 కె.శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. మండల పరిధిలోని బ్రాహ్మణకోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం



ఆయన సందర్శించారు. పాఠశాల ప్రారంభం అయ్యేప్పటికే పాఠశాలకు వెళ్ళి అసెంబ్లీ నిర్వహణ తీరును పరిశీలించారు. అసెంబ్లీలో విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా ఇష్టపడి చదివి లక్ష్యాలను చేరుకోవాలన్నారు. పదోతరగతిలో మంచి మార్కులు తెచ్చుకొని ట్రిపుల్ ఐటికి ఎంపికయ్యే విధంగా చదవాలన్నారు. పాఠ్యాంశాలను అవగాహన చేసుకొని మంచి మార్కులు తెచ్చుకోవాలన్నారు. అసెంబ్లీ నిర్వహణ తీరును పరిశీలించి కొన్ని సూచనలు చేశారు. అనంతరం పాటశాలలు విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల హాజరు పట్టీలను పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని పక్కాగా అమలయ్యే విధంగా చూడాలన్నారు. అనంతరం ఎంపియుపి పాఠశాలను, మండలంలోని పలు పాఠశాలలను పరిశీలించారు.

# ప్రభుత్వ మైనార్టీ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థిని కి ఈ సెట్లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్

**గుంటూరు విద్య, జూలై 5, ప్రభాతవార్త :** గుంటూరు నల్లపాడులోని ప్రభుత్వ మైనార్టీ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థిని కొత్తపల్లి మనీషా కు ఏపి ఈసెట్ ఫలితాల్లో ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ బ్రాంచ్‌లో స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించి కళాశాల కీర్తి ప్రతిష్టలను మరింతగా ఇనుమడింపచేసినందుకు కళాశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్ ఈ సందర్భంగా మనీషాను ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మనీషా పాలిటెక్నిక్ డిప్లొమా పరీక్షలు 96శాతం మార్కులు సాధించారన్నారు.పాలిసెట్ రాయకుండా నేరుగా డిప్లొమా కోర్సులో డైరెక్ట్ అడ్మిషన్ ద్వారా ప్రవేశం పొంది ప్రతి సెమిస్టర్ పరీక్షల్లో కూడా మంచి మార్కులు సంపాదించి ఏపి ఈసెట్లో 200మార్కులకు గాను 104మార్కులు ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ బ్రాంచ్‌లో పొంది ఆ బ్రాంచ్ పరంగా స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించడం పట్ల



కళాశాల్లోని ఇతర అధ్యాపకులు కూడా మనిషాను ఎంతగానో అభినందిస్తున్నారని పేర్కొన్నారు.కళాశాల్లో అత్యుత్తమ మైన లెబరేటరీస్,డిజిటల్ క్లాస్ రూమ్స్,అత్యుత్తమ ఫ్యాకల్టీ ఉండడంతో విద్యార్థులకు ఉత్తమమైన విద్యను అందిస్తున్నట్లు ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.ఇటీవల నిర్వహించిన జాబు మేళాలో కూడా మైనార్టీ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు మంచి పేరొందిన కంపెనీల్లో ఉద్యోగాలు సంపాదించారని తెలిపారు.కళాశాల ప్రాంగణంలో రాష్ట్ర ప్రభుత్వం నూతన భవనాల నిర్మాణాలకు విడుదల చేసిన నిధులతో నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని ప్రిన్సిపల్ రాజశేఖర్ వెల్లడించారు.కళాశాలలో విద్యార్థుల అకడమిక్ అంశాలకు సంబంధించి మానిటరింగ్ చేయడమే కాకుండా విద్యార్థుల విద్యాప్రగతిని తల్లిదండ్రులకు పంపడం జరుగుతుందని తెలిపారు.విద్యార్థుల ఆరోగ్యం పట్ల కూడా ఎప్పటికప్పుడు పరిశీలిస్తుంటామని నూరు శాతం ప్రత్యేక శ్రద్ధ విద్యార్థుల పట్ల చూపడంతోనే ఈ తరహా ర్యాంకులను సాధించగలుగుతున్నామని ఆయన వెల్లడించారు.ప్రస్తుతం కళాశాల్లో ఆటోమొబైల్ ఇంజనీరింగ్,ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ తదితర కోర్సులు అందుబాటులో ఉన్నాయని ఆయా కోర్సులు పూర్తిచేసిన విద్యార్థులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కూడా మెండుగా ఉన్నాయని ఆయన వెల్లడించారు.కార్యక్రమంలో ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ విభాగాధిపతి బి.బాలాజి,శ్రీనివాస్‌రెడ్డి అధ్యాపకులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజారోగ్య విభాగం అప్రమత్తంగా ఉండాలి

--కమీషనర్ కీర్తి చేకూరి

**గుంటూరు నగరపాలక సంస్థ, జూలై 5, ప్రభాతవార్త :** మరో రెండు రోజులు వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచనల మేరకు గుంటూరు నగరంలో వర్షాల వలన డ్రైన్‌లు పొంగే ప్రాంతాల్లో ప్రజారోగ్య కార్మికులు,శానిటేషన్ కార్యదర్శులు,ఇన్‌స్పెక్టర్లు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని నగర పాలక సంస్థ కమీషనర్ కీర్తి చేకూరి సూచించారు.సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలని,రోడ్లమీద నిలిచిన నీటిని వెంటనే తొలగించడానికి చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.లోతట్టు ప్రాంతాల్లో నిలిచే నీటిని బెయిల్ అవుట్ చేయడానికి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.గాలులకు విద్యుత్ సరఫరాలో సమస్య వచ్చినా త్రాగునీటి సరఫరాకు ఆటంకం లేకుండా హెడ్ వాటర్ వర్క్స్,రిజరా్వయర్ల వద్ద ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను నగరకమీషనర్ ఆదేశించారు.

# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

# మినీ మ్యానిఫెస్టో ప్రయోజనాలు వివరించడమే బస్సు యాత్ర ప్రధాన లక్ష్యం

మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్

**తెనాలి, జులై 5, ప్రభాత వార్త :** రాష్ట్రంలో గత నాలుగేళ్ళుగా వైఎస్ జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రిగా నరకం చూస్తున్న ప్రజలకు ధైర్యం చెబుతూ రానున్న రోజుల్లో చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకోవడం ద్వారా సంపదతో కూడిన సంక్షేమాన్ని పొందేందుకు దోహదపడే టిడిపి మినీ మ్యానిపెస్టోను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్ళి వారిలో చైతన్యం నింపడమే బస్సు యాత్ర ప్రధాన లక్ష్యమని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. తెనాలి నియోజకవర్గంలో మంగళవారం రాత్రి కొలకలూరు గ్రామంలో పల్లెనిద్ర చేపట్టిన తెలుగుదేశం నాయకులు బుధవారం ఉదయం గ్రామం నుండి నందివెలుగు వరకు బస్సు యాత్రను కొనసాగించారు. అందుకు ముందు కొలకలూరు గ్రామంలో సర్వమత ప్రార్ధనలు నిర్వహించారు. కొలకలూరు గ్రామంలో పల్లెనిద్రకు



సహకరించిన పార్టీ ముఖ్య నాయకుల అభినందన కార్యక్రమం అనంతరం బస్సు యాత్ర నందివెలుగు సెంటర్‌కు చేరుకుంది. కార్యక్రమానుద్దేశించి మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తెనాలి నియోజకవర్గంలో మినీ మ్యానిపెస్టో ప్రజల్లోకి తీసుకువెళ్ళి ప్రజలను చైతన్య వంతులను చేసే దిశగా చేపట్టిన బస్సు యాత్రకు ప్రజల నుండి అనూహ్య స్పందన లభించిందన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు అధికారంలోకి వస్తే మినీ మ్యానిపెస్టో ద్వారా మహిళలకు అనేక సౌకర్యాలు చేకూరుతాయన్నారు. ముఖ్యంగా తల్లిదీవెన కార్యక్రమం ద్వారా వనగూరే ప్రయోజనం, దీపం పథకం ద్వారా సంవత్సరానికి మూడు సిలెండర్లు, బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, ఇంట్లో చదువుకునే విద్యార్డులకు ఎంత మంది ఉంటే అంత మందికి సంవత్సరానికి రూ.15వేలు పథకం, మహిళలకు నెలకు రూ.1500లు అందించే పదకం, రక్షిత మంచినీరు కల్పించే పథకం ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్ళడం లక్ష్యంగా నియోజకవర్గంలో సహకరించిన ప్రజల ఒక్కరికి ఆలపాటి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం బస్సు యాత్ర దుగ్గిరాల మీదుగా మంగళగిరి నియోజకవర్గానికి బయలుదేరింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కేసన కోటేశ్వరరావు, మండలంలోని వివిధ స్థాయి నాయకులు, తెనాలి పట్టణంలోని వివిధ స్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# డెట్రాయిట్‌లో అవతారపురుషుడు గ్రంథావిష్కరణ

**తెనాలి,జులై 5, ప్రభాత వార్త :** అమెరికాలోని డెట్రాయిట్ లో ఫర్మింగ్టన్ కుజిన్ బార్ బాక్స్ సెట్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో తెలుగుదేశం యువనాయకుడు పరిటాల శ్రీరామ్ ఎన్టీఆర్ జీవిత విశేషాలతో తెనాలి నుండి



వెలవడిన అవతార పురుషుడు గ్రంధాన్ని ఆవిష్కరించారు. బాలసాహితీ వేత్త ఫ్రీలాన్స్ జర్నలిస్టు షేక్ అబ్దుల్ హకీంజాని 300పేజీలతో ఎన్టీఆర్‌కు సంబంధించిన 400చాయా చిత్రాలను పొందుపరచి వినూత్నంగా అవతార పురుషుడు పుస్తకాన్ని రచించగా తెనాలికి చెందిన ప్రవాస భారతీయుడు డాక్టర్ బాబు ఆర్ వడ్లమూడి ప్రచురించారు. రవి గుళ్ళపల్లి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అవతార పురుషుడు గ్రంధ ప్రచురణ కర్త డాక్టర్ బాబు ఆర్ వడ్లమూడి, సునీల్ పంత్ర, కిరణ్ దుగ్గిరాల, జోగేశ్వరరావు, పెద్దిబోయిన రామ్‌ప్రసాద్, చిలుకూరి ఉమ, సుమంత్ సుంకర, అనీల్ లింగమనేని, శ్రీరామ్ కడియాల, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నార్తుల ఆకలి తీరుస్తున్న అన్నా క్యాంటిన్ సేవలు

**తెనాలి,జులై 5 ప్రభాత వార్త :** గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా పేదవాడికి ఆకలి సమయంలో పట్టెడు అన్నం పెట్టాలన్న లక్ష్యంతో ప్రారంభించిన అన్నా క్యాంటిన్లకు ఎంతో గుర్తింపు లభించింది. కాగా జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రిగా అధికారంలోకి వచ్చాన అన్నా క్యాంటిన్లను పూర్తిగా నిర్వీర్యం చేశారనే చెప్పాలి. ఈ క్రమంలో ప్రతిపక్ష నేతగా చంద్రబాబునాయుడు అన్నా క్యాంటిన్ల ఏర్పాటుకు పిలుపునివ్వడంతో అనేక చోట్ల తెలుగుదేశం నాయకులు అన్నా క్యాంటిన్లను ఏర్పాటు చేసి ఎన్నో ఒడిదుడుకులను అధిగమించి కొనసాగించారు. ఈ క్రమంలో తెనాలి నియోజకవర్గంలో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ సారధ్యంలో పట్టణంలోని



మార్కెట్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన అన్నా క్యాంటిన్‌కు అధికార పక్ష నాయకులు అనేక అడ్డంకులు సృష్టించినా పోలీస్ ఫోర్సు ఉపయోగించి క్యాంటిన్ సేవలను నిలుపుదల చేసిన అనేక ఆటు పోట్లను అధిగమిస్తూ అన్నా క్యాంటిన్లు తెనాలిలో రెండు కొనసాగిస్తున్నారు. కాగా బుధవారం గేటీ టాకీస్ సెంటర్‌లోని అన్నా క్యాంటిన్‌లో ఆలపాటి రాజేశ్వర్‌ను స్మరించుకుంటూ కుటుంబ సభ్యులు అంచే సులీల, ఆలపాటి శ్రీనివాస్, కంచర్ల మానసలు 328వ రోజుగా అన్నదాన సేవలను నిర్వహించారు. ఇదే క్రమంలో శివాజీచౌక్‌లోని అన్నా క్యాంటిన్ 2లో గోగినేని నాగేశ్వరరావు డాక్టర్ గోగినేని సుజనల జన్మదినోత్సవాలను పురస్కరించుకుని 311వ రోజుగా అన్నదాన సేవలను కొనసాగించారు. ఆకలి వేళ అన్నార్తుల ఆకలి తీర్చడంలో తెనాలి పట్టణంలో అన్నా క్యాంటిన్ సేవలు పేద వర్గాలకు ఎంతో ప్రయోజనకరంగా ఉన్నాయనే చెప్పాలి. శివాజీచౌక్‌లోని అన్నా క్యాంటిన్ సేవలను మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ మాదల కోటేశ్వరారవు వెనిగళ్ళ శివప్రసాద్, గుమ్మడి ప్రసాద్, అక్కిశెట్టి వెంకట్రావు, తదితరులు పర్యవేక్షించారు.

# ఇంజనీరింగ్ అధికారులతో కమీషనర్ సమీక్ష

**గుంటూరు నగర పాలక సంస్థ, జూలై 5, ప్రభాతవార్త :** సాలిడ్ వెస్ట్ మేనేజ్‌మెంట్ లోభాగంగా నగరంలో చేపట్టిన గారే బ్‌జ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్లు (జిటిఎస్),ఈ-ఆటోల చార్జింగ్ పాయింట్స్ ఏర్పాటు పనులను వేగంగా చేపట్టాలని నగర కమీషనర్ కీర్తి చేకూరి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.బుధవారం కమీషనర్ క్యాంపు కార్యాలయంలో నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.నగరంలో సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా నగరంలో గుర్తించిన ప్రాంతాల్లో జిటిఎస్ నిర్మాణ పనులను ఈఈలు భాద్యత తీసుకొని వేగంగా చేపట్టాలని ఆదేశించారు.ప్రతి ఆటోకు జిపిఎస్ ఏర్పాటుచేసి,ప్రతిరోజు ఆటోల ట్రిప్పుల వివరాల నివేదిక ఇవ్వాలన్నారు.పాఠశాలల్లో చేపట్టిన నాడు-నేడు పనుల పురోగతిపై ఈఈ లవారిగా వివరాలు అడిగి తెలుసుకొని ప్రస్తుతం తరగతులు జరుగుతున్నందున విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా ప్రధానోపాధ్యాయులతో సమన్వయం చేసుకోవాలన్నారు.ఐలాండ్స్ పనులకు టెండర్ పొంది నిర్ధేశిత గడువులోగా పనులు పూర్తిచేయని కాంట్రాక్టర్‌లతో ఈఈలు మాట్లాడి పనుల వేగవంతం చేయాలని,స్పందించిన వారి పై చర్యలకు సిఫార్స్ చేయాలన్నారు.రోడ్ల విస్తరణ జరుగుతున్న ప్రాంతాల్లో పట్టణ ప్రణాళిక అధికారులతో సమన్వయం చేసుకుంటూ డ్రైన్లు,రోడ్ల నిర్మాణలు వేగంగా జరిగేలా చూడాలన్నారు.ఏఈలు తమ పరిధిలో ఎక్కడా త్రాగునీటి సమస్యలు రాకుండా పర్యవేక్షణ చేయాలని,సచివాలయాల వారీగా ఎమినిటి కార్యదర్శులు పైప్‌లైన్ లీకులు,కలుషిత నీటి సరఫరా పై నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు.సమావేశంలో ఎస్ఈ భాస్కర్,ఈఈలు సుందర్రామిరెడ్డి,శాంతిరాజు,కొండారెడ్డి,కోటేశ్వరరావు,శ్రీనివాసరావు,సాలిడ్ వెస్ట్ మేనేజ్‌మెంట్ స్పెషలిస్టు అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

# పారదర్శక పాలనకు ప్రజా మద్దతు

: ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

**క్రోసూరు, జూలై 5 ప్రభాతవార్త :** అవినీతిలేని పారదర్శక పాలనకు ప్రజల మద్దతు ఉంటుందని అది ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తోనే సాధ్యమవుతుందని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. క్రోసూరు మండలం పీసపాడు సచివాలయ పరిధిలోని పారుపల్లి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో



పాల్గొన్నారు. ప్రతి ఇంటికి వెళ్ళి తమ ప్రభుత్వ హయాంలో మూడేళ్ళలో అందిన సంక్షేమం, చేసిన అభివృద్ధి గురించి వివరించారు. సంక్షేమ వివరాలతో కూడిన కరపత్రాలు అందించారు. గ్రామంలో ఏవైనా సమస్యలున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. స్థానికులు సూచించిన సమస్యలను అక్కడికక్కడే అధికారులతో చర్చించి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకరరావు మాట్లాడుతూ పీసపాడు సచివాలయ పరిధిలో రూ.11.30 కోట్లతో సంక్షేమ పథకాలు అందించామన్నారు. చిన్న గ్రామమైనా పారుపల్లిలో అభివృద్ధిలో పెద్దగా నిలిచిందన్నారు. రూ.1.19 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పాలన అందిస్తున్న సిఎం జగన్ మోహన్‌రెడ్డికి ప్రజలు అండగా నిలిచి ఆశీర్వదించాలని కోరారు.

రేపు పీసపాడులో గడపగడపకు మన ప్రభుత్వం...

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా రేపు క్రోసూరు మండలం పీసపాడు గ్రామంలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పర్యటించనున్నారు. రేపు సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ఎమ్మెల్యే శంకరరావు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొననున్నారు. సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, సంబంధిత అధికారులు, వైకాపా ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొనాలని కోరారు.

# టిడిపిలో చేరిన న్యాయవాది బత్తుల ఆదినారాయణ

**సత్తెనపల్లి, జూలై 5 ప్రభాతవార్త :** పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది, కాపు సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు బత్తుల ఆదినారాయణ బుధవారం టిడిపిలో చేరారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కన్నా లక్ష్మీనారాయణ ఆయనకు పార్టీ కండువాను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తనకు ఆదినారాయణకు 30 ఏళ్ల అనుబంధం ఉందన్నారు. పట్టణంలో పార్టీ అభివృద్ధికి ఆదినారాయణ



సహకారం ఎంతో అవసరమన్నారు. పార్టీలో చేరిన సీనియర్ న్యాయవాది బత్తుల ఆదినారాయణ మాట్లాడుతూ రాష్ట్రమంత్రి అంబటి రాంబాబు న్యాయవాదులకు ఇచ్చే ఏపిపి వంటి పదవుల్లో అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అదే విధంగా డబ్బులు లేనిదే పదవులతో పాటు ఏ పని కూడా చేయడం లేదని ఆయన తీవ్రంగా విమర్శించారు. తాను వైకాపా న్యాయవాదిగా ఉంటూ అనేక ప్రజా సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్ళినప్పటికీ పరిష్కారం చేయకుండా అవమానకరంగా మాట్లాడతారన్నారు. అంబటి రాంబాబు వ్యవహార శైలి నచ్చకనే తాను వైకాపాకు రాజీనామా చేసి కన్నా ఆధ్వర్యంలో టిడిపిలో చేరుతున్నట్లు తెలియజేశారు. పట్టణంలో పార్టీ బలోపేతానికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు.

# వృద్ధ వితంతు మహిళకు పింఛన్ పునరుద్ధరించండి

**పెదకూరపాడు, జూలై 5 ప్రభాతవార్త :** మండల పరిధిలోని 75 తాళ్ళూరు గ్రామానికి చెందిన మన్నెం అచ్చమ్మ అనే వృద్ధ వితంతువుకు పింఛన్ నిలుపుదల చేశారని మండల టిడిపి అధ్యక్షులు అత్తిమళ్ళ రమేష్ తెలిపారు. రాజకీయాలకు అతీతంగా సంక్షేమం అందిస్తానన్న ప్రభుత్వం అందుకు విరుద్ధంగా స్థానిక నాయకుల కనుసన్నల్లో అమాయకుడు మగ్గిపోతున్నారని రమేష్ ఆరోపించారు. వృద్ధ మహిళకు పింఛన్ ఇవ్వని కారణంగా మాజీ ఎమ్మెల్యే సూచన మేరకు జూలై నెల 3 వేలను మండల పార్టీ అందించింది.



# నేడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు షెడ్యూల్

**క్రోసూరు, జూలై 5 ప్రభాతవార్త :** గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు గురువారం పాల్గొంటారు. సాయంత్రం 4 గంటలకు క్రోసూరు మండలం దొడ్లేరు-1 సచివాలయ పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొంటారు. అలాగే 7వతేదీన దొడ్లేరు-1 సచివాలయ పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొంటారని ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు తెలియజేశాయి.

# ధూళిపాళ్ళలో తల్లి, కూతురు దారుణ హత్య

**సత్తెనపల్లి, జూలై 5 ప్రభాతవార్త :** కుటుంబ కలహాల నేపథ్యంలో మండలంలోని ధూళిపాళ్ళ గ్రామంలో షేక్.రహీమూన్ (65), ఆమె కుమార్తె మౌలాబి (36) దారుణ హత్యకు గురయ్యారు. సత్తెనపల్లి డిఎస్పీ ఆదినారాయణ కథనం ప్రకారం సంఘటనకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ధూళిపాళ్ళ గ్రామానికి చెందిన షేక్.రహీమూన్, అమె సమీప బంధువు షేక్.ఖాశింలకు గత కొద్దికాలం నుండి కుటుంబ కలహాలతో పాటు ఆస్తి వివాదాలు ఉన్నాయి. రహీమూన్‌కు సుమారు రెండు ఎకరాల వ్యవసాయ భూమి ఉండటంతో ఆమెను, ఆమె కుమార్తెను చంపితే తమకు వస్తుందని భావించి ఆమె సమీప బంధువు షేక్.ఖాశిం, మరికొందరు కలిసి మారణాయుధాలతో దాడి చేసి హత్య చేశారు. ఈ సంఘటనలో రహీమూన్ అక్కడికక్కడే మృతిచెందింది. మౌలాబి సత్తెనపల్లి ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతిచెందింది. మండలంలో గతంలో ఫ్యాక్షన్ గ్రామమైన ధూళిపాళ్ళ గ్రామంలో మంగళవారం సాయంత్రం జంట హత్యలు జరిగాయనే వార్త సత్తెనపల్లి పట్టణంతో పాటు పలు గ్రామాల్లో సంచలనం రేకెత్తించింది. విషయం తెలుసుకున్న డిఎస్పీ ఆదినారాయణ, రూరల్ సి.ఐ. శ్రీనివాసరావు, ఎస్.ఐ.బాలకృష్ణలు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం సత్తెనపల్లి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ మేరకు డిఎస్పీ ఆదినారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అధిక ధరల్ని నియంత్రించాలి

**అమరావతి, జూలై 5 ప్రభాతవార్త :** మండల పరిధిలోని లింగాపురంలో పల్నాడు జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గంటా గోపి ఆధ్వర్యంలో అధిక ధరల్ని తగ్గించాలంటూ ప్రభుతాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో యువనేత గోపి మాట్లాడుతూ ఎంఆర్‌పి కి మించి మిర్చి విత్తనాలను వ్యాపారస్తులు అమ్ముతున్నారని,



కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్ మార్కెట్ ద్వారా సొమ్ము చేసుకుంటున్నారని దీనిపై వెంటనే అధికారులు స్పందించి ఆయా దుకాణాలపై చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే నకిలీ విత్తనాలను అరికట్టాలన్నారు. ప్రభుత్వం ఆర్‌బికె సెంటర్ల ద్వారా రైతులకు తక్కువ ధరకే నాణ్యమైన విత్తనాలు అంటూ ఊకదంపుడు ఉపన్యాసాలు తప్ప ఆచరణలో శూన్యం అని విమర్శించారు. తక్షణమే అధికారులు స్పందించి ఈ దోపిడి ఆపకపోతే యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు ముప్పేర ఉదయ్‌శంకర్, సురేంద్ర పాల్గొన్నారు.

# 90ఏళ్ళ మహిళలకు చర్మక్యాన్సర్ చికిత్స

**గుంటూరు విద్య, జూలై 5, ప్రభాతవార్త :** చర్మ క్యాన్సర్ బారిన పడిన 90ఏళ్ళ మహిళ మోహంలోని కొంతభాగాన్ని అమెరికన్ అంకాలజీ ఇనిస్టిట్యూట్ విజయవంతంగా పునరుద్దరించారు.ఆమె చికిత్స ప్రక్రియను వివరిస్తూ,అమెరికన్ ఆంకాలజీ ఇనిస్టిట్యూట్ విజయవాడ,మంగళగిరి రేడియేషన్ ఆంకాలజిస్టు డాక్టర్ మణికుమార్ ఎస్ మాట్లాడుతూ ఈ కేసులో కణితికి చికిత్స చేయడానికి క్యాన్సర్ ఉన్న ప్రాంతానికి రేడియేషన్ థెరఫీ ఇవ్వబడింది.ఈ చికిత్స దాదాపు రెండు వారాల పాటు కొనసాగింది.ఈ కోర్సు కాలంలో రోగి ప్రతిరోజు ఇంటికి తిరిగి వెళ్ళిపోయేవారు.చికిత్స పూర్తయిన నాలుగు వారాల తర్వాత,పుండు గణనీయంగా తగ్గటం కనిపించింది.ఆ తర్వాత చేసిన పరీక్షల్లో ఈ కణితి తాలూకా లక్షణాలు లేవని గుర్తించారని పేర్కొన్నారు.

# వైకాపాలో ప్రతి ఒక్కరికీ సముచితస్థానం

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పీఆర్కే



**కారంపూడి, జూలై 5 ప్రభాతవార్త:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని మిర్యాలకు చెందిన టీడీపీ కార్యకర్తలు పార్టీని వీడి ఎమ్మెల్యే పీఆర్కే సమక్షంలో వైసీపీలో చేరారు. గ్రామానికి చెందిన గంజర్ల హనుమంతురావు, మోరబోయిన కొండలు, గంగయ్య, పుల్లయ్య, గణేష్‌లకు పార్టీ కండువాను కప్పి ఆహ్వానించారు. పార్టీలకు అతీతంగా నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బత్తుల ఏడుకొండలు, ఉప సర్పంచ్ దారెడ్డి ప్రభాకరరెడ్డి, మేకల కోటిరెడ్డి, ఆరికట్ల లింగారెడ్డి, దారెడ్డి చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూర్చడమే తమ లక్ష్యం

తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్



**కారంపూడి, జూలై 5 ప్రభాతవార్త:** జగనన్న ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూర్చడమే తమ లక్ష్యమని తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధవారం మండలంలోని చిన కొదమగుండ్ల గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించాలనే ఉద్ధేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందన్నారు. ఏ చిన్న సమస్య ఉన్నా దాన్ని పరిష్కరించాలన్న చిత్తశుద్ధితోనే కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. గ్రామం నుంచి 156 అర్జీలు అందాయి. ఆదాయం కోసం 48, కుల ధృవీకరణకు 63, ఆధార్‌కు ఫోన్ నంబరు లింక్‌కు 12, రేషన్ కార్డుకు 12 అర్జీలు అందాయి. తదితర సమస్యల కోసం మరికొన్ని అర్జీలు అందగా అధికారులు వాటిని అక్కడికక్కడే పరిష్కరించి పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి శ్రీనివాసరెడ్డి, ఈవోపీఆర్డీ సత్యప్రసాద్, డిప్యూటి తహసీల్దార్ కీర్తి సుధాస్రవంతి, పంచాయతీ కార్యదర్శి హైమావతి, వీఆర్వో శివరామకృష్ణ, సచివాలయాల కన్వీనర్ అల్లు వెంకటేశ్వరరెడ్డి, కోటిరెడ్డి పాల్గొన్నారు.

# పిచ్చికుక్క స్వైర విహారం

23 మందికి గాయాలు

**మాచర్ల క్రైం, జూలై 5 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలో బుధవారం పిచ్చికుక్క స్వైర విహారం చేసింది. బజార్ల వెంట తిరుగుతూ కనిపించిన వారిని కరిచింది. దీని దాడిలో 23 మంది దాకా గాయాలపాలయ్యారు. వీరిని మాచర్ల పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వైద్యులు చికిత్స నందిస్తున్నారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ ఛైర్మన్ తురకా కిషోర్, కమిషనర్ రమణబాబులు ప్రభుత్వ వైద్యశాలకు చేరుకొని గాయాలపాలైన వారిని పరామర్శించారు. పిచ్చికుక్క ఆచూకీ కోసం మున్సిపల్ సిబ్బంది వెతుకులాట ప్రారంభించారు.

# ధర్మవరంలో త్రాగునీటి బోరు ప్రారంభం

**దుర్గి, జులై 5, ప్రభాతవార్త :** ధర్మవరంలో నూతనంగా ఏర్పాటు చేసిన త్రాగునీటి బోరును వైయస్ఆర్‌సిపి రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి, పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాల వైసిపి యువజన విభాగం జోనల్ ఇన్‌చార్జి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి బుధవారం ప్రారంభించారు. రజక వీధిలో సుమారు రూ.3లక్షలతో ఏర్పాటు చేసిన బోరు మోటారును స్థానిక నాయకులతో కలసి ఆయన ప్రారంభించారు. గ్రామానికివచ్చిన వెంకట్రామిరెడ్డిని ఘనంగా స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు.

**పారిశుద్ధ్య పనులు :** ధర్మవరంలో గ్రామ సర్పంచ్ గంగారపు లక్ష్మీవెంకటరెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. రహదారులకిరువైపులున్న సైడుకాలువల్లో పూడికతీత పనులు నిర్వహించి విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు ఛైర్మన్ వెలిదండి గోపాల్, వైసిపి నాయకులు ఎగటీల బుచ్చిబాబు, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, జానకి రాము, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కన్నెగంటి పోరాట చరిత్రపై సమగ్ర పరిశోధన జరగాలి



**దుర్గి, జులై 5, ప్రభాతవార్త :** పుల్లరి వ్యతిరేక ఉద్యమనేత, స్వాతంత్ర్య సమరయోధుడు కన్నెగంటిహనుమంతు పోరాట చరిత్రపై సమగ్ర పరిశోధన జరగాలని నాగార్జునసాగర్ బుద్ధవనం ప్రత్యేకాధికారి మల్లేపల్లి లక్ష్మయ్య, చరిత్రకారుడు ప్లీచ్ ఇండియా ఫౌండేషన్ సిఈఒ డాక్టర్ ఈమని శివనాగిరెడ్డిలు అన్నారు. బుధవారం వారు కోలగొట్ల సమీపంలోని కన్నెగ ంటి హనుమంతు సమాధిని సందర్శించారు. హనుమంతు వంశీకులతో హనుమంతు చరిత్ర వివరాలను అడిగి తెలుసుకున్నారు. హనుమంతుకు నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కన్నెగంటి హనుమంతు ఆయన సహచరుల పోరాట చరిత్రపై సమగ్ర పరిశోధనలు జరగాలన్నారు. ప్రాణానికి సైతం లెక్కచేయకుండా బ్రిటీష్‌వారిని ఎదురించిన త్యాగమూర్తి హనుమంతు జీవిత చరిత్రను పాఠ్యాంశంలో చేర్చాలని కోరారు. కార్యక్రమంలో హనుమంతు వంశీకులు కన్నెగంటి కృష్ణ, హనుమంతు, రోశయ్య, మోటుపల్లి హెరిటేజ్ సొసైటీ కార్యదర్శి దశరథ రామిరెడ్డి, దుర్గి నాగార్జున శిల్పకళాకేంద్రం నిర్వాహకులు చెన్నుపాటి శ్రీనివాసాచారి తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో జగనన్న సురక్షా




**దుర్గి, జులై 5, ప్రభాతవార్త :** ఆత్మకూరులో బుధవారం జగనన్న సురక్షా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అర్హులైవుండి అవసరమున్న ప్రతి ఒక్కరికి వివిధ రకాల ధృవపత్రాలను అందచేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జెడ్పిటిసి సభ్యులు శెట్టిపల్లి యలమంద మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న సురక్షా కార్యక్రమం ఎంతో ఉపయోగకరమైందన్నారు. అర్హులైవుండి ధృవ పత్రాలు లేక సంక్షేమ పథకాలు అందనివారు ఈ కార్యక్రమంలో ధృవపత్రాలు అందుకొని సంక్షేమ పథకాలను పొందాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ సమతావాణి, తహశీల్దారు రమేష్‌కుమార్, గ్రామ సర్పంచ్ నాగెండ్ల అనురాధ, ఎంపిటిసి సభ్యులు ఎలకపాటి నాగేశ్వరరావు, బొబ్బె సీతారామిరెడ్డి, దుర్గి సర్పంచ్ రాయపాటి మాణిక్యం, విఆర్వో కోటేశ్వరరావు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# అన్నక్యాంటిన్ ద్వారా 825మందికి అన్నదానం



**చిలకలూరిపేట, జులై5, ప్రభాతవార్త:** పట్టణంలో గడియారస్థంభం, ఎన్ఆర్‌టి సెంటర్‌లో ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న మోబైల్ క్యాంటిన్ల ద్వారా మంచి రుచికరమైన భోజనాలను బుధవారం పట్టణంలోని పేదలకు, అనాధలకు, కార్మికులకు 825మందికి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ అన్న క్యాంటిన్ ద్వారా పేదలకు అందిస్తున్న భోజన కార్యక్రమం నేటికి 36వ రోజుకు చేరిందని, పట్టణంలో ప్రజలనుంచి విశేషమైన స్పందన ప్రత్తిపాటి ఫౌండేషన్‌కు లభించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమలశెట్టి శ్రీనివాసరావు, అద్దంకి ఉదయశంకరసింగ్, మిద్దెల పూర్ణాసింగ్, భవానిసింగ్, పూర్ణాసింగ్, 36వవార్డు కౌన్సిలర్ రాయని హరిత, రాయని శ్రీనివాసరావు, హరిబాబు, జవ్వాజి బుచ్చిబాబు తదితర టిడిపి నాయకులు పాల్గొని స్వచ్ఛందంగా సేవలు అందించారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# ఎరువుల వ్యాపారులతో జిల్లా స్థాయి సమావేశం



**నరసరావుపేట, జూలై 5 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా స్థాయి సమావేశాన్ని కలెక్టర్ ఎల్.శివశంకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, ఎమ్మెల్యే నంబూరు శంకర రావు, జేసి శ్యామ్‌ప్రసాద్, ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి, జిల్లా స్థాయి అధికారులు, ఎరువులు, విత్తనాల డీలర్లు, స్టేట్ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నాగిరెడ్డి, జాయింట్ కలెక్టర్ కృపదాసు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించాలన్నారు. వ్యవసాయానికి సంబంధించి విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు సక్రమంగా ఉండే విధంగా చూసుకోవాలన్నారు. సమయానికి అందించాలన్నారు. వ్యాపారులు రైతులను మోసం చేసే కఠినచర్యలు తీసుకుంటామన్నారు. రైతుల పక్షాన నిలిచి వారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ఒకరిద్దరి వలన రైతులు నష్టపోయే పరిస్థితి తీసుకురావద్దన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతులను అందరూ కాపాడుకోవాలన్నారు. ప్రభుత్వం, పోలీస్, విజిలెన్స్ అధికారులు రైతుల వెంట ఉంటామన్నారు. జిల్లాలో ఖరీఫ్ సాగుకు సంబంధించి రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచాలని వారు సూచించారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విజిలెన్స్ ఎస్పీ ఈశ్వరరావు, మురళి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎన్ఈసిలో జిల్లా స్థాయి యువ ఉత్సవ్ 2023



**నరసరావుపేట, జూలై 5 ప్రభాతవార్త :** నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం జిల్లాస్థాయి యువ ఉత్సవ్ -2023 వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ఛైర్మన్ ఎం.వి.కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథులుగా కలెక్టర్ ఎల్.శివశంకర్, ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల చదువుకు ఆటంకం కలగకూడదని ప్రభుత్వం పెద్ద ఎత్తున చేయూతను ఇస్తుందన్నారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేందుకు విద్యార్థులు కృషి చేయాలన్నారు. కళాశాల జీవితం విలువైందని తెలిపారు. అదే విధంగా సమయం అమూల్యమైందని, దానిని వినియోగించుకోవడంలో ఎటువంటి పొరపాట్లు చేయవద్దన్నారు. యువత క్రమశిక్షణతో ఉండి శ్రమ పడితేనే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చన్నారు. తల్లిదండ్రులను ఆశయాలను నెరవేర్చే బాధ్యత విద్యార్థులదేనని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ మార్గంలో పయనించాలన్నారు. స్వామి వివేకానంద బోధించిన ఆదర్శాలను పాటించాలన్నారు. భారత రాజ్యాంగం అందించిన విధులను అర్థం చేసుకొని పాటించాలన్నారు. జీవితంలోనూ ఎప్పటికప్పుడు ఎవరైతే నిత్య విద్యార్థిగా ఉంటారో వారే ఉన్నత స్థానాలను అలంకరించగల్గుతారని, వాటిని నిలబెట్టుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ఛైర్మన్ మిట్టపల్లి చక్రవర్తి, పూడా ఛైర్మన్ మిట్టపల్లి రమేష్, నెహ్రూ యువకేంద్రం ప్రతినిధులు అన్సారీ, కళాశాల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

# ఇంటి వద్దకే ప్రభుత్వ సేవలు

: ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి



**నరసరావుపేట, జూలై 5 ప్రభాతవార్త :** ఇంటి వద్దకే ప్రభుత్వ సేవలను సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం అందిస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. వాలంటీర్, సచివాలయ వ్యవస్థల ద్వారా అద్భుతమైనటువంటి సేవలను ప్రజలు అందుకుంటున్నారని తెలిపారు. బుధవారం స్థానిక 11, 3 వార్డులలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. కమిషనర్ రామ్మోహన్, ఎంఈ శ్రీనివాసరావు, స్థానిక వార్డు ఇన్‌చార్జిలు, సచివాలయ సిబ్బంది, పార్టీ నాయకులు ఈ కార్యక్రమాలలో పాల్గొన్నారు. దరఖాస్తుదారులకు సర్టిఫికెట్లను ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి అందజేశారు. అనంతరం వారిని ఉద్దేశించి మాట్లాడారు. ప్రజలకు ఎటువంటి కష్టం రాకుండా సిఎం జగన్ ఇంటికి పెద్ద కుమారునిగా అన్ని బాధ్యతలను నెరవేరుస్తున్నారని తెలిపారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో దేశంలోని ఏ రాష్ట్రంలో జరగనటువంటి కార్యక్రమం అన్నారు. నూటికి 99 శాతం హామీలను అమలు చేసి చూపిన గొప్ప ప్రభుత్వం సిఎం జగన్‌దని తెలిపారు. పొరపాటున ఏవైనా సాంకేతిక కారణాలతో పథకాలు రాకుంటే వాటిని కూడా సరిదిద్ది ఆయా పథకాలను వారికి అందించేందుకు సురక్ష కార్యక్రమానికి రూపకల్పన చేయడం జరిగిందన్నారు. సచివాలయ పరిధిలో గత 15 రోజులకు పైగా వాలంటీర్లు, గృహసారథులు ఇంటింటికి వెళ్ళి సమస్యలను తెలుసుకోవడం జరిగిందన్నారు. వాటి ద్వారా వచ్చిన ఫీడ్‌బ్యాక్‌తో 11 రకాల ధృవీకరణ పత్రాలను అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితిని పూర్తిగా సిఎం జగన్ మార్చివేశారన్నారు. ఒక్క రూపాయి కూడా ఎవరికీ చెల్లించకుండా నేరుగా సంక్షేమ పథకాలను పొందవచ్చని, సర్టిఫికెట్లను అందుకోవచ్చన్నారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఈ కార్యక్రమం మరికొంత కాలం కొనసాగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు.

# ఇస్సపాలెం అమ్మవారికి ప్రత్యేక పూజలు



**నరసరావుపేట, జూలై 5 ప్రభాతవార్త :** మండలంలోని ఇస్సపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలను నిర్వహించారు. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, జిల్లా రెవిన్యూ అధికారి, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కుటుంబసభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆషాడమాసంలో శ్రీ మహంకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించడం సాంప్రదాయంగా వస్తుందన్నారు. అదే విధంగా అమ్మవారికి సారె సమర్పించడం జరిగిందన్నారు. జిల్లా ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. సారె సమర్పించడం ఎంతో సంతోషంగా ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుస్మిత, లక్ష్మి, భాగ్యలక్ష్మి, సుభాషిణి తదితరులు పాల్గొన్నారు. వారికి ఆలయ ఈఓ టి.సుధాకరరెడ్డి, అర్చకులు స్వాగతం పలికారు.

# కొనసాగుతున్న క్రికెట్ పోటీలు

**నరసరావుపేట, జూలై 5 ప్రభాతవార్త :** ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఏసిఏ ఎస్‌కెఆర్‌బిఆర్ క్రికెట్ గ్రౌండ్ నందు 19 సంవత్సరాలలోపు బాలుర అంతర్ జిల్లాల టెస్ట్ క్రికెట్ పోటీలు బుధవారం కొనసాగాయి. వివరాలను గ్రౌండ్ ఇన్‌చార్జి ఎన్.సీతాపతిరావు, ఏపి క్రికెట్ కౌన్సిల్ అపెక్స్ సభ్యులు కె.వి.పురుషోత్తమరావులు తెలియజేశారు. ఓవర్‌నైట్ స్కోరు 140 పరుగులతో బ్యాటింగ్ ప్రారంభించిన పశ్చిమ గోదావరి జిల్లా జట్టు 164 పరుగులకు ఆలౌట్ అయ్యింది. కృష్ణా జిల్లా జట్టులోని యశ్వంత్ 5 వికెట్లు సాధించారు. అనంతరం బ్యాటింగ్ చేసిన కృష్ణా జిల్లా జట్టు ఆట ముగిసే సమయానికి ఆరు వికెట్లకు 236 పరుగులు సాధించింది. ఆ జట్టులోని వరుణ్‌సాత్విక్ 95 పరుగులు, నిశ్చయ్ 72 పరుగులు చేశారు. ఆట ముగిసే సమయానికి నిఖిల్ 13 పరుగులు, యోచన్ రెండు పరుగులతో క్రీజులో ఉన్నారు.

# వైకాపాలోకి పలువురు చేరిక





**వినుకొండ, జులై5, ప్రభాతవార్త:** బొల్లాపల్లి మండలం గండిగనుమలతండా గ్రామానికి చెందిన 10 కుటుంబాలు తెదేపా నుంచి వైకాపాలో చేరారు. పట్టణంలోని వైకాపా కార్యాలయంలో పార్టీలో చేరిన వారికి వైకాపా కండువాలు వేసి ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మానాయుడు సాధరంగా ఆహ్వానించారు. సముచిత స్థానం కల్పించి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. పార్టీ కార్యక్రమంల్లో చురుగ్గా పాల్గొని విజయానికి దోహదపడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**వినుకొండ....**

మండలంలోని వితంరాజు పల్లి గ్రామంలో గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం రెండవ రోజు జరిగింది. ఎమ్మెల్యే బొల్లా, మాజీ ఎమ్మెల్యే మక్కెనలు గ్రామంలోని ప్రతి ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ప్రభుత్వం వైకాపా అని చెప్పారు. ప్రజలకు వైకాపా అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**బొల్లాపల్లి......** అసిస్ట్ సంస్థ ఆధ్వర్యంలో మండలకేంద్రమైన బొల్లాపల్లి నందు బాలికలకు సైకిళ్ళు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బొల్లా, మాజీ ఎమ్మెల్యే మక్కెనలు పాల్గొన్నారు. బాలికలకు విద్య, ఉద్యోగ తదితర రంగాల్లో చురుగ్గా రాణిస్తున్నారని అటువంటి వారిని ఆదర్శంగా తీసుకొని ఉన్నత చదువులు అభ్యసించాలని వారు ఆకాంక్షించారు.

# జగన్ అధికారం కోసం దళితులను ఓటుబ్యాంకుగా వాడుకున్నారు



**వినుకొండ, జులై5, ప్రభాతవార్త:** పట్టణంలోని తెదేపా కార్యాలయంలో దళిత నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తెదేపా రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు దాసరి కోటేశ్వరరావు మాట్లాడుతూ అధికారంలోకి రావడానికి వై.ఎస్ జగన్ దళితులను ఓటు బ్యాంకుగా మాత్రమే చూశారని అధికారంలోకి వచ్చాక దళితులకు ఎటువంటి మేలు చేయలేదని విమర్శించారు. వైకాపా పాలనలో దళితులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. దాడులు, హత్యలు అధికమయ్యాయని ఆరోపించారు. వైకాపా పంచ్ ప్రభాకర్ వ్యవహారశైలి సిగ్గు చేటన్నారు. రానున్న ఎన్నికల్లో వైకాపాకు దళితులు బుద్ధి చెపే ్పందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. సమావేశంలో బాల గురవయ్య, ఈశ్వరయ్య, శాంసన్, నాసరయ్య, ప్రసాద్, మోషే, బ్రహ్మానాయుడు తదితరులు పాల్గొన్నారు.

# రవ్వారంలో జగనన్న సురక్ష కార్యక్రమం



**నూజెండ్ల, జులై5, ప్రభాతవార్త:** మండలంలోని జంగాలపల్లె, పుచ్చనూతల పంచాయితీ పరిధిలో రవ్వారం గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం బుధవారం నిర్వహించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత ్వం సంక్షేమ పథకాలు అందిస్తుందని ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమం అమలు చేస్తుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు ప్రజలకు తెలియజేశారు. కార్యక్రమంలో డిఎల్‌డిప వెంకటరెడ్డి, తహశీల్ధార్ మధుబాబు, ఎంపిడివో వీరభద్రాచారి, సర్పంచ్ శ్రావణి నాగరాజు, మార్కెట్‌యార్డు ఛైర్మన్ బత్తుల చిన్నబ్బాయియాదవ్, ఎంపిపి మేడం జయరామిరెడ్డి, జెడ్పిటిసి జడ్డా సుబ్బులు రామయ్య, మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మన్ గంధం బాలిరెడ్డి, నూజెండ్ల సొసైటీ ఛైర్‌పర్సన్ పిచ్చిరెడ్డి, ఏపీవో నాగేశ్వరరావు మండల పరిధిలోని అన్ని శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పాడైన రోడ్లతో అవస్థలు పడుతుంటే పాలకులకు పట్టదా



**వినుకొండ, జులై5, ప్రభాతవార్త:** గ్రామాల్లో రోడ్లు పాడై అధ్వాన స్థితికి చేరి ప్రయాణాలు చేయలేక ప్రజలు నానా అవస్థలు పడుతుంటే పాలకులకు చీమకుట్టినట్లు కూడా లేదని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు విమర్శించారు. మండల ప రిధిలోని నడిగడ్డ, పానకాలపాలెం, దొండపాడు, భారతాపురం, తిమా ్మపురం తదితర గ్రామాలకు వెళ్లే రోడ్లు అధ్వాన స్థితిని ఎండగడుతూ సీపీఐ ఆధ్వర్యంలో పాదయాత్ర కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలకు సమస్యలను సీపీఐ నేతలకు తెలియజేశారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని దీనిపై ఉద్యమిస్తామని నాయకులు హెచ్చరించారు.

# పోరాడితేనే ఉద్యోగాలు : ఏఐవైఎఫ్

**నకరికల్లు, జూలై 5 ప్రభాతవార్త :** పోరాడితేనే ఉద్యోగాలు లభిస్తాయని ఏఐవైఎఫ్ నాయకులు అన్నారు. స్థానిక కార్యాలయంలో నాయకులు షేక్.సుభాని, ఆనంద్, సాయి, మణి, సురేష్ తదితరులు పాల్గొని మాట్లాడారు. వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయాలన్నారు. పశు సంవర్ధకశాఖ, వార్డు సచివాలయాలు, ఇతర శాఖలలో పోస్టులు భర్తీ చేయాలన్నారు. డిఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వాలన్నారు. యూనివర్శిటీలో టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలన్నారు.

# ఎస్ఎస్ఎన్ కళాశాల ఎన్‌సిసి విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రధానం

**నరసరావుపేట టౌన్, జూలై 5 ప్రభాతవార్త :** ఎస్ఎస్ఎన్ కళాశాలకు చెందిన ఎన్‌సిసి విద్యార్థులకు 2022-23 సంవత్సరానికి సంబంధించి బి సర్టిఫికెట్లను అందజేశారు. వివరాలను ఎన్‌సిసి ఆఫీసర్ మేజర్ బిఎస్ఆర్‌కె రాజు బుధవారం తెలియజేశారు. ప్రిన్సిపాల్ మల్లయ్య, ఆఫీసర్ దుర్వేష్, నారాయణలు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. సర్టిఫికెట్లు విద్యార్థులకు ఎంతో గౌరవమని తెలిపారు. వీటి ద్వారా ఆర్మీ, న్యావీ, బిఎస్ఎఫ్, ఎయిర్‌ఫోర్స్, పోలీస్ డిపార్ట్‌మెంట్‌లలో రిజర్వేషన్లు పొందవచ్చన్నారు. పల్నాడు జిల్లాలో తమ కళాశాలకు చెందిన 51 మందికి పైగా విద్యార్థులకు సర్టిఫికెట్లు రావడం గర్వకారణంగా ఉందని మేజర్ బిఎస్ఆర్‌కె రాజు తెలియజేశారు.

# తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో నిరసన

**రొంపిచర్ల, జూలై 5 ప్రభాతవార్త :** తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని బుధవారం స్థానిక పార్టీ కార్యాలయం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి నాయకత్వం వహించిన టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు మాట్లాడారు. ఎస్.సి. సెల్ నాయకులు అణుచిత వ్యాఖ్యలు చేశారని పంచి ప్రభాకర్ చిత్రపటాన్ని దగ్ధం చేశారు. బలహీన వర్గాలకు ఎప్పుడు అన్యాయం చేస్తుందన్నారు. దేశంలోనే రాష్ట్రం దాడుల విషయంలో ముందంజలో ఉందన్నారు. అదే విధంగా పంచి ప్రభాకర్ క్షమాపణ చెప్పాలన్నారు. ఇటువంటి వారిని ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని ఆరోపించారు. అమెరికాలో ఉన్నప్పటికీ కొంత మందికి సంస్కారం లేదన్నారు. రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారికి కులాలను అంటగట్టడం సరికాదని పేర్కొన్నారు. బలహీన వర్గాల వారిపై అణుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై అనేక కేసులు ఉన్నాయన్నారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరిగితే చూస్తూ ఊరుకోబోమని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్.కుమార్, కొట్టా కిరణ్, కుంపటి రవి, కుమార్, చింతిరాల బాలు, వెంకటేశ్వర్లు, మధు, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.



# పమిడిమర్రు గ్రామం వద్ద ప్రైవేట్ స్కూల్ బస్సు బోల్తా

**నరసరావుపేట, జూలై 5 ప్రభాతవార్త :** మండలంలోని పమిడిమర్రు గ్రామం వద్ద రావిపాడురోడ్డులోని ఓ ప్రైవేట్ స్కూల్ బస్సు ఒకటి బోల్తా పడింది. ఈ సంఘటనలో ఎవరికీ ప్రాణపాయం లేకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఆ మార్గంలోని గ్రామాలలో విద్యార్థులను స్కూల్ బస్సు ప్రతి రోజూ పట్టణంలోని పాఠశాలకు తీసుకు వస్తుంది. ఈ క్రమంలో రోజులాగే బుధవారం పాఠశాల బస్సు విద్యార్థులను తీసుకువచ్చే సమయంలో అదుపుతప్పి పోలాల్లోకి తీసుకెళ్ళింది. అయితే ఈ ప్రమాదంలో ఎవరికీ తీవ్రమైనటువంటి గాయాలు కాకపోవడంతో



విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఊపీరి పీల్చుకున్నారు. గాయపడిన విద్యార్థులను ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్సను చేయించారు. జిల్లా విద్యాశాఖాధికారి శామ్యూల్ ప్రమాద సంఘటనపై స్పందించారు. వైద్యశాలలో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించారు. సంబంధిత పాఠశాలపై చర్యలు తీసుకుంటామని డిఈవో శామ్యూల్ తెలియజేశారు. డ్రైవర్ సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడిపారని విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు ఆరోపించారు.

# ఇల్లు కట్టిస్తామని మోసం చేసిన వాలంటీర్

**అమరావతి, జూలై 5 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని ఎరుకల కాలనీకి చెందిన లబ్దిదారుల నుండి వాలంటీర్ దినేష్ ఇల్లు కట్టిస్తామంటూ ఇంటి పట్టా, బ్యాంక్ బుక్, ఏటిఎం కార్డులు తీసుకున్నారని బేస్మెంట్ లెవల్ కూడా నిర్మించలేదని కాలనీవాసులు ఆరోపించారు. నిర్మాణ నిమిత్తం వచ్చిన ఇనుము, సిమెంట్‌ను కూడా వాలంటీర్ అమ్ముకున్నారని, ఒక్కో లబ్దిదారుని ఎకౌంట్‌లో నుండి రూ.70 వేలు తీసుకున్నారంటూ లబ్దిదారులు పోలీసులను ఆశ్రయించారు. గతంలో



వాలంటీర్ ఎకౌంట్ నిమిత్తం రూ.1000లు తీసుకున్నారని, అలాగే గృహ నిర్మాణ నిమిత్తం కొంత మొత్తంలో డబ్బులు తీసుకొని అడిగితే తమపై రుబాబు చేశాడని వారు తెలిపారు. వాలంటీర్ కింద 33 మంది లబ్దిదారులు మోసపోయారని తెలుసుకొని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు ఇచ్చామని వారు తెలిపారు. ఈ విషయమై సి.ఐ. బ్రహ్మం విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. బాధితులకు తప్పక న్యాయం చేస్తామన్నారు. ఒక వాలంటరీ వ్యవస్థలో ప్రభుత్వానికి ప్రజలకి రాయభారిగా ఉండాలి కాని తమను నమ్మిన ప్రజలను నట్టేట ముంచే విధంగా చేసి నిరుపేదలను మోసం చేసి దగాకి పాల్పడ్డాడని అలాంటి వాళ్ళంటేనే శిక్షించాలని కాలనీవాసులు కోరారు.

# బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించిన గ్రామస్తులు

**పెదకూరపాడు, జూలై 5 ప్రభాతవార్త :** మండల పరిధిలోని 75 తాళ్ళూరు జెడ్పీ హైస్కూల్లో గత ఎనిమిది నుంచి పది సంవత్సరాలు పని చేసిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు బదిలీపై వెళ్ళారు. గ్రామస్తులు బుధవారం ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏఎంసి ఛైర్మన్ ఈదా



సామిరెడ్డి మాట్లాడుతూ ఎందరో విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి ప్రయోజకులను చేసిన గురువులను సత్కరించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రధానోపాధ్యాయులుగా పని చేసిన శాంతా భూలక్ష్మి 10వ తరగతి విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించడంలో ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీనివాసరెడ్డి, అభివృద్ధి కమిటీ ఛైర్మన్ శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ పరిశుద్ధకుమారి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పీసపాడులో ఉత్సాహంగా గడపగడపకు మన ప్రభుత్వం

**- సంక్షేమ పథకాల అమలు తీరు తెలుసుకున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు**

**క్రోసూరు, జూలై 5 ప్రభాతవార్త :** మండలంలోని పీసపాడులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్ళిన ఎమ్మెల్యే నంబూరు శంకరరావు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల అమలు తీరును ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అమలవుతున్నాయా ? వాలంటీర్ల సేవలు ఎలా ఉన్నాయి ? అంటూ స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ లబ్ధి, సంక్షేమ ఫలాలను వివరిస్తూ [illegible]



అందజేశారు. పీసపాడు సచివాలయ పరిధిలో జరిగిన అభివృద్ధి, శాశ్వత వనరుల కల్పన, నిధుల వినియోగం వివరాలు ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ పీసపాడులో రూ.11.30 కోట్లతో సంక్షేమ పథకాలు అందించామన్నారు. రూ.4.86 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. గత ప్రభుత్వాలు మాటలతో కాలం వెళ్ళబుచ్చితే సిఎం జగన్ ప్రతి ఇంటికి పారదర్శకంగా సంక్షేమ ఫలాలు అందిస్తున్నారన్నారు. సిఎం జగన్ పాలనలో ప్రతి ఇంట్లో సంక్షేమ వెలుగులు కనిపిస్తున్నాయన్నారు. ఏ ఇంటికి వెళ్ళినా సంక్షేమ పథకాల అమలుపై అన్ని వర్గాల ప్రజల నుంచి సంతృప్తి వ్యక్తమవుతోందన్నారు. రాబోయే రోజుల్లో ఇదే అభిమానాన్ని చూపించి సిఎం జగన్ మోహన్‌రెడ్డికి, తనకు ప్రజలు అండగా ఉండి ఆశీర్వదించాలని కోరారు.

# రైతులతో సమావేశమైన పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్

**సత్తెనపల్లి, జూలై 5 ప్రభాతవార్త :** పేరేచర్ల నుండి కొండమోడు వరకు ప్రభుత్వం రోడ్డు విస్తరణ పనులను చేపడుతున్న నేపథ్యంలో రైతులు భూములు భూ సేకరణ చేసే నిమిత్తం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ మంగళవారం రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా



వడ్డవల్లి, నందిగామ, కంటెపూడి గ్రామాల రైతులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల వద్ద నుండి ఏ మేరకు భూమిని సేకరిస్తున్నారో తదితర వివరాలను ఆయనకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రాజకుమారి, తహశీల్దార్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా సన్నాహక సభకు తరలిరండి

**పెదకూరపాడు, జూలై 5 ప్రభాతవార్త :** ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ లక్ష్యసాధనకు త్వరలో జరగనున్న ఛలో హైదరాబాదు విజయవంతం చేసేందుకు ఈ నెల 8వతేదీన నరసరావుపేటలో పల్నాడు జిల్లా సన్నాహక సభకు తరలిరావాలని ఎంఫీ ఎస్ జిల్లా కార్యవర్గ సభ్యులు వేమవరపు జీవన్‌కుమార్, కంచర్ల జాన్‌బాబులు బుధవారం ఏర్పాటు



చేసిన విలేకర్ల సమావేశంలో తెలియజేశారు. వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీయస్ వ్యవస్థాపకులు మంద కృష్ణమాదిగ హాజరౌతారన్నారు. పెదకూరపాడు నియోజకవర్గంలోని ఎమార్పీయస్ నాయకులు, కార్యకర్తలు, ఎంఎస్‌వి నాయకులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బంకా బాబు, జీవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భూలక్ష్మికి నివాళులర్పించిన కొమ్మాలపాటి

**క్రోసూరు, జూలై 5 ప్రభాతవార్త :** మండలంలోని ఆవులవారిపాలెం గ్రామంలో మాజీ జెడ్పీటీసీ కొల్లా భూలక్ష్మి బుధవారం మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ వారి నివాసానికి వెళ్ళి భూలక్ష్మి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మృతిపట్ల సంతాపాన్ని, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# నారా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ20వేలు ఆర్థిక సహాయం

**నాదెండ్ల, జులై5, ప్రభాతవార్త:** మండలంలోని గణపవరం గ్రామంలో ఆర్థికంగా వెనుకబడిన టిడిపి కార్యకర్తల కుటుంబాలకు వైద్య ఖర్చుల నిమిత్తం ఒక్కొక్కరికి రూ10వేల వంతున ఇద్దరికి రూ20వేలు అందించారు. పిల్లి రాజేష్‌కు రూ10వేలు , బొప్పూడి నాగేంద్రంకు రూ10వేలు అందించారు. ఈ కార్యక్రమంలో తూబాటి శ్రీనివాసరావు, నాదెండ్ల మాజీ ఎంపిపి కాటా



శ్రీధర్, నాదెండ్ల మండలం మైనారిటి సెల్ ఉపాధ్యక్షులు షేక్ బాజీవలి, కాట్రు సీతయ్య, కాట్రు ఉమయ్య, ఆముదాల బాలయ్య, షేక్ పీర్‌బుడే, యడ్లపాడు టిడిపి మండల సెక్రటరి పుల్లగూర సునీల్, జిల్లా తెలుగు యువత కార్యదర్శి అబ్దుల్ మజీద్, కె వసంత్, చుండి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# నారా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 430 మంది పేదలకు అన్నదానం

**చిలకలూరిపేట, జులై5, ప్రభాతవార్త:** పట్టణంలో రైతుబజారు ఎదురుగా భాష్యం ప్రవీణ్ ఆర్థిక సహకారంతో ఎర్పాటుచేసిన అన్న క్యాంటిన్ ద్వారా పేదలకు, అనాథలకు 430మందికి మంచి రుచికరమైన భోజనాన్ని ఫౌండేషన్ సభ్యులు అందించారు. ఈ కార్యక్రమంలో తూబాటి శ్రీనివాసరావు, నాదెండ్ల మాజీ ఎంపిపి కాటా శ్రీధర్,



నాదెండ్ల మండలం మైనారిటి సెల్ ఉపాధ్యక్షులు షేక్ బాజీవలి, కాట్రు సీతయ్య, కాట్రు ఉమయ్య, ఆముదాల బాలయ్య, షేక్ పీర్‌బుడే, యడ్లపాడు టిడిపి మండల సెక్రటరి పుల్లగూర సునీల్, జిల్లా తెలుగు యువత కార్యదర్శి అబ్దుల్ మజీద్, కె వసంత్, చుండి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సముద్రాల హనుమంతురావుకు ఘనసత్కారం

**చిలకలూరిపేట, జులై 5, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ హోటల్స్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ సెక్రటరిగా ప్రమాణ స్వీకారం చేయనున్న సముద్రాల హనుమంతురావును పట్టణానికి చెందిన ధూళిపాళ ఫౌండేషన్ చైర్మన్ ధూళిపాళ శ్రీనివాస్, గట్టా హేమ, బి రామకృష్ణ తదితరులు బుధవారం సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ



ఆంధ్రప్రదేశ్‌లో హోటల్ అసోసియేషన్ సభ్యుల కోసం అనేక కార్యక్రమాలు రూపొందించిన సముద్రాల హనుమంతురావు ఈనెల 6వతేదీన విజయవాడలో ఎగ్జిక్యూటివ్ సెక్రటరిగా ప్రమాణస్వీకారం చేయబోతున్నారని, వారి సేవలను గుర్తించి సత్కరించినట్లు సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధూళిపాళ ఫౌండేషన్ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

# శాఖా గ్రంథాలయంలో డాక్టర్ రావూరి భరద్వాజ జయంతి వేడుకలు

**చిలకలూరిపేట, జులై5, ప్రభాతవార్త:** పట్టణంలో శాఖ గ్రంధాలయంలో బుధవారం జనవిజ్ఞానవేదిక, మరియు జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్య ంలో జ్ఞానపీఠ అవార్డు గ్రహీత డాక్టర్ రావూరి భరద్వాజ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గుంటూరు జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి కె ఝాన్సీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చదివింది 7వతరగతి అయినా స్వయంకృషితో సాహిత్యంలో అత్యున్నత శిఖరాలను అదిరోహించిన డాక్టర్ రావూరి భరద్వాజ సరళమైన సాహిత్యంతో ప్రపంచ విజ్ఞానాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన ప్రాతఃస్మరణీయుడు అని అన్నారు. ఈ కార్య క్రమంలో జెవివి పల్నాడు జిల్లా అధ్యక్షుడు దార్ల బుజ్జిబాబు, జ్ఞానేశ్వర సొసైటి ఉపాధ్యక్షుడు గేరా యాకోబు, మాజీ ఏజిపి దాసరి చిట్టిబాబు, చుక్కా విన్సెంట్ పాల్, ఉపాధ్యాయుడు ఎ గురులింగం, ధూళిపాళ్ల శ్రీనివాసరావు, గ్రంధాలయ ఇన్‌చార్జి అధికారి నాగూల్‌మీరావలి, డి వీర్రాజు, సరోజని తదితరులు పాల్గొన్నారు.

# నారా ఫౌండేషన్ కార్యక్రమాలకు టిడిపికి ఏటువంటి సంభంధంలేదు

**: టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షుడు జివి ఆంజనేయులు**

**చిలకలూరిపేట, జులై5, ప్రభాతవార్త:** పట్టణంలో నారా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలకు తెలుగుదేశం పార్టీకి ఎటువంటి సంభందం లేదు అని తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు జివి ఆంజనేయులు స్పష్టం చేశారు. కావున నారా ఫౌండేషన్ నిర్వహించే కార్య క్రమాలలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనరాదని ఆయన తెలిపారు. ఆదేశాలను ఉల్లంఘించినయెడల పార్టీలో ఏ స్థాయిలో పనిచేసేవారు అయిన సరే క్రమశిక్షణ చర్యలు తీసుకొనబడునని జిల్లా పార్టీ అధ్యక్షుడు జివి ఆంజనేయులు తెలిపారు.

# పశువుల గడ్డి వాము కాలిపోయిన రైతుకు ఆర్థిక సహాయం అందజేత

**యడ్లపాడు, జులై 5, ప్రభాతవార్త :** మండల పరిధిలోని బోయపాలెం గ్రామానికి చెందిన షేక్ దరియావలికి చెందిన పశువుల గడ్డి వామి కాలిపోయిన విషయాన్ని తెల్సుకొని రైతు నష్టపోకూడదన్న విధానంలో భాగంగా ప్రత్తిపాటి ఫౌండేషన్ ద్వారా 10వేల రూపాయల అర్థిక సహాయాన్ని మండల టిడిపి అధ్యక్షుడు ముద్దన నాగేశ్వరరావు,



మాజీ జెడ్పీటీసీ కామినేని సాయిబాబు బుధవారం అందజేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు షేక్ రాజహమద్, ఉపాధ్యక్షుడు బద్దుల నరసయ్య, షేక్ దరియావలి, బుడే, మహబూబ్‌వలి, హరికృష్ణ, రామ్‌మోహన్, చిన్న మస్తాన్, హస్సేన్, మౌలాలి, నరసింహారావు, యోబు, మల్లికార్జునరావు, అకి శివయ్య తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతున్న మహిళకు ఆర్థిక సహాయం అందజేత

**యడ్లపాడు, జులై 5, ప్రభాతవార్త :** మండల పరిధిలోని బోయపాలెం గ్రామానికి చెందిన షేక్ శ్రబూన్ అరోగ్య సమస్యలతో బాదపడుతూ కెఎమ్‌సీలో చికిత్స పోదుతున్న తరుణంలో భాష్యం ప్రవీణ్ అర్థిక సహకారంతో నారా ఫౌండేషన్ 10వేల అర్థిక సహాయాన్ని బుధవారం అందజేసారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు షేక్ దరియా, షేక్ షరీఫ్, అబ్బాస్, బుడే,




జాన్‌సైదా, బూత్ కన్వీనర్ పండు, మొహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# కురుస్తున్న వర్షాలు..

**పూర్తిస్థాయిలో సాగుకు సిద్ధమైన రైతులు**

**యడ్లపాడు, జులై 5, ప్రభాతవార్త :** ఖరీఫ్ సీజన్ ప్రారంభదశలో తొలకరి వర్షాలు సకాలంలో రావటంతో మండలంలో ఉదయం నుండి వర్షం కురుస్తుంది. దీని కారణంగా ఉదయం నుండి దట్టమైన కారుమబ్బులు కమ్మి వర్షం ప్రారంభమవ్వటంతో ఇప్పటి వరకు విత్తిన పత్తివిత్తనాలు పూర్తిస్థాయిలో మొలకెత్తుతా యని, ఇంకా వేయని వారు సాగుకు సమాయత్తం అవ్వటం జరిగిందని తెలుపుతున్నారు.



వాతావరణ శాఖ అధికారులు ఇంకా ఈ అల్పపీడన ప్రబావం మూడు రోజుల వరకు ఉంటుందనటంతో వర్షపాతం నమోదు భారీగానే ఉండే అవకాశాలు ఉంటాయని అంచనాలు వేస్తున్నారు.

# వైకాపాపాలనలో రోడ్లన్నీ అధ్వానం

**: మాజీమంత్రి ప్రత్తిపాటి**

**చిలకలూరిపేట, జులై5, ప్రభాతవార్త:** వైసిపి పాలనలో రోడ్లన్నీ అత్యంత అధా ్వనంగా తయారయ్యాయి అని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. రాష్ట్ర సంపదలను ఆమూల్‌కు దోచిపెడుతూ సిఎం జగన్ క్విడ్‌ప్రోకోకు పాల్పడుతున్నారని



ప్రత్తిపాటి తెలిపారు. గుంటూరు జిల్లా మంగళగిరి నియోజకవర్గం దుగ్గిరాలలో జరిగిన టిడిపి భవిష్యత్‌కు గ్యారెంటీ కార ్యక్రమం, మరియు చైతన్య రథయాత్రలో ప్రత్తిపాటి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర ్భంగా ఆయన రహదారుల వద్ద సెల్ఫీదిగి వైసిపి ప్రభుత్వానిక సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు. అనంతరం సా ్ధనిక చర్చిలో ప్రార్ధనలు నిర్వహించి, ఏకలవ్యుడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం దుగ్గిరాల పసుపు మార్కెట్ యార్డ్‌లో రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ రాష్ట్ర సంపదను అమూల్ సంస్ధకు దోచిపెడుతున్నారని, విజయ డెయిరీని అభివృద్ధి చేసే ఉదే ్ధశం ఈ ముఖ్యమంత్రికి లేదన్నారు. తెలుగుజాతి నిర్మించుకున్న డెయిరీలను వదిలేసి గుజరాత్‌కు చెందిన అమూల్‌ను ఎందుకు తీసుకొచ్చారో చెప్పాలని ప్రత్తిపాటి డిమాండ్ చేశారు. తన కేసుల మాఫికి గుజరాత్ వాళ్లు తోడ్పాటు అందిస్తారనే స్వార ్ధంతో జగన్ అమూల్‌కు పెద్దపీఠ వేస్తున్నారన్నారు. ప్రధాని మోదీ, అమీత్‌షాల వద్ద పరపతికోసం అమూల్ డెయిరీని జగన్ మధ్యవర్తిగా పెట్టుకున్నట్లు స్పష్టం అవుతున ్నదని అని ప్రత్తిపాటి ఆరోపించారు. జగన్ తన ప్రసంగాలలో పెద్దలు, పెత్తందార్లు అంటూ కొత్త పల్లవి అందుకున్నారని దేశంలోనే ధనిక ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి అని ఆయన్ను మించిన పెత్తందారు ఎవరని ప్రత్తిపాటి ప్రశ్నించారు. పేదలను పేదలుగా ఉంచాలన్నదే జగన్ దురాలోచన అని పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వంలో రహదారులు మరమ్మత్తులు చేయకపోవడంతో అత్యంత దారుణంగా తయారయ్యాయని తెలిపారు. గోతుల రోడ్లతో ప్రజలు తీవ్ర అవస్ధలు పడుతున్నారని ప్రత్తిపాటి వ్యాఖ్యానించారు రాష్ట్ర వ్యాప్తంగా పల్లె రోడ్లన్నీ అధ్వానస్ధితికి చేరుకున్నాయని ప్రతి ్తపాటి తెలిపారు. వైకాపా నాలుగేళ్ల పాలనలో ప్రజలంతా నరకాన్ని చూశారని మరోపది నెలలు ఆగితే ప్రజల కష్టాలు తొలగిపోతాయని ప్రత్తిపాటి తెలిపారు. కష్టాల్లో ఉన్న ప్రజలు భవిష్యత్‌కు భరోసా ఇచ్చేందుకు చంద్రబాబు సూపర్‌సిక్స్ పథకాలను ప్రకటించారని తెలిపారు. పదినెలలు ఆగితే తమ కష్టాలు తొలగిపోతాయనే సంతోషంలో ప్రజలంతా ఉన్నారన్నారు.

# వైకాపా నవరత్నాలకు మించిన పథకాలు తెదేపా మేనిఫెస్టోలో ప్రకటించింది

**: మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు**

**నాదెండ్ల, జులై5, ప్రభాతవార్త:** వైసిపి నవరత్నాలకు మించిన పథకాలు టిడిపి భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం ద్వారా ప్రజలకు అందుతాయని మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ గంగా శ్రీనివాసరావు అన్నారు. బుధవారం మండలంలోని గణపవరం గ్రామంలో 15వవార్డులో టిడిపి మేనిపెస్టో కార్యక్రమాన్ని మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ గంగా శ్రీనివాసరావు ప్రారంభించారు. వార్డులో ఇంటింటికి తిరుగుతూ టిడిపి మేనిఫెస్టో కరపత్రాలను ప్రజలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా గంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజలు జగన్‌పాలనలో నరకయాతన పడుతున్నారన్నారు. టిడిపి



అదికారంలోకి వస్తే ఆడబిడ్డ నిధికింద 18నుండి 59 సంవత్సరాల మహిళలకు నెలకు రూ1500 ఇస్తామన్నారు. దీపం పథకం క్రింద ఏడాదికి కుటుంబానికి 3 గ్యాస్ సిలెండర్లు ఉచితంగా ఇస్తామని, ఆర్టీసి బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కలగచేస్తామని తెలిపారు. తల్లికి వందనం పేరుతో పిల్లల చదువుకోసం రూ15వేలు అందిస్తామన్నారు. ఇద్దరు పిల్లలు ఉంటే రూ30వేలు ఇస్తామని గంగా శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు టిడిపినాయకులు, పాల్గొన్నారు.

# సాతులూరులో టిడిపి భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం

**నాదెండ్ల, జులై5, ప్రభాతవార్త:** మండలంలోని సాతులూరు గ్రామంలో మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు పిలుపుమేరకు టిడిపి భవిష్యత్‌కు గ్యారెంటీ కార ్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా నాదెండ్ల మండల టిడిపి అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ పాల్గొని టిడిపి మేనిఫెస్టో కరపత్రాలను ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. ఈ సందర ్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వచ్చాక ప్రతి ఇంటికి సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇసా ్తమని,



నిరుద్యోగులకు నెలకు రూ3వేల నిరుద్యోగ భ్రతి ఇస్తామని ఆయన అన్నారు. 18నుంచి59 సంవత్సరాల మహిళలకు ఆర్టీసి బస్సులలో ఉచితంగా ప్రయాణ సౌకర్యాన్ని అందుబాటులోకి తెస్తామన్నారు. ప్రతి ఇంటికి నీటి కనెక్షన్ ఇచ్చి త్రాగునీరు అందిస్తామని తెలిపారు. పరిశ్రమలు, కంపెనీలు తేవడం ద్వారా ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు యువగళం పథకం క్రింద కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఉద్యోగాలు వచ్చే దాక ప్రతి నెలా రూ 3వేలు చొప్పున నిరుద్యోగ భృతి అందచే యడం, అన్నదాత పథకం క్రింద ప్రతి రైతుకు రూ20వేలు ఆర్ ్ధిక సహాయం అందిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో క్లస్టర్‌వన్ ఇన్‌చార్జి మల్లవరపు జయప్రసాద్, గ్రామ పార్టీ అధ్యక్షులు కమ్మ శ్రీనివాసరావు, మాజీ ఎంపిటీసి నందిగం శివయ్య, గ్రామ సర్పంచ్ ముసుగు శోభారాణి, నర్రా శ్రీనివాసరావు, మాజీ మార్కెట్‌యార్ ్డ డైరక్టర్ జంపని వీరవసంతరావు, కమ్మచిన్న శ్రీనివాసరావు, మండవ హనుమంతురావు, పలువురు వార్డు నాయకులు పాల్గొన్నారు.

# వైసిపి అధికార ప్రతినిధి పంచ్ ప్రభాకర్‌పై చర్యలు తీసుకోవాలి

**: పల్నాడుజిల్లా ఎస్సీసెల్ నాయకులు**

**చిలకలూరిపేట, జులై 5, ప్రభాతవార్త:** వైసిపికి చెందిన అధికార ప్రతినిధి పంచ్ ప్రభాకర్ ఎస్సీలపై అనుచిత వ్యాఖ్యలు, అశుద్ద పదజాలంతో మాట్లాడటం జరిగిందని ప్రభాకర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని పల్నాడుజిల్లా ఎస్సీసెల్ నాయకులు బుధవారం నరసరావుపేట టూటైన్



పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేశారు. ఈ సందర్బంగా పల్నాడు జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షుడు కుమార్ మాట్లాడుతూ ఎస్సీలపై వైయస్ జగన్మోహన్‌రెడ్డి పంచ్ ప్రభాకర్ ద్వారా మాట్లాడించడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు, ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట నియోజకవర్గం నాయకులు కొండా వీరయ్య, జరుగుమల్లి చెన్నయ్య, మద్దుమాల రవి, బడుగు జాకబ్, శానం శ్రీనివాసరావు, గొట్టిపాటి బాబూరావు, రాయి సుబ్బారావు, ఆడపా రాజు, ఏసుబాబు, మేళం దాసు, వడియాల పోతురాజు, రాంబాబు పలువురు ఎస్సీ నాయకులు పాల్గొన్నారు.

# బైపాస్ గోడ నిర్మాణం ఆపివేయాలి

**- ఎంపికి, కలెక్టర్‌కు బొప్పూడి గ్రామ రైతులు విన్నపం**

**చిలకలూరిపేట, జులై5, ప్రభాతవార్త:** రైతుల అనుమతి పొందేవరకు బైపాస్ గోడ నిర్మాణం ఆపివేయాలని బొప్పూడి గ్రామ రైతులు బుధవారం జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్, మరియు ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్సీ మర్రిరాజశేఖర్‌ను కలిసి విన్నవించడం జరిగింది. ఈ సందర్బంగా కలెక్టర్ లోతేటి శివశంకర్, ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు రైతులకు హామీ ఇచ్చారు. త్వరలో జాతీయ రహదారి అధికారులతో



రెతులను సమావేశపరిచి రైతులకు న్యాయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొప్పూడి గ్రామ సర్పంచ్ పూసల హరిబాబు, రైతులు బంధంనేని శ్రీనివాసరావు, గోపాళం నాగేశ్వరరావు, చింతనిప్పుల రమణమూర్తి, గుంటు వెంకటసుబ్బారావు, నాగుబోలు వీరస్వామి, బంధంనేని శ్యామసుందర్ బాబు, మరియు రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు, జిల్లా నాయకులు బొల్లు శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

# వైట్‌హౌస్‌లో కొకైన్ కలకలం!



**వాషింగ్టన్, జులై 5:** అమెరికాలోని వైట్‌హౌస్‌లో అధికారులు కొకైన్ (మాదకద్రవ్యం)ను గుర్తించారు. ఓ తెల్లటి పదార్థాన్ని అధికారులు గుర్తించారు. సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లకు ఆ పౌడర్ లభ్యమయిందని సమాచారం. వైట్‌హౌస్‌లోని వెస్ట్ వింగ్ ప్రాంతంలో దీనిని సీజ్ చేశారు. అనంతరం ఆ కాంప్లెక్స్‌లో ఉన్న వారిని మరో ప్రదేశానికి తరలించారు. అయితే కొకైన్‌ను గుర్తించిన సమయంలో వైట్‌హౌస్‌లో అమెరికా అధ్యక్షుడు బైడెన్ లేరు. ప్రస్తుతం ఆయన తన వీకెండ్‌ను క్యాంప్ డేవిడ్‌లో ఎంజాయ్ చేస్తున్నారు. ఫైర్ అండ్ ఎమర్జెన్సీ సర్వీసు సిబ్బంది ఆ తెల్లటి పౌడర్‌ను పలు విధాలుగా పరీక్షించారు. ప్రాథమిక పరీక్షల్లో అది పౌడర్ కొకైన్ అని గుర్తించారు. ఆ తెల్లటి పౌడర్ ప్యాకెట్ గురించి మరింతగా తెలుసుకునేందుకు టెస్టింగ్ కోసం ల్యాబ్‌కు పంపించారు. మరోవైపు ఆ పౌడర్ వైట్‌హౌస్‌లోకి ఎలా చేరిందనే దానిపై సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు దర్యాప్తు ముమ్మరం చేశారు. వైట్‌హౌస్ వెస్ట్ వింగ్ అనేది అధ్యక్ష భవనానికి సమీపంలో ఉంటుంది. కేబినెట్ రూమ్, ఓవల్ ఆఫీస్, ప్రెస్ రూమ్‌లు కూడా అక్కడే ఉంటాయి. వెస్ట్‌వింగ్ వద్దకు రోజూ ప్రభుత్వ పనుల కోసం వందల సంఖ్యలో జనం వస్తుంటారు.

## ఇడి అధికారాలను అదుపు చేయకపోతే

### సుప్రీంకోర్టులో హరీశ్ సాల్వే కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, జులై 5:** మనీలాండరింగ్ కేసుల్లో దర్యాప్తు చేసేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులకు అనిర్ధారిత అధికారాలు కల్పబెట్టారని సీనియర్ న్యాయవాది హరీశ్ సాల్వే అన్నారు. వాటిని అదుపుచేయకపోతే దేశంలో ఎవరికీ భద్రత ఉండదని వాదించారు. గురుగ్రామ్‌కు చెందిన ఎం3ఎం కంపెనీ మనీలాండరింగ్ కేసుకు సంబంధించిన పిటిషన్లపై సుప్రీంకోర్టు బుధవారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా కంపెనీ తరఫున వాదనలు వినిపించిన న్యాయవాది సాల్వే, ఈడీ అధికారాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. 'మనదేశంలో ఈడీకి అసాధారణమైన అధికారాలను ఇచ్చారు. కోర్టు వాటిని అదుపుచేయలేకపోతే, దేశంలో ఎవరూ భద్రంగా ఉండలేరు. ఈ కేసులో ఎలా అరెస్టు చేశారో చూడండి. విచారణకు సహకరించినా అధికారులు అరెస్టు చేశారు. ఇది పూర్తిగా హక్కుల ఉల్లంఘనే. ముందస్తు బెయిల్ షరతులను ఉల్లంఘించినట్లు ఎక్కడా ఆధారాల్లేవ్. అయినా ఈడీ ఇలా దారుణంగా వ్యవహరించి అరెస్టుకు పాల్పడింది' అని సాల్వే కోర్టుకు విన్నవించారు. ఓ అవినీతికి సంబంధించిన మనీలాండరింగ్‌కేసులో ఎం3ఎం డైరెక్టర్లు బసంత్ బన్సార్, పంకజ్ బన్సాల్‌పై ఈడీ అధికారులు కేసు నమోదు చేశారు. ఈ క్రమంలోనే జూన్ 1వ తేదీన ఈడీ అధికారులు ఎం3ఎం గ్రూప్, బన్సాల్ సోదరుల ఇళ్లు, కార్యాలయాల్లో సోదాలు జరిపారు. దీంతో బన్సాల్ సోదరులు జూన్ 9న పంజాబ్, హరియాణా హైకోర్టును ఆశ్రయించగా, జులై 5 వరకు వారికి అరెస్టు నుంచి మధ్యంతర రక్షణ కల్పించింది. అయితే జూన్ 14న వారిని ఈడీ అరెస్టు చేసి పంచకులలోని పిఎంఎల్‌ఎ కోర్టులో హాజరుపర్చింది. దీంతో న్యాయస్థానం వారికి ఐదు రోజుల కస్టడీ విధించింది. ఈ కస్టడీని సవాల్ చేస్తూ వారు ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించగా, ఇందులో జోక్యం చేసుకునేందుకు న్యాయస్థానం నిరాకరించింది. దీంతో బన్సాల్ సోదరులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్లపై సర్వోన్నత న్యాయస్థానం బుధవారం విచారణ జరిపింది. బన్సాల్ సోదరుల తరఫున హరీశ్ సాల్వే వాదనలు వినిపించారు. వీరి వాదనలు విన్న సుప్రీంకోర్టు ధర్మాసనం, బన్సాల్ సోదరులు ముందస్తు బెయిల్ కోసం పంజాబ్, హరియాణా హైకోర్టుకు వెళ్లేందుకు అనుమతులు ఇచ్చింది. అనంతరం వీరి పిటిషన్లను కోర్టు కొట్టేసింది.

## యోగి సిఎం అయినా సోదరి గరీబే!

### ఉత్తరాఖండ్‌లో చిన్న టీదుకాణంతో నివసిస్తున్న శశిపాయల్



**డెహ్రాడూన్, జులై 5:** తన సోదరుడు ఉత్తరప్రదేశ్‌రాష్ట్రానికిముఖ్యమంత్రి అయినా కూడా తాను మాత్రం నిరాడంబర జీవితం గడుపుతోంది యుపిసిఎం సోదరి శశిపాయల్. ఉత్తరాఖండ్‌లోని ఒక దేవాలయం సమీపంలో చిన్న టీకొట్టు నడుపుకుంటూ జీవనం సాగిస్తోంది. ప్రతి ఏటా రాఖీ పండుగరోజున మాత్రం తన సోదరుడికి రాఖీని పంపిస్తానని చెపుతోంది. శశిసింగ్‌పాయల్ అత్యంత సాదాజీవితం గడుపుతున్న వైనాన్ని ఒకరు నెట్‌లో వైరల్‌చేసారు. ఆదిత్యనాథ్ సొంతరాష్ట్రం ఉత్తరాఖండ్‌లోని ఫౌరీ గర్వాల్‌లోని మాతా భువనేశ్వరి ఆలయ సమీపంలో శశిపాయల్ టీ దుకాణం నడుపుకుంటున్నది. ఈ ఆలయానికి వెళ్లేందుకు రెండుకిలోమీటర్లముందే వాహనాలునిలిపి కాలినడకన చేరుకోవాలి. ఆలాంటిప్రాంతంలో ఆమె ఒక చిన్న టీ దుకాణం నడుపుతోంది. యుపి మాజీ ఎమ్మెల్యే దినేశ్‌చౌదరి శశిపాయల్ వీడియోను తన ట్విట్టర్‌ఖాతాలో షేర్‌చేసారు. తమ్ముడు సిఎం అయినా ఆమెలో ఎంతమాత్రం గర్వంలేదన్నారు. చాలామంది యాత్రీకులకు ఆమె సీఎం సోదరి అన్న సంగతి కూడా తెలియదన్నారు. సీఎం యోగి ఆదిత్యనాథ్ తల్లితండ్రులకు ఏడుగురు సంతానం. వీరిలో శశిపాయల్ అందరికంటే పెద్ద. యోగి ఐదో సంతానం. యోగి సన్యాసం తీసుకునేవరకూ కుటుంబంతోనే ఉన్నారు. 1994లో సన్యసించిన ఆయన అప్పటినుంచి కుటుంబానికి దూరంగా ఉన్నారు. కొఠార్‌గ్రామానికి చెందిన పురాన్‌సింగ్‌ను శశివివాహం చేసుకుని అక్కడే స్థిరపడ్డారు. రక్షాబంధన్‌రోజున ప్రతి ఏటా తన సోదరుడికి రాఖీ పంపిస్తానని శశి తెలిపారు.



## కాంగ్రెస్‌లో చేరిన ఆదిపురుష్ హనుమాన్

**ముంబయి, జులై 5:** వివాదాలకు కేంద్రబిందువుగా మారిన బాలివుడ్‌సినిమా ఆదిపురుష్‌లో హనుమాన్‌పాత్రలో నటించిన విక్రమ్ మస్తాల్ కాంగ్రెస్ పార్టీలో చేరి రాజకీయాల్లో అరంగేట్రంచేసారు. ఈసినిమాలో విక్రమ్‌పేరు భజరంగ్. ఆయన స్వస్థలం మధ్యప్రదేశ్. మధ్యప్రదేశ్ బాడీ బిల్డర్‌గా మస్తాల్‌పేరుపొందాడు. అందుకే పాన్ ఇండియా సినిమా ఆదిపురుష్‌లో శక్తివంతమైన అహనుమాన్‌పాత్రకు ఎంపికచేసారు. ఏడాదిచివరిలో మధ్యప్రదేశ్‌లోఎన్నికలు జరగనున్నాయి. అక్కడ ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ వైపు విక్రమ్‌మస్తాల్ మొగ్గుచూపించాడు. మాజీ సిఎం ప్రస్తుత పిసిసిచీఫ్ కమల్‌నాథ్ సమక్షంలో హస్తం పార్టీ కండువా కప్పుకున్నారు. కాంగ్రెస్‌పార్టీ విధానాలు, సిద్ధాంతాలునచ్చి తాను ఆపార్టీలోచేరినట్లు వెల్లడించారు. కమల్‌నాథ్ అభివృద్ధి తనను రాజకీయాల్లోకిప్రోత్స హించిందన్నారు. దేశాన్ని అభివృద్ధిచేసేది కాంగ్రెస్ పార్టీయేనని బలంగా నమ్మి ఆపార్టీలోచేరినట్లు తెలిపారు. ఏడాది చివరిలో జరిగే మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని, తనతోపాటు రాష్ట్రంలో అనేకమంది హస్తంవైపు చూస్తున్నారని విక్రమ్‌మస్తాల్ వెల్లడించారు.



## ఆదివాసి యువకుడిపై మూత్ర విసర్జన ఘటన

### నిందితుడిపై ఎన్‌ఎస్‌ఎ కింద కేసు నమోదు

**భోపాల్, జులై 5:** ఆదివాసి యువకుడిపై ఓ వ్యక్తి మూత్ర విసర్జన చేసిన ఘటన మధ్యప్రదేశ్ రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపింది. ఈ ఘటన వివాదాస్పదం కావడంతో శరవేగంగా గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులు, బుధవారం తెల్లవారుజామున నిందితుడిని అరెస్టు చేశారు. జాతీయ భద్రతా చట్టం (ఎన్‌ఎస్‌ఇ) కింద అతడిపై కేసు నమోదు చేశారు. మధ్యప్రదేశ్‌లోని సీధీ జిల్లాలో మూడు నెలల కిందట ఈ ఘటన చోటు చేసుకుంది. కారణమేంటో తెలియదు గానీ, ఓ వ్యక్తి ఆదివాసి యువకుడిపై మూత్ర విసర్జనకు పాల్పడ్డారు. ఇటీవల ఈ విడియో వైరల్ కావడంతో రాష్ట్రంలో రాజకీయ వివాదం నెలకొంది. దీనిపై మధ్య ప్రదేశ్ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ స్పందిస్తూ, నిందితుడిని అరెస్టు చేసి జాతీయ భద్రతా చట్టం కింద కఠినచర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఈ క్రమంలోనే కేసు నమోదు చేసిన పోలీసులు విడియోలో ఉన్న నిందితుడిని ప్రవేశ్ శుక్లాగా గుర్తించారు. అతడు పరారీలో ఉండగా, శుక్లా పట్టుకునేందుకు బృందాలను ఏర్పాటు చేశారు.



# నాకు ముఖ్యమంత్రి కావాలన్న లక్ష్యం ఉంది

## 83 యేళ్ల మీరు ఎందుకు సెలవు తీసుకోరు?

### తన వర్గ ఎమ్మెల్యేల భేటీలో ప్రశ్నించిన అజిత్

**ముంబయి,జులై 5:** మహారాజకీయాల్లో రోజుకో పరిణామం చొప్పున శరవేగంగా మారుతున్న సంఘటనలు తీవ్ర ఉత్కంఠకు దారితీస్తున్నాయి. అగ్రనేతలు ఇరువురూ కూడా వేరువేరు సమావేశాలునిర్వహించి ఎవ్వరూ భయపడాల్సిన పనిలేదని చెప్పుకుంటున్నారు. ఇందులోభాగంగా ఎన్సీపీ అధినేత శరద్‌పవార్‌పై తిరుగుబాటుచేసి డిప్యూటిసిఎం పోస్టు సాధించిన అజిత్‌పవార్‌తనకు ముఖ్యమంత్రి కావాలన్న లక్ష్యం ఉందని ప్రకటించారు. ఉపముఖ్యమంత్రి అజిత్‌ఫవార్‌నిర్వహించిన సమావేశానికి 29 మంది ఎమ్మెల్యేలు, ఐదుగురు ఎమ్మెల్సీలు హాజరయ్యారు. అలాగే శరద్‌పవార్ నిర్వహించిన సమావేశానికి 14 మంది ఎమ్మెల్యేలు, ముగ్గురు ఎమ్మెల్సీలు హాజరుకావడం గమనార్హం. అందువల్ల బలం బలగం మాకే ఉందని చెపుతూ పార్టీపేరు, గుర్తు తమకే కేటాయించాలని,శరద్‌పవార్‌ను ఎన్సీపీ అధ్యక్షపదవినుంచి తొలగించినట్లు కూడా అజిత్‌ఫవార్‌పేర్కొంటూ లేఖలురాయడం సంచలనం కలిగించింది. సభ లో అజిత్ పవార్ మాట్లాడుతూ శరద్‌పవార్ మానేత, గురువు, మాదేవుడు, అందులో మరో ప్రశ్నేలేదని, ఆయన ఆశీర్వాదలు కోరుకుంటున్నామని, కానీ ప్రస్తుతం దేశంలో జరుగుతున్న రాజకీయాలన్నీ మీరుచూస్తూనే ఉన్నారని ఎమ్మెల్యేలకు వివరించారు. ఎస్సీ,ఎస్టీ ఒబిసి మైనార్టీలకోసం పని చేయాలని లక్ష్యం నిర్దేశించామని, 2004లో కాంగ్రెస్‌కంటే ఎక్కువ సీట్లు వచ్చాయని, సిఎం పదవి ఇచ్చే అవకాశం ఎ న్సీపికి వచ్చినా అప్పుడు వదిలేసామని, రాష్ట్ర సంక్షేమం కోసం కొన్ని ప్రణాళికలు నాకు ఉన్నాయని అజిత్ వివరించారు. నాకు ముఖ్యమంత్రి కావాలన్న లక్ష్యం ఉందని, బిజెపిలో నేతలు 75 ఏళ్లకే రాజకీయాలనుంచి నిష్క్రమిస్తున్నారని, 83 ఏళ్ల ఉన్న శరద్ పవార్ ను ఉద్దేశిస్తూ పరోక్ష వ్యా ఖ్యలు చేసారు. రాష్ట్రప్రయోజనాలకోసం పార్టీ స్థాపించామని, రాష్ట్రానికి ఒక బలమైన నాయకుడు కావాలని, శరద్‌పవారే మాకు స్ఫూర్తి అని అజిత్ అన్నారు. అంతకుముందు ఎన్సీపీ ఎంపి కేంద్ర మాజీ మంత్రి ప్రఫుల్‌పటేల్‌మాట్లాడుతూ మేం చేస్తున్న పనికి మమ్మల్ని ఆశీర్వదించాలనికోరారు. శివసేనతో పొత్తులకు ముందు బిజెపితో ఎన్సీపీ ఐదుసార్లు సమావేశాలు జరిపిందని అజిత్ పవార్ అన్నారు. 2019 రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల తర్వాత శివసేన, బిజెపి విడిపోయాయని, ఆసమయంలో బిజెపితో కలిసి ప్రభుత్వం ఏర్పాటుకు శరద్‌పవార్ నాయకత్వంలోని మా ఎన్సీపీ బిజెపి నేతలతో ఐదుసార్లు సమావేశాలు నిర్వహించిందని, తర్వాతేమయిందో తెలియదు కానీ బిజెపి తో పొత్తులేదని, శివసేనతో కలిసి వెళుతున్నామని నాకు చెప్పారని శరద్‌పవార్‌పై కుమారుడు అజిత్ ధ్వమజెత్తారు. గత ఏడాదిశివసేనలో ఏక్‌నాథ్‌షిండే తిరుగుబాటుచేసినపుడు కూడా బిజెపితో చేతులు కలపాలని ఎన్సీపీలోని ఎమ్మెల్యేలంతా కోరారని,అందరి సంతకాలుకూడా సేకరించామని, తమ అభిప్రాయానికి మద్దతు తెలపాలని శరద్‌పవార్‌ను కోరామని, ఇందుకోసం ఒక కమిటీని కూడా ఏర్పాటుచేసామని అప్పుడు కూడా శరద్‌పవార్ అంగీకరించినట్లే కనిపించి బిజెపితో ఫోన్‌లో మాట్లాడమని చెప్పారు. మళ్లీ వెనుకంజవేసారని అన్నారు. ఇదంతా నిజంకాదని శరద్‌పవార్ చెప్పగలరా ఆనాడు సంతకాలుచేసిన కాపీలు నావద్దే ఉన్నాయని అజిత్‌వెల్లడించారు. అయితే ఇపుడు జరిగిన రాజకీయాల్లో తనను విలన్‌గా చూపిస్తున్నారన్నారు. ఇక తాజాగా బలప్రదర్శనల పరంగా చూస్తే ఎంఇటి బాంద్రాలో అజిత్‌పవార్ వర్గం ప్రత్యేకంగా భేటీ అయింది. ఎన్సీపీ ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పార్టీ జిల్లా అధ్యక్షులు రాష్ట్రనాయకులు హాజరయ్యారు. 29 మంది ఎమ్మెల్యేలు, ఐదుగురు ఎమ్మెల్సీలు వచ్చారు. మరోవైపు ముంబయిలోని వైబిచవాన్ ఆడిటోరియంలో శరద్‌పవార్ వర్గం ఏర్పాటుచేసిన సమావేశానికి 14 మంది పార్టీ ఎమ్మెల్యేలతోపాటు స్వతంత్ర ఎమ్మెల్యే ఇద్దరు ఎమ్మెల్సీలు, నలుగురు ఎంపిలు హాజరై తమ మద్దతు తెలిపారు. మరో పదిమంది ఎమ్మెల్యేలు మాత్రం ఉభయుల సమావేశాలకు దూరంగా ఉన్నారు. ఎన్సీపీకి మొత్తం 53 మంది ఎమ్మెల్యేలుంటే రెండుగా చీలిపోయారు. ఇక పార్టీగుర్తు, పేరును తమకే కేటాయిం చాలంటూ ఎన్సీపీ అజిత్‌వర్గం ఎన్నికల సంఘానికి దరఖాస్తు చేసింది. తమకు మద్దతుగా 40 మంది ఎమ్మెల్యే లున్నారని, ఎంపిల అఫిడవిట్లను ఈసీకి సమర్పించింది. పార్టీపేరుతోపాటు ఎన్నికల గుర్తును తమ వర్గానికి కేటాయించాలని అజిత్‌వర్గం ఎన్నికల సంఘాన్ని అభ్యర్థించింది.



## పెచ్చుమీరుతున్న తుపాకీ సంస్కృతి రూపుమాపాల్సిందే

### స్వాతంత్ర్య దినోత్సవ సందేశంలో అమెరికా అధ్యక్షుడు జోబైడెన్

**వాషింగ్టన్,జులై 5:** అమెరికా దేశవ్యాప్తంగా జులై4న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వాషింగ్టన్‌లోజరిగిన కార్యక్రమంలో అధ్యక్షుడు జోబైడెన్ మాట్లాడుతూ అమెరికాలో పెచ్చుమీరుతున్న గన్ సంస్కృతిని అరికట్టాల్సిన అవసరం ఎంతో ఉందని పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు ఒక పక్క జరుగుతుంటే మరోపక్క ఫిల డెల్ఫియాలో కాల్పులుజరిగి ఐదుగురు చని పోయారు. అలాగే మరోచోట టెక్సాస్‌లోని ఫోర్ట్‌వర్త్‌లో కూడా ముగ్గురు చనిపోయారు. మరో ఎనిమిది మంది గాయపడ్డారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజునే దేశంలో అనేక చోట్ల గన్‌పేలుళ్లు సంభవించాయి. మిచిగాన్‌లోని లాన్సింగ్‌లో ఐదుగురు గాయపడ్డారు. ఛార్లెట్టీలో నలుగురు తీవ్ర గాయాల పాలయ్యారని పోలీసులు వెల్లడించారు. ఓహియోలోని ఆక్రాన్‌లో కూడా మరోచోట కాల్పులుజరిగాయి. దేశం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్న తరుణంలో గన్‌కల్చర్‌కు చరమగీతం పాడాలని అధ్యక్షుడు జో బైడెన్ పిలుపునిచ్చారు. ఎంతోపవిత్రమైన స్వాతంత్ర్య దినోత్సవం రోజున అమెరికాలో ఇలా కాల్పుల ఘట నలు జరగడం దురదృష్టకరమన్నారు. గత ఏడాది అమెరికా మొత్తంగాచూస్తే 44 వేల మంది ఇలా తూటాలకు బలయ్యారు. 24వేలమంది వీరిలో కేవలం ఆత్మహత్యల వల్లనే చనిపోయినట్లు అధికారులు చెపుతున్నారు. మహమ్మారి తరహాలో ఈ గన్ సంస్కృతి విస్తరిస్తోందని, ఖచ్చితంగా కట్టడి చేయాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు.

## 83 యేళ్ల 'యుద్ధ వీరుడి' కి అండగా ఉందాం రండి

### ఎన్సీపి నేతలకు సుప్రియ పిలుపు

**ముంబయి, జులై5:** నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రాజకీయ కురువృద్ధుడు, 83 ఏళ్ల యుద్ధ వీరుడు శరద్‌పవార్‌కు అండగా నిలిచేందుకు తరలిరావాలంటూ పార్టీ నేతలు, శ్రేణులకు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుప్రియా సూలె పిలుపునిచ్చారు. పార్టీలో తిరుగుబాటు నేపథ్యంలో శరద్‌పవార్‌కు మద్దతుగా నిలబడి పార్టీ బలాన్ని చాటే సమయం వచ్చిందని చెప్పారు. ప్రస్తుత పరిస్థితుల్లో పార్టీకి, కార్యకర్తలకు సరైన దిశానిర్దేశం చేయడానికే శరద్ పవార్ పార్టీ సమావేశం



ఏర్పాటు చేశారని తెలిపారు. ఆఫీస్ బేరర్లు, పార్టీ వర్కర్లు పెద్ద సంఖ్యలో ఈ సమావేశానికి హాజరు కావాలని సుప్రియ అభ్యర్థించారు. ఈ మేరకు పార్టీ శ్రేణులను ఉద్దేశించి సుప్రియా సూలె ఓ వీడియో సందేశాన్ని ట్విటర్‌లో విడుదల చేశారు. ఎన్సీపి సీనియర్ నేత, శరద్‌పవార్ అన్న కుమారుడు అజిత్ పవార్ పార్టీపై తిరుగుబాటు చేసిన విషయం తెలిసిందే. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రఫుల్ పటేల్ మరో ఎనిమిది మంది ఎమ్మెల్యేలతో అజిత్ షిండేబిజెపి ప్రభుత్వానికి మద్దతు పలికారు. వెనువెంటనే మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం కూడా చేశారు. ఈ క్రమంలో పార్టీపై పట్టు కోసం మహారాష్ట్ర అసెంబ్లీ స్పీకర్‌కు రెండు వర్గాలు లేఖలు రాశాయి. తాజాగా పార్టీ నేతలంతా తమ వెంటే ఉన్నారని నిరూపించుకునేందుకు రెండు వర్గాల నేతలు పార్టీ సమావేశానికి పిలుపునిచ్చారు. ఈ క్రమంలోనే శరద్‌పవార్‌కు అండగా ఉందాం రమ్మంటూ పార్టీ శ్రేణులను సుప్రియా సూలె అభ్యర్థించారు. బిజెపిలో నేతలు 75 ఏళ్లకే పదవీ విరమణ తీసుకుంటారని, మీకు 83 ఏళ్లున్నాయి. మీరు రిటైర్ అవుతున్నారా? లేదా? చెప్పాలని ఎన్సీపి అధినేత శరద్‌పవార్‌ను అజిత్ పవార్ ప్రశ్నించారు. అజిత్ వ్యాఖ్యలపై ఎంపి సుప్రియా సూలే ఘాటుగా స్పందించారు. సైరస్ పూనావాలా వయసు 84 అని, ఇప్పటికి ఆయన పనిచేస్తున్నారని, అమితాబ్ బచ్చన్ 82 ఏళ్ల వయసులోను నడటిస్తున్నారని కౌంటర్ ఇచ్చారు. ఇక శరద్‌పవార్ తనకు మాత్రమే తండ్రి కాదని, ఎన్సీపి కార్యకర్తలందరికీ తండ్రిలాంటివాడు అని అన్నారు. నీకు కావాల్సిన వారి మీద మాటల దాడి చేసుకో, కానీ నా తండ్రిపై కాదని మండిపడ్డారు. ఎన్సీపీని అవినీతి పార్టీ అంటూ బిజెపి విమర్శలు చేసిందని, ఇప్పుడు తమ పార్టీలోని ఓ వర్గంతో ఎలా జత కట్టిందని ప్రశ్నించారు. తన మద్దతుదారులతో భేటీ సందర్భంగా శరద్‌పవార్ మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో ప్రజాస్వామ్యం లేదని, ఓపెన్ కమ్యూనికేషన్ లేదని సామాన్యుడి మనోభావాలను అర్థం చేసుకోవాలంటే మైదానంలోకి వెళ్లాలని మండిపడ్డారు. ప్రధాని అంటే దేశానికి ప్రాతినిథ్యం వహించాలని, కానీ ఒక పార్టీకి కాదని విమర్శించారు. ఎన్సీపీ నేతలపై కేసులు ఉంటే ప్రభుత్వంలో ఎలా చేర్చుకున్నారని ప్రశ్నించారు. పివి నరసింహారావు, మన్మోహన్ హాయంలో ఎంపిలు తమ నియోజకవర్గ సమస్యలపై సమావేశాల్లో మాట్లాడేవారని ఇప్పుడు అలాంటిదేమీ లేదన్నారు. సంప్రదింపులు లేకుండానే నిర్ణయాలు జరిగిపోతున్నాయని, ఇది అప్రజాస్వామికమన్నారు. పార్టీ గుర్తును ఎవరూ లాక్కోలేరని, నాయకులు, కార్యకర్తలు దాని గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. మీరు నన్ను గురువు అంటున్నారు. నేనే మీకు స్ఫూర్తి అంటున్నారు. అలాంటప్పుడు తనను ఎలా నిర్లక్ష్యం చేశారని నిలదీశారు.

## అమెరికాలో పోలీసు దాష్టీకం - మహిళను

### కిందపడేసి కాలితో అదిమిపట్టి దాడి చేసిన పోలీస్



**వాషింగ్టన్, జులై 5:** అగ్రరాజ్యం అమెరికాలో మరోసారి జార్జ్ ఫ్లాయిడ్ తరహా ఘటన చోటుచేసుకుంది. భర్త అరెస్టును వీడియో తీసిన ఓ మహిళపై పోలీసులు దుర్మార్గంగా ప్రవర్తించారు. ఆమె ఫోన్ లాక్కుని నేలపైకి తోసి, మోకాలితో అదిమిపట్టి దాడి చేశారు. అంతటితో ఆగకుండా ఆమె కళ్లలో పెప్పర్‌స్ప్రే కొట్టారు. ఈ దిగ్భ్రాంతికర ఘటన కాలిఫోర్నియాలో చోటుచేసుకుంది. లాస్‌ఏంజిల్స్ లోని లాంకాస్టర్ ప్రాంతంలో వింకో గ్రాసరీ స్టోర్ బయట జూన్ 24న ఘటన చోటుచేసుకుంది. ఈ స్టోర్‌లో దొంగతనం చేశారన్న ఆరోపణలతో ఓ నల్లజాతి దంపతులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే తమను తప్పుడు కేసులో ఇరికించారని ఆ జంట ఆరోపించింది. ఈ క్రమంలోనే భర్త చేతికి పోలీసులు సంకెళ్లు వేస్తుండగా ఆ తతంగాన్ని ఆయన భార్య తన ఫోన్లో రికార్డ్ చేసింది. ఇది చూసిన ఓ పోలీస్ అధికారి వెంటనే ఆమె వద్దకు దూసుకెళ్లి ఆమె చేతిలోని ఫోన్‌ను లాక్కుని ఆమెను లాక్కెళ్లి నేలపైకి తోసేశాడు. ఆమె ఎక్కడికీ వెళ్లకుండా మెకాలితో అదిమిపట్టి దారుణంగా ప్రవర్తించాడు. ఆ తర్వాత తన వద్ద ఉన్న పెప్పర్ స్ప్రేను ఆమె కళ్లల్లో కొట్టారు. దీంతో తీవ్ర మంటతో ఆమె విల విలలాడింది. కళ్లముందే తన భార్యను హింసించడం చూసి ఆవేదనకు గురై ఆమె భర్త ఆమెను ఏం చేయొద్దు ఆమె క్యాన్సర్‌తో బాధపడుతుంది అంటూ పోలీసులను ప్రాధేయపడ్డాడు. ఈ ఘటనను స్థానికులు వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో ఇది కాస్త వైరల్ అయింది. దీనిపై లాస్‌ఏంజిల్స్ కౌంటీ షెరిఫ్ విభాగం ఓ ప్రకటన విడుదల చేసింది. ఘటనపై ప్రస్తుతం దర్యాప్తు జరుగుతోందని, అందువల్ల దీనిపై ఇప్పుడు ఎలాంటి స్పష్టతనివ్వలేమని తెలిపింది. పోలీసులు ప్రజలను ఎప్పుడూ గౌరవించాలి. వారితో మర్యాదగా వ్యవహరించాలి. ఈ నిబంధనలను పాటించని సిబ్బందిపై మేం తప్పక చర్యలు తీసుకుంటాం. ఈ ఘటనలో పారదర్శకంగాఉండేందుకు సదరు పోలీస్ అధికారి బాడీక్యామ్ వీడియోను కూడా విడుదల చేశాం అని కౌంటీ షెరిఫ్ విభాగం వెల్లడించింది. కొన్ని కారణాల దృష్ట్యా ఘటనకు పాల్పడిన పోలీసు అధికారుల వివరాలను బయటపెట్టలేదు. అయితే వారిని ప్రస్తుతానికి ఫీల్డ్ విధుల నుంచి తప్పించి దర్యాప్తు జరుపుతున్నట్లు అధికారులు వెల్లడించారు. కాగా 2020లో మినియాపోలీస్ నగరంలో పోలీసుల కర్కశత్వానికి ఆఫ్రో, అమెరికన్ జార్జ్ ఫ్లాయిడ్ మరణించిన విషయం తెలిసిందే. కస్టడీలో ఉన్న అతడిపై ఓ పోలీసు దాడి చేసిన అతడి మెడను మోకాలితో అదిమిపట్టాడు. దీంతో ఊపిరాడక జార్జ్ మృతిచెందాడు. ఈ ఘటన అప్పట్లో సంచనం సృష్టించింది. ఫ్లాయిడ్ మరణానికి జాతి వివక్షే కారణమని పెద్ద ఎత్తున విమర్శలు వ్యక్తమయ్యాయి.

## తీస్ హజారి కోర్టులో న్యాయవాది కాల్పులు



**న్యూఢిల్లీ,జులై 5:** దేశరాజధానిలోని తీస్‌హజారి కోర్టు పశ్చిమ విభాగంలో న్యాయవాదులే కాల్పులకు తెగబడ్డారు. పార్కింగ్ ఛాంబర్లపరంగా చెలరేగిన వివాదం చివరకు కాల్పులకు దారితీసింది. ఈ సంఘటనతో న్యాయవాదులమధ్య రెండు చీలికలు ఏర్పడ్డాయి. మనిష్‌శర్మ అనే న్యాయవాది తనవద్ద ఉన్న పిస్టల్‌తో కాల్పులు జరిపినట్లు తేలింది. ఈ న్యాయవాది తీస్‌హజారి కోర్టులోని న్యాయవాదుల సంఘానికి సీనియర్ వైస్‌ప్రెసిడెంట్‌గా ఉన్నారు. తనతో ఉన్న కార్యదర్శి అతుల్‌శర్మతో తనకు కేటాయించిన ఛాంబర్, పార్కింగ్ అంశాలపై వివాదం చెలరేగి ఆతర్వాత కాల్పులకు దారితీసింది. బార్‌కౌన్సిల్ ఢిల్లీఛైర్మన్ కెకె మనన్ ఈ సంఘటనను తీవ్రంగా ఖండించారు. సమగ్ర విచారణ జరుపుతామని, ఆయుధాలకు లైసెన్స్ ఉన్నదీ లేనిదీ కూడా విచారణచేస్తామని తెలిపారు. లైసెన్సులు ఉన్న ఆయుధాలే అయినా కూడా ఏ ఒక్క న్యాయవాది లేదా ఏ ఒక్కరు కూడా కోర్టు ప్రాంగణంలోనికి తుపాకులతో ప్రవేశించకూడదని నిబంధనలున్నాయన్నారు. అలాగే మనిష్‌శర్మ లైసెన్సును సస్పెండ్‌చేస్తున్నట్లు ఢిల్లీ బార్‌కౌన్సిల్ వెల్లడించింది. ఢిల్లీ జాయింట్ సిపి సెంట్రల్ రేంజ్ పర్మసిత్యా మాట్లాడుతూ అన్నికోణాల్లోను దర్యాప్తుచేస్తామని, ఎవ్వరినీ ఇప్పటివరకూ అదుపులోకి తీసుకోలేదని తెలిపారు. కోర్టు ఆవరణలోనికి ఆయుధాలు ఎలా వచ్చాయన్న అంశంపై ముందు ఆరాతీస్తున్నట్లు తెలిపారు. గతంలోజరిగిన సంఘటనల్లో కనీసం ఇద్దరు తీవ్రగాయాలపాలయ్యారు. వీరిలో ఒక మహిళ కూడా ఉంది. ఢిల్లీలోని సాకేత్ కోర్టులో ఈసంఘటన చోటుచేసుకుంది. ఢిల్లీపోలీస్, క్రైమ్‌బ్రాంచ్ ఇందుకు సంబంధించి కాల్పులు జరిపిన నిందితుడిని సాకేత్ కోర్టు ఆవరణలోనే అరెస్టుచేసారు. అయితే తీవ్రంగా గాయపడిన మహిళ అనేక మోసం చేసిన కేసులు ఉన్నాయని, కాల్పులుజరిపిన రాజేంద్రఝా సాకేత్‌కోర్టులో న్యాయవాది అనికాల్పులుజరిపిన సమయంలో న్యాయవాది యూనిఫాంలోనే ఉన్నాడని పోలీసులు తెలిపారు.

## జపొరిజియా అణువిద్యుత్ కేంద్రంలో పేలుళ్లకు రష్యా కుట్ర!

**కీవ్, జులై5:** ఐరోపాలోనే అతిపెద్ద అణువిద్యుత్ కేంద్రమైన జపొరిజియాలో పేలుళ్లను జరిపేందుకు రష్యా దళాలు ప్రయత్నిస్తున్నాయని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఆరోపించారు. అణు రియాక్టర్‌కు అత్యంత సమీపంలోనే పేలుడు పదార్థాలను అమర్చాయని వెల్లడించారు. నీపర్ నది ఒడ్డున ఉన్న ఈ నగరం ప్రస్తుతం రష్యా దళాల ఆధీనంలో ఉన్న విషయం తెలిసిందే. ఇక్కడి అణుకేంద్రంలో పేలుడు పదార్థాలను పోలిన వస్తువులను ప్లాంట్ పైకప్పునకు అమర్చినట్లు ఓ ఆంగ్లపత్రిక కథనాన్ని ఉటంకిస్తూ జెలెన్‌స్కీ పేర్కొన్నారు. వీటిని పవర్ యూనిట్లకు అత్యంత సమీపంలోనే అమర్చారన్నారు. ఇంటెలిజెన్స్ సమాచారం ఆధారంగా తాను ఈ విషయం చెబుతున్నట్లు వెల్లడించారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్‌తో భేటీ అనంతరం ఈ వ్యాఖ్యలు చేశారు. ఆ ప్లాంట్‌కు పొంచి ఉన్న అతిపెద్ద ముప్పు రష్యానే అని జెలెన్‌స్కీ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అణుకేంద్రం నుంచి



రేడియేషన్‌ను లీక్ చేసే ముప్పు కూడా పొంచి ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు ఉక్రెయిన్ సైన్యం కూడా ఇటు వంటి ప్రకటనే చేసింది. అణుప్లాంట్‌లోని మూడు, నాలుగు రియాక్టర్ల లోని పైభాగంలో పేలుడు పదార్థాలు అమర్చినట్లు వెల్లడించింది. భవిష్యత్తు ఈ పరిణామాలను ఎదుర్కొనడానికి సిద్ధంగా ఉండాలని హెచ్చరించింది. ఈ అణు రియాక్టర్లను వారే ధ్వంసం చేస్తారు.

# రైతుల సొమ్ము స్వాహాచేస్తున్న వైఎస్సార్సీ నేతలు

## రైతుబీమా పరిహారం పంపిణీలో చిన్నచూపు

### కడప, కర్నూలు జిల్లాలకు ఎక్కువ పరిహారం, మిగిలిన జిల్లాల రైతులకు అన్యాయం

### ప్రభుత్వం సమాధానం చెప్పాలి: మాజీ మంత్రి ఆలపాటి డిమాండ్



**అమరావతి, జూలై5, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్నికలకు ముందు రైతుని రాజుని చేస్తానని, రైతు భరోసా కేంద్రాలతో వ్యవసాయాన్ని పండగలా మారుస్తానని గొప్పలు చెప్పిన జగన్‌రెడ్డి, నాలుగేళ్ల పాలనలో కేంద్రప్రభుత్వం ఇచ్చే రైతుభరోసా సొమ్ముపంపిణీకి బటన్ నొక్కటానికే పరిమితమయ్యారని తెదేపా సీనియర్ నేత, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విమర్శించారు. బుధవారం తెదేపా జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. .గతంలో పంటల బీమా కింద చంద్రబాబు ప్రభుత్వం రైతులకు రూ.4,700 కోట్లు చెల్లించిందని అన్నారు. జగన్‌రెడ్డి ప్రభుత్వంలో 9 పర్యాయాలు రైతులు పంటలను నష్టపోయినా , 50 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నా, రైతులకు అందిన సాయం అరకొరే అని అన్నారు. ప్రకాశంజిల్లా ముండ్లమూరు మండలం, పసుపుగల్లు గ్రామంలో భానుమొక్కల లక్ష్మిరెడ్డి అనే రైతు ఎకరా 15 సెంట్లలో వరిసాగు చేసి నష్టపోయాడని, ఆ రైతుకి జగన్ ప్రభుత్వమిచ్చిన పంటనష్ట పరిహారం కేవలం రూ.36.50 పైసలు అని అన్నారు. అదే గ్రామానికి చెందిన పిచ్చయ్య అనే రైతుకి 2 ఎకరాలకు రూ.64 పరిహారం ఇచ్చారన్నారు.. జగన్ ఆయన ప్రభుత్వం ఎకరా వరిపైరుకి ఇచ్చిన పరిహారంతో కేజీ బియనం కూడ రావటం లేదన్నారు. ఈ విషయం జగన్‌రెడ్డికి తెలియదా ? అని ప్రశ్నించారు. అయ్యోలక్ష్మణా అని రాష్ట్ర రైతాంగం ప్రకృతి విపత్తులకు గురై అలమటిస్తుంటే, జగన్‌రెడ్డి ఎంతమంది రైతులకు న్యాయం చేశారని అన్నారు.. రాష్ట్రంలో 21 జిల్లాల్లో అరకొరగానే పంటల బీమా పరిహారం అందించారని అన్నారు.. 9 జిల్లాల్లో రూ.కోటి లోపు మాత్రమే ఈప్రభుత్వం చెల్లించిందని అన్నారు. కడప, కర్నూలు జిల్లాలకు మాత్రమే సిఎం పంటల బీమా సాయం అందించి, మిగతా జిల్లాల రైతాంగాన్ని చిన్నచూపు చూడటం ఎంతవరకు సబబు అని అన్నారు. ఏవిధమైన అంచనాలు, లెక్కలతో ఆ రెండు జిల్లాలకు వాతా వరణ అధారిత, దిగుబడి ఆధారిత పంటల బీమా పరిహారం సిఎం అందించారని అన్నారు. ఈ-క్రాప్ వివరాల్లో అధికారులు చూపుతున్న పంటలు ఒకలా ఉంటే, క్షేత్రస్థాయిలో రైతులు సాగుచేస్తున్న పంటలు మరోలా ఉంటున్నాయని అన్నారు. రెవెన్యూ, వ్యవసాయ అధికారులతో సంబంధం లేకుండా ఎవరు ఈక్రాప్ నమోదు చేస్తున్నారు? రాష్ట్రంలో లేని రైతుల పేర్లు ఈ క్రాప్‌లో నమోదుచేస్తూ న్యాయంగా రైతులకు దక్కాల్సిన సొమ్మును ఎవరు దిగమింగుతున్నారో సిఎంకు తెలియదా? అని ప్రశ్నించారు. జగన్ ప్రభుత్వం అప్పుల్లో కూరుకుపోతూ, నాలుగేళ్లలో 98శాతం రైతు కుటుంబాలను అప్పుల ఊబిలో పడేసిందన్నారు. ఒక్కో రైతు తలసరి అప్పు రూ.2.45 లక్షలకు చేర్చిందని అన్నారు. రోజు రోజుకీ రైతు పరిస్థితి దిగజారి పోవటానికి జగన్‌రెడ్డి చేతగానితనంకారణమన్నారు. ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల ధరలు పెరిగిపోయి, రైతులు దిక్కుతోచని స్థితిలో ఉంటే సాయం ఏ మూలకన్నారు.

## చంద్రబాబు మూసివేసిన చిత్తూరు డెయిరీని జగన్ పునరుద్ధరించారు

### - ఎంపి విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, జూలై 5, ప్రభాతవార్త** ప్రయోజనాలు కోసం తెలుగుదేశం పాలకులు నిర్లక్ష్యం చేసి మూసివేసిన వాటిని తిరిగి ప్రాణం పోసి సీఎం జగన్ పునరుద్ధరిస్తున్నారని రాజ్యసభ సభ్యులు వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. సోషల్ మీడియా వేదికగా బుధవారం ఆయన పలు అంశాలు వెల్లడించారు. ప్రజలకు ఆరోగ్యపరంగా ఎంతగానో ప్రయోజనం చేకుర్చే 108అంబులెన్స్ లు చిత్తూరు డెయిరీని చంద్రబాబు మూసివేస్తే వాటిని జగన్మోహన్‌రెడ్డి తిరిగి పునరుద్ధరించారని అన్నారు. కొంతమంది రైతు వ్యతిరేకులు 2003లో టీడీపీ హయాంలో హెరిటేజ్ డెయిరీ ప్లాంట్ యాజమాన్యానికి లబ్ధిచేకూర్చేందుకు మూసివేసిన చిత్తూరు డెయిరీ పరిశ్రమను పునరుద్ధరించడం వల్ల ప్రయోజనం ఏయిటని అవగాహన లేమితో అడుగుతున్నారని అన్నారు. అక్కడ అమూల్ సంస్థ 380కోట్లు పెట్టుబడితో భారతదేశంలోనే అతిపెద్ద ఐస్‌క్రీం తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేస్తోందని 5వేల మందికి ప్రత్యక్ష ఉద్యోగాలు 2లక్షల మందికి పరోక్ష ఉపాధి 25లక్షల మంది పాల ఉత్పత్తి దారులకు మెరుగైన ఆదాయం అందు తుందని అన్నారు. దీంతో చిత్తూరులో పాడిపరిశ్రమ తిరిగి పుంజుకుంటుందని అన్నారు. చిత్తూరు జిల్లా తిరుగు ప్రయాణంలో సమస్యలు చెప్పుకున్న బాధితులకు సత్వరమే ప్రభుత్వం సాయం చేయాలని సీఎం జగన్మోహన్‌రెడ్డి అధికారులకు ఆదేశించారని అన్నారు.

## రాష్ట్ర బిజెపి పగ్గాలు మహిళా నాయకురాలికి ఇవ్వటం అభినందనీయం

### మీడియా ప్రతినిధి కోలా ఆనంద్


**శ్రీకాళహస్తి,జూలై 5 ప్రభాతవార్త** ఆంధ్ర రాష్ట్రంలో బిజెపి పార్టీని విజయపథంలో నడుపుటకు, సమర్ధవంతులైన, 9 సంవత్సరాలు పార్టీలో జవాబుదారి తనంతో పనిచేసిన మహిళా నాయకురాలికి మొదటి సారి జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా, అమిత్‌షాలు ప్రధానిని ఒప్పించి పగ్గాలు అప్పగించటం శుభపరిణామని రాష్ట్ర బిజెపి మీడియా ప్రతినిధి కోలా ఆనంద్‌కుమార్ అన్నారు. బుధవారం శ్రీకాళహస్తిలో కొత్తగా నియమించబడిన అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధరేశ్వరి దేవి ఫ్లేక్సీలు కళ కళ లాడాయి. ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతూ కోలా ఆనంద్‌కుమార్ భారీ ఎత్తున ఫ్లేక్సీలు ఏర్పాటు చేసారు.రాష్ట్ర పార్టీలోనూ, అలాగే కేంద్ర మంత్రిగా పురంధరేశ్వరి దేవి సమర్ధవంతంగా పని చేసారన్నారు. పట్టుదల, జవాబుదారి తనంతో వ్యవహారించే పురంధరేశ్వరి దేవికి రాష్ట్ర పగ్గాలు అప్పగించటం రాబోవు ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపి జెండాను ఎగురవేయటానికి ప్రయత్నిస్తున్నారని వివరించారు.రాబోవు ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పార్టీ అధిష్టానం ప్రతిష్టాత్మకమైన అధ్యక్ష పగ్గాలను మొట్టమొదటి సారి ఓ మహిళలకు అందించటం అభినందనీయం అన్నారు.రాష్ట్రంలో రానున్న రోజుల్లో పార్టీ బలమైనదిగా ఎదగగలదన్నారు. నేడు రాష్ట్రంలో సత్యకుమార్,సిఎం రమేష్, వెంకటేష్,సుజనా చౌదరి లాంటి మహామహులున్నారన్నారు. అందరి నాయకత్వంలో రాబోవు రోజులో రాష్ట్రంలో బిజెపి జెండాను ఎగురవేయటానికి బిజెపి కేంద్ర నాయకత్వం పకడ్బందీగా నిర్ణయాలు తీసుకుంటుందన్నారు.



దేశంలో బిజెపి హవా సాగుతుంది: భారత దేశంలో ప్రధాని నరేంద్ర మోది చరిష్మా పెరుగుతుందని అమిత్‌షా, జెపినడ్డాల సారధ్యంలో పార్టీ విజయపథంలో నడుపుటకు అన్ని చర్యలు తీసుకుంటున్నారన్నారు. దక్షిణాది రాష్ట్రాల్లో ఆంధ్ర ప్రదేశ్‌తో బోణి కొట్టడానికి పార్టీ బాధ్యతలను దగ్గుపాటి పురంధరేశ్వరి దేవికి అప్పగించారని కోలా ఆనంద్ వివరించారు.నియమనిబద్దతో పని చేసే జవాబుదారి తనం పురందరేశ్వరి దేవికి ఉందన్నారు.ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర కార్యదర్శి కండ్రిగ ఉమ, నియోజకవర్గ కో కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి పట్టణాధ్యక్షుడు గరికపాటి రమేష్‌బాబు, మండలాల అధ్యక్షులు నాగరాజు, వేదాం కృష్ణయ్య వివిధ స్థాయిలో నాయకులు పాల్గొన్నారు.

## దేశం, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి

### - శ్రీనివాస చతుర్వేద హవనం ముగింపులో టిటిడి ఇఒ ధర్మారెడ్డి



**తిరుమల,జులై 5ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో రాష్ట్రంలోనే తొలిసారిగా వారంరోజులపాటు నిర్వహించిన శ్రీనివాస చతుర్వేద హవనం దేశం,రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని శ్రీవేంకటేశ్వరస్వామిని వేడుకుంటూ జరిపించినట్లు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. దేశ ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు చెప్పారు. తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనంలో వారంరోజులపాటు 32మంది రుత్వికులతో ప్రతిరోజూ ఉదయం నాలుగు వేదాలను పారాయణం చేశారని తెలిపారు. సాయంత్రం ప్రముఖ పండితులతో ధార్మిక ప్రవచనాలు,ఎస్వీ సంగీత కళాశాల ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారన్నారు. వారంరోజుల సదస్సు బుధవారం మధ్యాహ్నం మహాపూర్ణాహుతితో శాస్త్రోక్తంగా ముగిసింది. ఈ సందర్భంగా ఇఒ ధర్మారెడ్డి మాట్లాడుతూ లోకకల్యాణం కోసం నిర్వహించిన ఈ హవనంలో తిరుపతివాసులు విశేషంగా పాల్గొన్నారని ,చతుర్వేద హవనాన్ని చక్కగా నిర్వహించిన అధికారులు, పండితులు, రుత్వికులకు కృతజ్ఞతలు తెలిపారు. ధర్మప్రచారంలో భాగంగా శ్రీవేంకటేశ్వర ఉన్నత వేదాధ్యయన సంస్థ ఆధ్వర్యంలో చతుర్వేద హవనం నిర్వహించడం, భక్తులు వీక్షించి పునీతులయ్యారని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ప్రాంతాల్లో ఇలాంటి హవనాలు నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, జెఇఒ సదాభార్గవి, చతుర్వేద హవనం మార్గదర్శకుడు చిర్రావూరి శ్రీరామశర్మ, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, హిందూ ధర్మప్రచార పరిషత్ కార్యదర్శి శ్రీనివాసులు, ఇన్‌ఛార్జి ప్రోగ్రామింగ్ అధికారి ప్రశాంతి, వేదాధ్యయనసంస్థ ప్రాజెక్టు అధికారి డాక్టర్ఆకెళ్ళవిభీషణశర్మ ,భక్తులు పాల్గొన్నారు.

## నిబద్ధతతో వైద్య సేవలు అందించండి

### - రైల్వే ప్రిన్సిపాల్ సిఎండి డాక్టర్ సికె.వెంకటేశ్వర్లు

**గుంతకల్లు రైల్వే, జులై 5 ప్రభాతవార్త** రాయలసీమలోని ఏకైక డివిజనల్ రైల్వే ఆసుపత్రి అయిన, గుంతకల్లు రైల్వే డివిజనల్ ఆసుపత్రి వైద్యులు, పారామెడికల్ సిబ్బంది రైల్వే కార్మికుల, కార్మిక కుటుంబాల ఆరోగ్యమే ధ్యేయంగా సమన్వయంతో, నిబద్ధతతో కలిసి వైద్య సేవలు అందించాలని దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపాల్ చీఫ్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ సికె.వెంకటేశ్వర్లు కోరారు. వార్షిక తనిఖీల్లో భాగంగా బుధవారం ఆయన గుంతకల్లుకు విచ్చేశారు. ఈ సందర్భంగా డిఆర్ఎం కె.వెంకటరమణరెడ్డి, అదనపు డిఆర్ఎంలు సూర్యనారాయణ, సుధాకర్‌లను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. స్థానిక రైల్వే ఆసుపత్రిలోని ఆపరేషన్ థియేటర్ ఐసియు, వివిధ విభాగాలకు చెందిన వార్డులను, ఓపిడి బ్లాక్‌లను తనిఖీలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సమీక్ష సమావేశాన్ని ఆయన మాట్లాడుతూ.. గుంతకల్లు డివిజనల్ రైల్వే ఆసుపత్రి తిరుపతిలోని సబ్ డివిజన్ ఆసుపత్రితోపాటు డివిజన్‌లోని ఆరోగ్య కేంద్రాల పనితీరును, రోగులకు సంబంధించిన గణాంకాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక రైల్వే ఆసుపత్రిలో ఇటీవల కాలంలో చోటుచేసుకున్న వైఫల్యాలకు సంబంధించిన వివరాలపై ఆరా తీశారు. వైద్యులు, పారామెడికల్ సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్న సమయంలో, ఆలస్యం వహించకుండా నిత్యం అప్రమత్తంగా ఉంటూ మానవ స్పృహతో, బాధ్యతాయుతంగా ఎలాంటి ఇగోలకు, పట్టింపులకు తావివ్వకుండా ఎవరి విధులను వారు సవ్యంగా, సక్రమంగా నిర్వర్తిస్తూ రైల్వే ఆసుపత్రికి వచ్చే కార్మికుల, కార్మిక కుటుంబాలను కించపరిచే విధంగా, దురుసుగా విసుగించుకోకుండా, హర్ట్ అయ్యే విధంగా మాట్లాడకుండా, సకాలంలో స్పందించి వైద్య సేవలు అందించి ప్రాణాలు కాపాడవలసిన బాధ్యత ఎంతైనా ఉందని గుర్తు చేశారు. కార్యక్రమంలో సిఎంఎస్ ప్రభావతి గజలక్ష్మి, రైల్వే ఆసుపత్రి వైద్యులు డిఎంఓ మురళీమోహన్, శశికాంత్‌రెడ్డి, మధు కుమార్, పలువురు వైద్యులు, ఎఎన్ఓ ఈశ్వరమ్మ, చీఫ్ మ్యాట్రన్‌లు సుదర్శనమ్మ, సబిత, విజయలక్ష్మి, పద్మావతి, జిజి.థామస్, సిఎంఎస్ కార్యాలయ చీఫ్ ఆఫీసు సూపరింటెండెంట్ జహంగీర్ బాషా, కార్యాలయం సిబ్బంది, పారామెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. దాదాపు ఐదు వేలమంది రైల్వే కార్మికులు గల గుంతకల్లు డివిజన్ ప్రధాన కేంద్రంలోని, స్థానిక డివిజనల్ రైల్వే ఆసుపత్రిలో గత కొన్ని నెలలుగా అత్యంత కీలకమైన జనరల్ సర్జన్, గైనకాలజిస్ట్ వంటి వైద్యుల పోస్టులు ఖాళీగా ఉండడం వల్ల కార్మికులు, కార్మిక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారని పేర్కొంటూ ఇటీవల కాలంలో చోటుచేసుకున్న వైఫల్యాలను దక్షణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ ప్రతినిధి బృందం పిసిఎండి డాక్టర్ వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకెళ్లింది. రైల్వే కాలనీలకు సంబంధించి సిహెచ్ఐ కార్యాలయంలో 120 మంది సఫాయి కార్మికుల అవసరం ఉండగా 80 శాతం పోస్టులను భర్తీ చేయకుండా రద్దు చేయడంతో ప్రభుత్వం కేవలం 22 మంది సఫాయి సిబ్బంది మాత్రమే పనిచేస్తున్నారని, కాంట్రాక్టు నిర్ణీతకాల వ్యవధి దాటిపోవడం, రెన్యూవల్ చేయకపోవడం వల్ల రైల్వే కాలనీలలో చెత్త, చెదారం పేరుకుపోవడంతో అపరిశుభ్రత పరిస్థితుల్లో రైల్వే కార్మిక కుటుంబాలు దుర్గంధల మధ్య జీవనం సాగిస్తున్నారన్నారు.



## దుర్గమ్మకు సారె సమర్పణలో భక్తుల సందడి

**ఇంద్రకీలాద్రి, జులై 5, ప్రభాతవార్త :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో కొలువైన శ్రీ కనకదుర్గమ్మకు, ఆషాడ మాసం పవిత్ర సారె సమర్పించుటకు బుధవారం విజయవాడ, ఆర్యవైశ్య బృందం 200 మంది, కృష్ణలంక నుండి శ్రీ సాయితీ డ్రస్సెస్ బృందం 150 మంది, విజయవాడ దుర్గ బృందం 100 మంది, ఇతర బృందాలు మొత్తం 1900 మందికి పైగా భక్తులు రాగా ఇంద్రకీలాద్రి ట్రస్టుబోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు, సభ్యులు బుద్దా రాంబాబు, కట్టా సత్తయ్య, కేసరి నాగమణి మరియు అధికారులు, ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ, వైదిక సిబ్బంది, అర్చకులు మరియు దేవస్థాన సిబ్బంది వారిని ఆలయ మర్యాదలతో స్వాగతించి పవిత్ర సారె సమర్పణ అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం చేయగా అమ్మవారి దర్శనానంతరం, ప్రసాదము, శేషవస్త్రము, అమ్మవారి చిత్రపటము అందచేశారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో నిరంతర అన్నదాన సేవకు విరాళముగా విజయవాడ, రామవరప్పాడు బడేవారి వీధికి చెందిన ఎ.కళ్యాణ్ సాయి సంతోష్ రూ.1,11,116/-లు విరాళమును రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ'లకు అందచేయగా, దాతలకు అమ్మవారి దర్శనానంతరం వేదపండితులు వేదాశీర్వచనం చేయగా అమ్మవారి ప్రసాదములు, శేషవస్త్రం అందచేశారు.

## కర్ణాటకలో సమాంతర కాలువకు అనుమతి ఇవ్వాలి

### - సిపిఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్

**అనంతపురం, జులై 5 ప్రభాతవార్త బ్యూరో** ఎపి రైతుల ఆయకట్టుకు నిర్దేశించిన సాగునీరు సక్రమంగా రాకపోవడం కేంద్ర ప్రభుత్వం తప్పిదమని సీపీఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్ విమర్శించారు. తుంగభద్ర నుంచి ప్రతి ఏటా సముద్రంలోకి వదులుతున్న వరద నీటిని ఆయకట్టు ప్రాంతాలకు తరలించేందుకు కర్ణాటక నుంచి ఎపికి సమాంతర కాలువ నిర్మాణానికి ఆ ప్రభుత్వం అనుమతి ఇవ్వాలని, కర్ణాటకలో అక్రమంగా చేపట్టిన అప్పర్ భద్రా, నవలి ప్రాజెక్టు నిర్మాణం ఆపాలని సిపిఐ, రైతు సంఘం ఆధ్వర్యంలోబుధవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ఎన్జీఓ హోంలో ఎపి రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లికార్జున అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్, కడప జిల్లా సీపీఐ కార్యదర్శి గాలి చంద్ర, బళ్లారి జిల్లా కార్యదర్శి ఆదిమూర్తి, సీపిఎం అనంతపురం జిల్లా కార్యదర్శి రాంభూపాల్, న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆదిమూర్తి, సీపీఎం అనంతపురం జిల్లా కార్యదర్శి రాంభూపాల్, న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఇండ్ల ప్రభాకర్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ. తుంగభద్రా జలాశయం నుంచి బళ్లారి, రాయచూర్, అనంతపురం, కర్నూలు, కడప జిల్లాలకు బచావత్ ట్రిబ్యునల్ తీర్పు ఆయకట్టును నిర్దేశించిందని కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వ తప్పిదాలతో అందుకు కేటాయించిన నిఖర జలాలు ఏనాడూ సక్రమంగా రావడం లేదని ఏకరువు పెట్టారు. హెచ్ఎల్‌సి కెనాల్‌ను ఆధునీకరించక పోవడం, పూడికతీత లోపంతోపాటు కెనాల్‌కు ఇరువైపులా భారీగా గండ్లు ఏర్పడటంతోనే నీరు సక్రమంగా రావడం లేదన్నారు. అప్పర్ భద్ర ప్రాజెక్టు నిర్మాణం జరిగతే తుంగభద్ర జలాశయంలోకి చుక్క నీరు చేరదని దీంతో రాయచూరు, బళ్లారి, అనంతపురం, కర్నూలు, కడప జిల్లాల ఆయకట్టు ప్రాంతాలు ఎడారిగా మారుతాయని ఆవేదన వెలిబుచ్చారు. దీనికి ప్రత్యామ్నాయంగా ప్రతి ఏటా సముద్రంలోకి వదులుతున్న నీరు ఆయకట్టు ప్రాంతాలకు తరలించేందుకు సమాంతర కాలువ అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత 60 సంవత్సరాలుగా తుంగభద్రా నుంచి ప్రతి ఏటా వందల టిఎంసిల నీరు వృథాగా సముద్రంలోకి వదులుతున్నారని స్పష్టం చేశారు. గత ఏడాది 513 టీఎంసీల వరద నీరు సముద్రంలోకి వృథాగా వదలడమే ఇందుకు నిదర్శనమని ఏకరువు పెట్టారు. తుంగభద్ర నుంచి వరద నీరు వృథాగా సముద్రంలోకి వదలకుండా ఆయకట్టు ప్రాంతాలకు తరలించేందుకు తుంగభద్ర వరద సమాంతర కాలువ నిర్మాణం జరగాల్సిందేనని జగదీష్ పేర్కొన్నారు. జిల్లా కార్యదర్శి జాఫర్ మాట్లాడుతూ.. తుంగభద్ర జలాశయంపై అప్పర్ భద్రా నిర్మిస్తే బళ్లారి జిల్లాతోపాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రాయలసీమ జిల్లాలకు తీవ్ర నష్టం కలుగుతోందన్నారు. నీటి కేటాయింపుల్లో భాగంగా తుంగభద్ర నుంచి ఏపికి కేటాయించిన 32 టీఎంసీల నీరు ఏనాడూ సక్రమంగా వచ్చిన దాఖలాలు లేవని అసహనం వ్యక్తం చేశారు. భావితరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సాగుత్రాగునీటి కోసం ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. నీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని బళ్లారి, రాయచూర్, కర్నూలు, కడప జిల్లాలో అన్ని వామపక్ష, ప్రతిపక్ష, ప్రతిపక్ష పార్టీలు, రైతు ప్రజా సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహిం చాలని, సీఎం జగన్ ఈ నెల 8న కళ్యాణదుర్గం రానున్న నేపథ్యంలో ఆయనను కలసి సమాంతర కాలువ ఉప యోగాన్ని వివరిం చేందుకు సమావేశంలో సిపిఐ జాఫర్ తీర్మాణాన్ని ప్రవేశ పెట్టారు. దీంతో జాఫర్ ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని రౌండ్ టేబుల్ సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గోవిందు, ప్రధాన కార్యదర్శి చిన్నప్ప యాదవ్, కార్యనిర్వహక కార్యదర్శి వన్నారెడ్డి, సీపీఎం అనుబంధం రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రామకృష్ణరాజారెడ్డి, నాగరాజు, రాజేష్‌గౌడ్, నాయకులు మనోహర్, రవీంద్ర, రమేష , శ్రీకాంత్, రాము, నీళ్లపాల రామకృష్ణ, అల్లిపిర, టిడిపి నాయకులు నాయుడు, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



రౌండ్ సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ నాయకులు

## అడుగడుగునా గేట్లు - భక్తులకు తప్పని ఇక్కట్లు

### - ఇదీ శ్రీకాళహస్తీశ్వరాలయంలో పరిస్థితి

**శ్రీకాళహస్తి,జూలై 5 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో క్యూలైన్ల రూపు రేఖలు మారాలి. అడుగడుగునా గేట్ల సంప్రదాయానికి స్వస్తి పలకాలి. సుదర్శనానికి అవసరమైన చర్యలు తీసుకోవాలి. అధికారుల ఆనాలోచిత నిర్ణయాలతో భక్తులు తిప్పలు పడుతున్నారు. అనాలోచిత విధానాలతో అధికారులు తీసుకున్న నిర్ణయాలతో ఏదైనా జరిగితే చిరుద్యోగుల్ని బాధ్యుల్ని చేస్తున్నారు. తిరుమలు, షిరిడి సాయి మందిర్‌కు రోజూ వేలాది మంది భక్తులు వస్తున్నా ఎక్కడా ఇబ్బంది లేకుండా దర్శనాలు చేసుకుంటున్నారు. కానీ శ్రీకాళహస్తీశ్వరాలయంలో పారదర్శకత, జవాబుదారి తనం,క్రమశిక్షణ పేరుతో ఇఒలు అడుగడుగునా గేట్లు ఏర్పాటు చేస్తున్నారు.కానీ దళారుల దందా మాత్రం రోజు రోజుకు పెచ్చుపెరిగి పోతుంది. దాంతో భక్తుల తిప్పలు వర్ణనాతీతంగా మారింది. శ్రీకాళహస్తీశ్వరాలయంలో దళారుల కట్టడికి అడుగడుగునా గేట్లు ఏర్పాటు చేసారు.అధికారులు ఒక దారి కట్టడి చేస్తే దళారులు వంద దారుల్లో తమ దందాను సాగిస్తున్నారు. అధికారుల నిర్ణయాలు చిరుద్యోగులకు ఇబ్బందిగా మారింది. గతంలో ఒకే గేటు ఉండేది.కానీ నేడు అడుగడుగునా గేట్లు ఏర్పాటు చేసారు.దక్షిణ గోపురం నుంచి అద్దాల మండపం, కంచుగడప,దక్షిణామూర్తి,అలంకార మండపం,ధ్వజస్థభం, నటరాజస్వామి ఆలయం,అమ్మవారి ఆలయం వద్ద ఇలా రక రకాల గేట్లు ఏర్పాటు చేసారు.అద్దాల మండపం వద్ద గేట్ల వద్ద ప్రతి రోజూ విధి నిర్వహించే సిబ్బందికి దిన దినగండంగా మారింది. అక్కడ పని చేసే సిబ్బందిపై దళారులు దాడులకు పాల్పడుతున్నారు.ఇక కంచుగడప వద్ద గేటు వద్ద సెక్యూరిటి హోంగార్డులున్నా వారిపై కూడా దళారులదాడులు,హెచ్చరికలు తప్పటం లేదు. ఇక గురుదక్షిణామూర్తి గేటు వద్ద ఓ వైపు అతిధులు, మరో వైపు దొడ్డిదారిన వెళ్ళటానికి గేట్ల వద్ద దళారులు పొగు చేసిన వారితో గందరగోళంగా ఉంటుంది. స్వామికి నైవేద్యం తీసుకెళ్ళటానికి కూడా ఇబ్బందులు తప్పటం లేదు.ఇక సామాన్య భక్తులను ధ్వజస్థంభం వద్ద నుంచి అడ్డంగా క్యూలైన్ ఏర్పాటు చేసారు.దాంతో పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది.ఈ గేట్ల వల్ల సిబ్బందికి ఎక్కడేలని తలనొప్పి చోటు చేసుకుంది.స్వామి అమ్మవార్ల ఉత్సవర్లను ఊరేగింపుకు తీసుకువచ్చే సమయంలో,నైవేద్యం సమయంలో తీవ్ర ఇబ్బంది ఏర్పడుతుంది.అతిధులను తీసుకెళ్ళాలన్నా ఇబ్బందులు తప్పటం లేదు. గతంలో ఆలయంలో ఒకే గేటు,ఓవర్‌బ్రిడ్డి ఉ ఒడేది.అది కంచుగడప నుంచి భక్తులు ప్రవేశిస్తే అభయవెంకటేశ్వరస్వామి ఆలయం నుంచి తూర్పునకు ఓవర్ బ్రిడ్డిని ఏర్పాటు చేసారు.అప్పటిలో సజావుగా సాగేది. అప్పటిలో ఆలయంలో దళారుల దందా లేదు.మధ్యవర్తుల బాధ లేదు.కానీ నేడు దళారులే రెగ్యూలర్ సిబ్బందిని శాసించే పరిస్థితి చోటు చేసుకుంది. దాంతో పనిచేసే ఉద్యోగులు కూడా భయభ్రాంతులౌతున్నారు.ఇప్పటికైనా ఆలయాధికారులు ఇంజనీరింగ్ అదికారులు క్షుణ్ణంగా పరిశీలించి అడుగడుగునా గేట్ల సంప్రదాయానికి స్వస్తి చెప్పకుంటే భవిష్యత్తులో అధికారులే ఇబ్బందులు ఎదుర్కొక తప్పదనే వాస్తవాన్ని గ్రహించాలి.



## సంక్షేమ పథకాలే సర్కారు పనితీరుకి కొలమానం

### డిప్యూటీ సిఎంతో అవురువాడ గ్రామస్తులు

**విశాఖపట్నం, జూలై 5, ప్రభాతవార్త** మాడుగుల మండలంలోని జాలంపల్లి సచివాలయం పరిధిలో గల శివారు గ్రామాలైన ఎల్. కొత్తపల్లి, గొప్పులపాలెం, మాడవీడు, సిరిపురం, గొప్పూరు, కుమ్మందాని పేట, కొత్త మామిడిపాలెం, రావిపాలెం, పెద్ద పిట్టగడ్డ, చిన్న పిట్టగడ్డ, జారంపాలెం జూలంపల్లి, పాతూరు, కామకుంటం, కొండవీధిలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు గడపగడపలో తిరుగుతూ అన్ని గ్రామల్లో 12 రకాలైన పథకాల ద్వారా 3001 మందికి 16,79,42,00 కోట్ల రూపాయల సంక్షేమ లబ్ధిని చేకూర్చమని తెలిపారు. ప్రతి ఇంటికి మంచి నీరు అందించే దిశగా 2.3 కోట్ల రూపాయలతో అన్ని గ్రామాలకు మంచినీరు అందిస్తున్నామని, అదేవిధంగా 69 మంది లబ్ధిదారులకు 1.24 కోట్ల రూపాయలతో జగనన్న ఇల్లు మంజూరు చేసామని మంత్రి తెలిపారు. అనంతరం నలబై లక్ష రూపాయలతో ఏర్పాటు చేసిన నూతన సచిమాలయ భవనాన్ని ప్రారంభించారు.



జంపల్లిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు 20.9 లక్షల రూపాయలతోను, గొప్పుల పాలెంలో 12.75 లక్షల రూపాయలతో ఆధునికరించిన నాడు-నేడు పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అంగన్వాడి కేంద్రాలను పరిశీలించి మెరుగైన ప్రతిభ కనబరిచిన అంగన్వాడి కేంద్ర నిర్వాహకులను మంత్రి సన్మానించారు. నూతన అంగన్వాడి కేంద్రాలకు ప్రతిపాదన సిద్ధం చేయమని అధికారులను సూచన చేశారు. కొండ వీధి నుండి కామ కుంధం గ్రామానికి రోడ్డు నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు.



## బస్సుయాత్ర విజయవంతం చేయండి

### మాజీ మంత్రి నెట్టెం రఘురామ్

**జగ్గయ్యపేట, జూలై 5, ప్రభాతవార్త :** ఆంధ్ర రాష్ట్రంలో అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చివరి రోజులు దగ్గరపడ్డాయని, రాబోవు రోజుల్లో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఏర్పాటుకు పార్టీ శ్రేణులు కంకణధారులవ్వాలని, ఈనెల 7, 8, 9 తేదీల్లో జరుపతలబెట్టిన బస్సు యాత్రను విజయవంతం చెయ్యాలని మాజీమంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్ పిలుపునిచ్చారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని తన నివాసంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో టిడిపి బస్సు యాత్ర షెడ్యూల్‌ను వెల్లడించారు. 7వ తేదీన తిరువూరు నియోజకవర్గంలోని గంపలగూడెం మండలం తోటమూలలో బస్సుయాత్రకు శ్రీకారం చుడతామని అదే రోజు రాత్రికి విసన్నపేటకు చేరుకోవటంతో ఆరోజు యాత్ర ముగుస్తుందన్నారు. 8వ తేదీన చింతలపూడిలో యాత్ర ప్రారంభమై సాయంత్రానికి జి కొండూరు మీదుగా జక్కంపూడి వరకు కొనసాగుతుందన్నారు. 9వ తేదీన విజయవాడలోని చుట్టుకుంట వద్ద ప్రారంభం అవుతుందన్నారు. చివరి రోజు విజయవాడ తూర్పు నియోజకవర్గం కొత్తూరులోకి ప్రవేశించి చుట్టగుంట సెంటర్‌లో అదే రోజు బహిరంగ సభతో ఈజిల్లాలో బస్సుయాత్ర ముగుస్తుందన్నారు. మే 28వ తేదీన రాజమహేంద్రవరంలో నిర్వహించిన మహానాడు కార్యక్రమంలో పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన మేనిఫెస్టో అంశాలను, అలాగే ప్రస్తుత వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వ వైఫల్యాలను ఈయాత్రలో ప్రజలకు వివరిస్తామన్నారు. అలాగే మిగిలిన పథకాలన్నీ సక్రమంగా అమలుచేయటం సాధ్యం కాక స్వలాభంపైవున్న దృష్టితో ప్రజలకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. నోరు తెరిస్తే అబద్ధం చెప్పే సిఎం తన పరిపాలన నైజం ఎలా ఉంటుందో రాష్ట్రంలో దెబ్బతిన్న శాంతి భద్రతలను గమనిస్తే అర్ధమవుతుందన్నారు. వాలంటీర్ల పేరుతో కార్యకర్తలను పెట్టుకుని ప్రజల సొమ్ము వారికి నెలకు రూ.5 వేల వంతున చెల్లిస్తూ తమ పార్టీ పనులు చేయించుకుంటున్న తీరు తెన్నులను ప్రతిచోట గమనించవచ్చునన్నారు. ఒక్కఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్మోహనరెడ్డి వ్యవస్థలను ఏవిధంగా నాశనం చేశారో సుస్పష్టం అవుతుందని, పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తిరిగి జగన్మోహనరెడ్డికి అధికారం ఇవ్వకూడదన్నారు. అదే జరిగితే ఇక ఆంధ్రప్రదేశ్‌ను ఎవ్వరూ రక్షించలేరని ఆందోళన వ్యక్తంచేశారు. బస్సుయాత్రను దిగ్విజయం చేసేందుకు ఆయాప్రాంతాల పార్టీ నాయకులు, కార్యకర్తలు సమాయత్తం కావాలని విజ్ఞప్తిచేశారు.



# కనివిని ఎరుగని రీతిలో ఆడుదాం ఆంధ్రా క్రీడలు : మంత్రి రోజా

**తిరుపతి (క్రీడా), జులై 5 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామీణ క్రీడలను ప్రోత్సహించి, యువత ప్రతిభను వెలికి తీసి రాష్ట్ర, దేశ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో రాష్ట్రంలో ఆడుదాం ఆంధ్రా క్రీడలు గాంధీ జయంతి అక్టోబర్ 2న ప్రారంభించనున్నామని రాష్ట్ర యువజన క్రీడలు, సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి ఆర్కె రోజా అన్నారు. బుధవారం సాయంత్రం స్థానిక గ్రాండ్‌రిట్జ్ హోటల్ నందు యూత్ సర్వీసెస్ అండ్ స్పోర్ట్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ వాణి మోహన్, ఎండి హర్షవర్ధన్, సెట్విన్ సిఇఒ మురళికృష్ణ, చీఫ్ కోచ్‌లతో పర్యాటక శాఖ మంత్రి ఆడుదాం ఆంధ్రా క్రీడల నిర్వహణ పై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రమంతా ప్రతి సచివాలయ స్థాయిలో 17 సంవత్సరాల వయస్సు పై బడిన యువతకు క్రికెట్, బాడ్మింటన్, వాలీబాల్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో క్రీడల్లో అవకాశం కల్పించి అక్కడి నుండి మండల, అసెంబ్లీ, జిల్లా రాష్ట్ర స్థాయిల్లో ఎంపిక జరిగి ప్రతిభ కనబరిచిన వారికి రూ. 12 కోట్లతో నగదు బహుమతులు ప్రథమ, ద్వితియ, తృతియ స్థానాల్లో గెలుపొందిన క్రీడా కారులకు అందించనున్నామని ఆ మేరకు జిల్లా స్థాయి కలెక్టర్ల అధ్యక్షతన కమిటీలు ఏర్పాటు కావాలని అన్నారు. 46 రోజులు పాటు జరిగే ఈ క్రీడా పోటీలు 2,99,000 జరగనున్నాయని అన్నారు. మరో రూ. 42 కోట్లతో క్రీడాకారులకు క్రీడా కిట్స్ అందించాలని అన్నారు. క్రీడల్లో పాల్గొనడానికి యువ కోసం ప్రత్యేక యాప్ తయారు చేసి నమోదు చేసుకునేలా చూడాలని అన్నారు. క్రీడల్లో మాజీ క్రీడాకారులు, ప్రతిభావంతులు, అంబాసిడర్లు పాల్గొనేలా చూడాలని అన్నారు. క్రీడల నిర్వహణకు ప్రభుత్వ పాఠశాలలు క్రీడామైదానాలు సిద్ధం చేయాలని, ప్రభుత్వం పాఠశాల ఫిసికల్ డైరెక్టర్లు, భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహణ వుండాలని అన్నారు. చెన్నై ఐపిఎల్ లాగా ఆంధ్రా ఐపిఎల్‌క్రీడాకారులను తయారు చేయడానికి, విశాఖ, తిరుపతి, మంగళగిరి, రాజమంత్రి ప్రాంతాల్లో 20 ఎకరాలలో క్రికెట్ స్టేడియంలను ఏర్పాటు చేయడానికి చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సమీక్షలో క్రీడల చీఫ్ కోచ్‌లు బాలాజీ, సయ్యద్ సాహెబ్, వివిధ క్రీడల కోచ్‌లు, ఆర్కియాలజీ ఎడి శివకుమార్ పాల్గొన్నారు.

# జగన్‌మోహన్‌రెడ్డిని ఏ విషయంలో ఆదర్శంగా తీసుకోవాలి?

### -మంత్రి రోజాకు జనసేన తిరుపతి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కిరణ్‌రాయల్ ప్రశ్న

**తిరుపతి ప్రెస్‌క్లబ్,జులై 5 ప్రభాతవార్త:** నిన్నటి రోజున చిత్తూరులో 'అమూల్' డైరీ శంకుస్థాపన కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రి ఆర్‌కె.రోజా మాట్లాడుతూ సిఎం జగన్ ఇన్స్పిరేషన్ స్టార్ అని,జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ఇమిటేషన్ స్టారని వ్యాఖ్యానించడాన్ని జనసేన తిరుపతి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కిరణ్‌రాయల్ తప్పుపట్టారు.ఈ మేరకు బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆయన జనసైనికులతో కలిసి జగన్ దేనికి ఇన్స్పిరేషన్,అమూల్ బేబీ జగన్ అనే ప్లకార్డులను మీడియా ముందు ప్రదర్శించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గంజాయి సప్లై చేస్తూ రాష్ట్రాన్ని సర్వనాశనం చేసినందుకా,భార్య కోసం బాబాయిని లేపేసినందుకా,మద్యపాన నిషేధం చేస్తానని చేయకుండా లక్షల కోట్లు దోచుకున్నందుకా,కోడి కత్తి డ్రామా ఆడినందుకా,మూడు వేల మంది కౌలు రైతులు ఆత్మహత్య చేసుకున్నందుకా,మహిళలపై జరుగుతున్న హత్యలు,అత్యాచారాలు అరికట్టనందుకా,రాష్ట్రంలో ల్యాండ్, శాండ్,వైన్,మైన్, ఎర్రచందనం అక్రమ రవాణాలో లక్షల కోట్లు దోచుకున్నందుకా,విద్యుత్ ఛార్జీలు,బస్ ఛార్జీలు పెంచినందుకా? దేనిని చూసి పవన్‌కళ్యాణ్ జగన్‌ను చూసి ఆదర్శంగా తీసుకోవాలని మంత్రి రోజాను సూటిగా ప్రశ్నించారు.జగన్ పాలనంతా అవినీతి,అరాచకం,అక్రమ కేసులు,భూకబ్జాలు ఇవే కదా.ఆయన పాలన చూసి ఇతర రాష్ట్రాల ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు.ఎన్ని కోట్లు లంచంగా తీసుకుని అమూల్ సంస్థకు విజయా డైరీని లీజుకు ఇచ్చారో రోజా చెప్పాలన్నారు.చంద్రబాబునాయుడి పాల డైరీని ముట్టడిస్తామని చెప్పే నువ్వు..మంత్రి పెద్దిరెడ్డికి చెందిన శివశక్తి డైరీపై ముట్టడి చేసే దమ్ముందా అంటూ ఛాలెంజ్ విసిరారు.మీకు దమ్ముంటే 175 నియోజకవర్గాల్లో రోడ్లు వేయాలని,రాష్ట్ర వ్యాప్తంగా మద్యపాన నిషేధం అమలు చేయాలని అప్పుడే మీది దమ్మున్న ప్రభుత్వమని మేము అంగీకరిస్తామన్నారు.జగన్‌కు చాక్లెట్లు ఇచ్చిన నీకు నగరి ప్రజలు బిస్కట్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు.6 నెలల తరువాత జబర్దస్త్ షోకు రెడీగా ఉండు అని రోజాకు సలహా ఇచ్చారు.ఇకనైనా మాట్లాడే ముందు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని,లేకుంటే మా అధినేత చెప్పినట్లు మీ బతుకుల గురించి మేము మాట్లాడితే..మీ చెవల్లో నుండి రక్తాలు కారుతాయని హెచ్చరించారు.సమావేశంలో జనసైనికులు రాజారెడ్డి,ముక్కు సత్యవంతుడు,హేమకుమార్,కొండా రాజమోహన్,మనోజ్,తదితరులు పాల్గొన్నారు.

## భారీగా అక్రమ బంగారం, విదేశీ సిగరెట్లు పట్టివేత

**శంషాబాద్ జులై5,ప్రభాతవార్త:**రాజీవ్‌గాంధీ అంతర్జాతీయవిమానాశ్రయంలో బుధ వారం కోటి 37లక్షల విలువైన రెండు కిలోల 279 గ్రాముల బంగారాన్ని కస్టమ్స్ అధికారులు సీజ్‌చేశారు.ప్రయాణికుడు అక్రమంగా తరలిస్తున్న బంగారాన్ని గుర్తిం చిన కస్టమ్స్ అధికారులు దానిని స్వాధీనం చేసుకొని నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.నిందితులుచాకచాక్యంగా అండర్ వేర్‌లో బంగారం దాచి తరలిస్తు న్నట్లు కస్టమ్స్ అధికారులు గుర్తించారు.మరో కేసులో విదేశీ సిగరెట్లను అక్రమంగా తరలిస్తున్న ముఠాను కస్టమ్స్ అధికారులు పట్టుకున్నారు. ముగ్గురు నిందితులను అరెస్టుచేసి వారివద్ద లక్షకుపైగా విదేశీ సిగరెట్లు స్వాధీనం చేసుకున్నారు. కాంబోడి యాకు చెందిన స్మగ్లర్లు విదేశీ సిగరేట్లను హైదరాబాద్‌కు తరలిస్తూ పట్టుబడ్డారు.



బిక్షగాడిని హత్య చేసిన నిందితుడికి జీవిత ఖైదు శిక్ష పడేలా చేసిన పోలీసులతో పాటు ఎపిపి ని సన్మానిస్తున్న కొత్వాల్ ఆనంద్

## బండి సంజయ్ మార్పు ఎందుకు?

### కెసిఆర్‌తో సౌమ్యంగా ఉండి సఖ్యత నెరపడానికా?

### టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్

**హైదరాబాద్, జులై 5 ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న బండి సం జయ్‌ను తప్పించి కిషన్‌రెడ్డిని అధ్యక్షుడిగా చేయడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమి టని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు నిరంజన్ ప్రశ్నించారు. గాంధీభవన్‌లో ఏర్పా టు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కేంద్ర మంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి అధ్యక్షుడిగా నియమించి కెసిఆర్‌తో సౌమ్యంగా ఉండి సఖ్యత నెరవేర్చడానికా అంటూప్రశ్నించారు. డబ్బు వసూళ్ల కూడా బండి సంజయ్ మార్చడానికా అన్నారు. పుస్తులు అమ్మె నామినేషన్ వేసిన బండిసంజయ్ వందల కోట్లరూపాయల ప్రకట నలుఎలా ఇచ్చారని బిజెపి ఎమ్మెల్యే రఘునందన్‌రావు స్వయంగా ప్రశ్నించడం అనేక అనుమానాలకు తావిస్తుందన్నారు. ప్రజాసంగ్రామ యాత్ర పేరుతో రూ.500 కోట్ల రూపాయలు వసూలు చేశారని వార్తలు వస్తున్నాయని, ఈ వసూళ్ల బిజెపి అధిష్టాంన కనుసన్నలలో జరిగాయా అన్నది తేలాలి అన్నారు. తెలంగాణలో బిజెపి వ్యవహారాలు నడిపంఇంచిన మోడి, అమిత్ షా, నడ్డాల వైఫల్యానికి బండి సం జయ్ మార్పు నిదర్శనం అన్నారు. బిజెపి ప్రచార బాధ్యుడిగా నియమించిన ఈటల రాజేందర్‌తో బిజెపికి ఒరిగేది ఏమీ లేదన్నారు.

# పెండింగ్‌లో ఉన్న జీతాలు వెంటనే విడుదల చేయాలి : ఏఐటీయూసీ

**నగరి, జులై 5 ప్రభాతవార్త:** జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లో పని చేసే గ్రీన్ అంబాసిడర్(క్లాప్ మిత్ర) కార్మికులకు పెండింగ్‌లో ఉన్న సుమారు 20 నెలల జీతాలను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం.680 ప్రకారం పది వేల రూపాయలు జీతం ఇవ్వాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య డిమాండ్ చేశారు. చిత్తూరు జిల్లా గ్రీన్ అంబాసిడర్ వర్కర్స్ యూనియన్ జిల్లా సమితి సమావేశం బుధవారం నగరి ఏఐటీయూసీ కార్యాలయంలోఆ యూనియన్ కార్యదర్శి గోవిందస్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్య పనులు చేస్తూ గ్రామ ప్రజలను అనారోగ్యానికి గురి కాకుండా కాపాడుతూ చెత్తాచదారం పారిశుధ్య పనులు చేస్తున్న కార్మికులకు 20 నెలల పెండింగ్ ఉన్న జీతాలు వెంటనే రిలీజ్ చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో పారిశుధ్య పనులు ఎస్సీ, ఎస్టీ కార్మికులు పని చేస్తున్నారని, దుమ్ము ధూళిలో పని చేస్తూ కార్మికులకు జీతాలు రాకపోయినా గ్రామ ప్రజలు ఆరోగ్యం కోసం నిరంతరం పని చేస్తున్నారు. కావున వెంటనే పెండింగ్‌లోఉన్న 20 నెలల జీతాలు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో ఏఐటీయూసీ నగరి పట్టణ నాయకులు వేలన్, శేఖర్, బాషా, గ్రీన్ అంబాసిడర్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోవిందస్వామి, యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేంద్ర, ఉపాధ్యక్షులు ఏసుపాదం, కృష్ణయ్య, గిరి, మురళి, దేశప్ప, జిల్లానాయకులు, అన్ని మండలాల నుంచి పాల్గొన్నారు.

## ఐదవ షెడ్యూల్‌లోకి ములుగు జిల్లాలోని 23 గ్రామాలు:హైకోర్టు

**హైదరాబాద్, జులై 5, ప్రభాతవార్త :** ఆదివాసీ గ్రామాలను ఐదవ షెడ్యూల్ పరిధిలోకి వస్తాయని హైకోర్టు కీలక తీర్పునిచ్చింది. దీంతో ఆదివాసీల 75 ఏళన పాటు నిర్వహించిన పోరాటానికి ఫలితం దక్కినట్లయింది. రాష్ట్రంలోని ములుగు జిల్లా మంగపేట్ మండలంలోని 23 గ్రామాలు రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ పరిధిలోకి వస్తాయని ధర్మాసనం స్పష్టం చేసింది. చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భూయాన్ బుధవారం దీనిపై తీర్పునిచ్చారు. ఆదివాసీల పోరాటానికి అనుకూలం హైకోర్టు ధర్మాసనం తీర్పును వెలువరించింది.రాజ్యాంగ పరిధిలోని ఐదవ షెడ్యూల్ పరిధి లోకి మంగపేట్ మండలంలోని 23గ్రామాలురావని ఆదివాసీయేతర రాజకీయ నేత లు హైకోర్టును ఆశ్రయించగా ఆదివాసీలకు అనుకూలంగా తీర్పు వచ్చింది.

## నిబంధనలు అతిక్రమించిన.. 8 బ్యాంకులకు రిజర్వ్ బ్యాంక్ షాక్

### మహేశ్ కోపరేటివ్ బ్యాంక్‌కు రూ.65 లక్షల పెనాల్టీ

**హైదరాబాద్, జులై 5, ప్రభాతవార్త:** రిజర్వ్ బ్యాంక్ దేశంలోని 8 బ్యాంకులకు ఒకేసారి భారీ షాక్ ఇచ్చింది. నిబంధనలు అతిక్రమించినట్లు గుర్తించి వాటికి భారీగా పెనాల్టీలు వేసింది. ఈ జాబితాలో తెలుగు రాష్ట్రాలకు సేవలు అందిస్తున్న ఆంధ్రప్రదేశ్ మహేశ్ కోపరేటివ్ బ్యాంక్‌తో పాటు, టెక్‌టైల్స్ ట్రేడర్స్ కోపరేటివ్ బ్యాంక్, ఉజ్జెన్ నాగరిక్ సహకారి బ్యాంక్, పానిహటి కోపరేటివ్ బ్యాంక్, బెర్హంపూర్ కోపరేటివ్ బ్యాంక్, సోలాపూర్ సిద్దేశ్వర కోపరేటివ్ బ్యాంక్, ఉత్తరప్రదేవ్ కోపరేటివ్ బ్యాంక్, ఉత్తరపర కోపరేటివ్ బ్యాంక్ ఉన్నాయి. సైబర్ సెక్యూరిటీ నిబంధనలను అతిక్రమించినందుకు గాను ఆంధ్రప్రదేశ్ మహేశ్ కోపరేటివ్ బ్యాంక్‌కు 65 లక్షల రూపాయల మేర పెనాల్టీ విధించింది. 2022 జనవరి నెలో హ్యాకర్లు బ్యాంక్ నుండి 12.48 కోట్ల రూపాయలను కొట్టేసిన విషయం తెలిసిందే. బ్యాంకు తప్పిదం వల్లే ఈ దోపిడీ జరిగినట్లు సైబర్ సెక్యూరిటీ పోలీసులు గుర్తించారు. దీంతో బ్యాంకుపై భారీ పెనాల్టీ వేసింది. అలాగే డిపాజిట్లపై వడ్డీ రేటు నిబంధ నలను ఉల్లంఘించినందున టెక్స్‌టైల్ ట్రేడర్స్ కోపరేటివ్ బ్యాంక్‌కు 4.5 లక్ష రూపాయలు, ఉత్తరపర కోపరేటివ్ బ్యాంక్‌కు 2.5 లక్షల రూపాయలు, కెవైసీ నిబంధనలు అతిక్రమణ నేపథ్యంలో సోలాపూర్ సిద్దేశ్వర్ సహకారి బ్యాంకుకు 1.5 లక్షల రూపాయలు, బెర్హంపూర్ కోపరేటివ్ అర్బన్ బ్యాంకుకు 1లక్ష రూపాయలు, యూసీబీలు, కేవైసీ సంబంధిత నిబంధనలను అతిక్రమించినందున పనిహటి కోపరేటివ్ బ్యాంకుకు 2.5 లక్షల రూపాయలు, ఉత్తరప్రదేశ్ కోపరేటివ్ బ్యాంక్‌కు 26 లక్షల రూపాయలు జరిమానాను విధించింది.

## మేడారం జాతరకు రూ.75 కోట్లతో ప్రతిపాదనలు

**హైదరాబాద్, జులై 5, ప్రభాతవార్త:** వచ్చే ఏడాది ఫిబ్రవరిలో నిర్వహించనున్న మేడారం సమ్మక్క, సారలమ్మ జాతర నిర్వహణకు 75 కోట్ల రూపాయలతో రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు అందాయి. గత ఏడాది కూడా మేడారం జాతరకు రాష్ట్ర ప్రభుత్వం 75 కోట్ల రూపాయలను కేటాయించింది. అలాగే వచ్చే జాతరకు సంబంధించి మేడారంలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు, మౌలిక సదుపాయాలను కల్పించేందుకు ఈ మొత్తం అవసరమని జిల్లా యంత్రాంగం ప్రతిపాదించింది. భక్తులకు తాగు నీరు, పారిశుధ్య కార్యక్రమాల నిమిత్తం అత్యధికంగా 14.74 కోట్ల రూపాయలు, శాంతి భద్రతల పరిరక్షణ, భద్రతా ఏర్పాట్లను మెరుగుపరచేందుకు 10.50 కోట్ల రూపాయలు, గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ విభాగానికి 8.28 కోట్ల రూపాయలు, జిల్లా పంచాయితీ అధికారి 7.85 కోట్ల రూపాయలు, నీటి పారుదల శాఖ 6.11 కోట్ల రూపాయలు, రెవెన్యూ 5.25 కోట్ల రూపాయలు పంచాయితీరాజ్ శాఖ 4.35 కోట్ల రూపాయలు, విద్యుత్ శాఖ నుండి 4 కోట్ల రూపాయలు, రోడ్లు, భవనాల వాఖ నుండి 2.80 కోట్ల రూపాయలు, ఆర్టీసీ 2.25 కోట్ల రూపాయలు, రెవెన్యూ శాఖ 1.50 కోట్ల రూపా యలు, వైద్య, ఆరోగ్య శాఖ 1 కోటి రూపాయలు, సమాచార, పౌరసంబంధాల శాఖ 50లక్షల రూపాయలు, పర్యాటకశాఖ 50 లక్షల రూపాయలు, పశు సంవర్ధక శాఖ 30లక్షల రూపాయలు, మత్స్య శాఖ 24 లక్షల రూపాయలు, ఐసిడిఎస్ 23 లక్షల రూపాయలు, అగ్నిమాపక శాఖ 20 లక్షల రూపాయలు, అటవీశాఖ 20 లక్షల రూపాయలు, ఎక్సైజ్ శాఖ 20 లక్షల రూపాయలను ప్రతిపాదించాయి.

## సమాచార చట్టం కమిషనర్ల నియామకంపై హైకోర్టు అసంతృప్తి

**హైదరాబాద్, జులై 5, ప్రభాతవార్త:**సమాచార కమిషనర్ల నియామకాల్లో జరుగు తున్న జాప్యంపై హైకోర్టు ధర్మాసనం అసంతృప్తి వ్యక్తం చేసింది. సమాచార హక్కు చట్టం కమిషన్, హ్యూమన్ రైట్స్ కమిషన్ వంటివాటిని ఖాళీగా ఎందుకు పెడుతు న్నారని రాష్ట్ర ప్రభుత్వాన్ని తప్పుపట్టింది. ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ దాఖలు చేసిన పిల్‌పై బుధవారం హైకోర్టు విచారణను చేపట్టింది. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ అడ్వకేట్ జనరల్ ప్రసాద్ సమాచార హక్కు చట్టం కమిషనర్ల నియామ కానికి సంబంధించి నోటిఫికేషన్ జారీ చేశామని ధర్మాసనం దృష్టికి తెచ్చారు. ఈ నోటిఫికేషన్‌కు అగస్టు 4వ తేదీ వరకూ గడువు ఉందని తెలిపారు. దీనిపై ధర్మా సనం స్పందిస్తూ ఆర్టీఐ, హెచ్‌ఆర్సీ తదితర వాటికి సంబంధించిన నియామకాల విషయంలో జాప్యం సరికాదని వ్యాఖ్యానించింది. సమాచార కమిషనర్లు లేని పరిస్థితి తలెత్తవద్దని స్పష్టం చేసింది. ఈ నియామకంపై విచారణను అగస్టు 23కు వాయిదా వేస్తున్నట్లు హైకోర్టు పేర్కొంది.

## సిఆర్పీఎఫ్ భూమిలో నివాసితులకు అంతరాయం కలిగించొద్దు: హైకోర్టు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జులై5:** మియాపూర్ సీఆర్పీఎఫ్‌కు కేటాయించిన భూమిలో నివాసితులకు అంతరాయం కలిగించొద్దని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. మియాపూర్‌లో 40 ఎకరాల భూమిని ప్రభుత్వం ఇటీవల సిఆర్పీఎఫ్‌కు కేటాయించింది. ఈ నేపథ్యంలో ఈ భూమిలో 40 ఏళ్లుగా నివసి స్తున్న పేదలను ఖాళీ చేయించవద్దని పిల్ దాఖలైంది. వాదనలు విన్న ధర్మా సనం ఆగస్టు 23లోగా కౌంటర్లు దాఖలు చేయాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది. అప్పటి దాకా నివాసితులకు అంతరాయం కలిగించొద్దని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

## నిందితుడికి జీవిత ఖైదు శిక్ష పడేలా చేసిన పోలీసులకు సన్మానం

**హైదరాబాద్, జులై 5, ప్రభాతవార్త:** నాంపల్లి, హబీబ్‌నగర్, బంజారాహిల్స్‌లలో నాలుగేళ్ల క్రితం రోడ్డుపై నిద్రపోతున్న ముగ్గురు బిక్షగాళ్లను తలపై బండరాయితో మోది దారుణంగా హత్య చేసిన కేసులో మహమ్మద్ ఖాదర్ (46) అనే వ్యక్తిని వెంటనే అరెస్టు చేయడంతో పాటు అతనికి కోర్టులో జీవిత ఖైదు శిక్ష పడే లా చేసిన అప్పటి నాంపల్లి ఇన్‌స్పెక్టర్ ఖలీల్ పాషా బంజారాహిల్స్, హబీబ్‌నగర్ ఇన్‌స్పెక్టర్లు నరేందర్, సైదాబాబులతో పాటు కానిస్టేబుళ్లు మహమ్మద్ హసీబ్ అహ్మద్, శివాజీ, షేక్ ఖధీర్, గణేష్, సాయిప్రసాద్, భానుచందర్, నాలుగవ ఎంఎస్‌జె కోర్టులో అసి స్టెంట్‌పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీవాణిలను కొత్వాల్ ఆనంద్ బుధవారం బంజారా హిల్స్‌లోని కమాండ్ కంట్రోల్‌రూంలో తన ఛాంబర్‌లో ఘనంగా సత్కరించారు. 2019 డిసెంబర్, జనవరి నెలల్లో ఈ మూడు హత్యలు జరిగాయి. ఈ హత్యలు అప్పట్లో సంచలనాలు రేపాయి. ఈ హత్యలను ఒకే వ్యక్తి చేయగా అతను సైకోగా తేలింది. చివరకు అతన్ని అరెస్టు చేసి కోర్టులో ఛార్జిషీటు దాఖలు చేయగా దీనిని విచారించిన నాంపల్లి నాలుగవ ఎంఎస్‌జె కోర్టు ఐదురోజుల క్రితం నిందితుడికి జీవిత ఖైదు శిక్ష విధించింది. ఈ నేపథ్యంలో పోలీ సులతో పాటు ఎపిపిని కొత్వాల్ ఆనంద్ సన్మానించడంతో పాటు అందరిని అభినందించారు.

## నరేంద్ర మోడీ బిసిలకు ఇప్పటి వరకు ఏం చేయలేదు

### కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు

**హైదరాబాద్, జులై 5 ప్రభాతవార్త:** ప్రధానిమోడడి బిసిలకు ఇప్పటి వరకు ఏం చేయలేదని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు పేర్కొన్నారు. బుధవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో ఇందిరాగాంధీ పేదలకు ఇచ్చిన భూములను బిఆర్ఎస్ ప్రభుత్వం లాక్కుంటుందన్నాఉ. బిసి జనగణన చేపడామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ హామి ఇచ్చారన్నారు. కెసిఆర్ విఆర్ఓ వ్యవస్థను రద్దు చేసి తహశీల్దార్‌కు పని లేకుండా చేశారన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన ఇన్‌చార్జి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



**అనంతపురం, జులై 5 ప్రభాతవార్త బ్యూరో** ఈ నెల 8న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కళ్యాణదుర్గం పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లను మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సీఎం టూర్ కోఆర్డినేటర్ తలశీల రఘురామ్, మంత్రి ఉషాశ్రీచరణ్, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, కలెక్టర్ ఎం.గౌతమి, ఎస్పీ శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలని కోరారు. ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని సూచించారు.

## నేడు-రేపు తెలుగు రాష్ట్రాల్లో తిరిగే మరికొన్ని రైళ్లు రద్దు

**గుంతకల్లు రైల్వే, జులై 5 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్‌లోని, దక్షిణ మధ్య రైల్వే గుంటూరు డివిజన్‌లో జరుగుతున్న రైల్వే మౌలిక సదుపాయాల కల్పన పనుల కారణంగా ఈ నెల 06, 07 తేదీల్లో గురు, శుక్రవారాల్లో రెండు రోజులపాటు మరికొన్ని రైళ్లను కూడా రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపారు. గుంటూరు నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 17251 ఎక్స్‌ప్రెస్‌ను, గుంటూరు నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 17261ను, మచిలీపట్నం నుంచి ధర్మవరం వెళ్లే నెంబర్ 17215 కొండవీడు ఎక్స్‌ప్రెస్‌ను, సికింద్రాబాద్ నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17254 డెమోఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 6న రద్దు చేశారు. అలాగే ఈ నెల 07న, కాచిగూడ నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17252 ఎక్స్‌ప్రెస్‌ను, తిరుపతి నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17262 ఎక్స్‌ప్రెస్‌ను, ధర్మవరం నుంచి మచిలీపట్నం వెళ్లే నెంబర్ 17216 కొండవీడు ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 07న దక్షిణ మ ధ్య రైల్వే రద్దు చేసింది.

# అరణ్యరోదనలేనా!

≫ తాయా? అని కూడ ప్రశ్నించిందన్నారు. జాతిగర్వపడే ప్రాజెక్టు నిలిచిపోవటం మంచిదికాదని పిపిఎ నెత్తినోరు కొట్టుకుని చెప్పిందన్నారు.. కానీ సిఎంగా ఉన్న జగన్ మూర్ఖత్వంతో తాను అనుకున్నదే చేశారన్నారు..పోలవరంలోని పవర్ ప్రాజెక్టును కొట్టేయాలన్న దుర్మార్గపు ఆలోచనతో స్పిల్‌వే పనులు, ఈసీఆర్ఎఫ్ డ్యామ్ పనులు చేస్తున్న సంస్థలను వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వం ప్రీక్లోజర్‌లోపెట్టిందన్నారు.. కేంద్ర మాజీ మంత్రి అల్లుడు, ఒక ఐఎఎస్ అధికారి సమక్షంలో జగన్‌రెడ్డి పోలవరం ప్రాజక్టు నిర్మాణంలో ఉన్న సంస్థను వెయ్యికోట్లు డిమాండ్ చేశారన్నారు.. తన తండ్రి చనిపోయిన తరుణంలోనే జగన్‌రెడ్డి ఇలా అడగటంపై చాలా మంది నివ్వెర పోయారన్నారు. తర్వాత కిరణ్ కుమార్‌రెడ్డి సిఎం అయ్యాక ప్రాజెక్టు వ్యయం రూ.2వేల కోట్లు పెంచి, మరలా టెండర్లు పిలిచారని అన్నారు. జగన్‌రెడ్డి పవర్‌ప్రాజెక్టును కొట్టేయాలని చూసి నిర్మాణ సంస్థలను భయపెట్టి, పనులు ఆగిపోయేలా చేయటం వల్లే ప్రాజెక్టు వ్యయం రూ.2వేల కోట్లు పెరిగిందన్నారు.

**రివర్స్ టెండరింగ్ డ్రామా:**

జగన్‌రెడ్డి ఆడిన రివర్స్ టెండరింగ్ డ్రామాతో, ఆయన అనుకున్న సంస్థకు రూ,3,500 కోట్లు ఎక్కువకు పనులు కట్టబెట్టారన్నారు. 2020 ఆగస్టులో వరదలకు దయాఫ్రమ్ వాల్ కొట్టుకుపోతే, సెంట్రల్ వాటర్ కమిషన్, పీపీఏ చెప్పేవరకు జగన్‌రెడ్డి నిద్రపోయారని విమర్శించారు.. జగన్ ఆడిని రివర్స్ టెండరింగ్ డ్రామాలతో ఒకే ఏజన్సీకి ఒకే టెండర్‌ను కట్టబెట్టారని అన్నారు. రూ.2వేల కోట్లు ఆదాచేస్తున్నామని చెప్పి. రూ.3,500 కోట్లు ఎక్కువ కోట్ చేసిన సంస్థకు పనులు కట్టబెట్టారని దుయ్యబట్టారు. ఆ సంస్థకు ప్రాజెక్టు నిర్మాణంలో ఎలాంటి అనుభవం లేదని, అనుభవంలేని సంస్థ నిర్వాకంతో పోలవరం ప్రాజెక్టులో టిడిపి ప్రభుత్వం నిర్మించిన దయాఫ్రమ్‌వాల్ 2029 ఆగస్టులో గోదావరిలో వచ్చిన వరదలకు కొట్టుకుపోయిందన్నారు.. సెంట్రల్ వాటర్ కమిషన్, పోలవరం ప్రాజెక్టు అథారిటీ గుర్తించేవరక జగన్‌రెడ్డిగానీ, బుల్లెట్లు దింపుతానని వీరంగం వేసి అప్పటి రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి ఎవరూ గుర్తించేలేదని అన్నారు.. కమీషన్ల కోసం కక్కుర్తితో పోలవరం ప్రాజెక్టును, దానిలోని జలవిద్యుత్ ప్రాజెక్టును పూర్తిగా నాశనంచేశారన్నారు. పీపీఏ, కేంద్రప్రభుత్వం చెప్పినా వినకుండా జగన్‌రెడ్డి మూర్ఖంగా ముందుకెళ్లి కొత్తగా పనులు అప్పగించిన సంస్థ 15 నెలల వరకు ప్రాజెక్టు ప్రాంతంలో ఎలాంటి పనులు మొదలుపెట్టలేదన్నారు..అసలు రాష్ట్రంలో ఇరిగేషన్ శాఖ మంత్రి అంబటి ఎక్కడున్నారని అన్నారు. పులిచింతల డ్యామ్ కొట్టుకుపోతే, ఏడాదిన్నర నుంచి దాన్ని బిగించలేని అసమర్థుడు అంబటి అని విమర్శించారు.. పులిచింతల డ్యామ్‌కు గేట్ పెట్టకపోవటానికి కారణం ఇసుక తవ్వకాల కోసమే అన్నారు. గుండ్లకమ్మప్రాజెక్టుకు కూడ అందుకే గేట్ పెట్టలేదని దుయ్యబట్టారు. అన్నమయ్య ప్రాజెక్టు డ్యామ్ కొట్టుకుపోతే సిఎం ఏం చేశారని, కడపజిల్లాలోని ప్రజలకే న్యాయం చేయలేని సిఎం రాష్ట్రానికి ఏం చేస్తారని అన్నారు. అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోయినదు కేంద్ర మంత్రి షెకావత్ ఎపి ప్రభుత్వానికి చీవాట్లు పెట్టారని దేవినేని గుర్తుచేశారు. జగన్ నిర్వాకంతో ఇపుడు పోలవరంలో కొత్త దయాఫ్రమ్ వాల్ నిర్మించాలని కేంద్ర ఆలోచిస్తోందని అన్నారు. పోలవరం ద్రోహులుగా జగన్‌రెడ్డి, ఆయన పార్టీనేతలు చరిత్రలో నిలిచిపోతారన్నారు.

ఎపి అంటే 'అమరావతి', 'పోలవరం'..అని భావించి చంద్రబాబు ఈ రెండు నిర్మాణాలను శరవేగంగా జరిగేలా చూశారన్నారు.. రాజధాని అమరావతిని, పోలవరంను ఆయన రెండు కళ్లుగా భావించి వాటినిర్మాణాలు పూర్తయితే రాష్ట్రరూపురేఖలు మారిపోతాయని శ్రమించారని, కానీ జగన్ ప్రభుత్వం ఆ ఆశల్ని అడియాశలుగా మార్చి, రాష్ట్రాన్ని నాశనం చేసిందన్నారు. జగన్‌పాలనలో పోలవరం నిర్వాసితుల ఆర్తనాదాలు అరణ్య రోదనగానే మిగిలిపోయాయని అన్నారు.

# శరద్ పవార్ తొలగింపు

≫ గుర్తించి ధృవీకరణ ఇవ్వాలని కోరారు. తమకు మెజార్టీ ఎమ్మెల్యేల మద్దతున్నదని, 29 మంది ఎమ్మెల్యేలు, ఐదుగురుఎమ్మెల్సీలు తమవైపే ఉన్నందున తమదే అసలు సిసలైన ఎన్సీపీ అని అజిత్ వెల్లడించారు. పార్టీని స్థాపించిన ఆద్యుడు శరద్‌పవార్‌ను పార్టీనుంచి తొలగించడం ఇపుడు మహారాజకీయాల్లో సంచలనం కలిగించింది. అయితే శరద్‌పవార్ మాత్రం ఇవేమీ తాను లెక్కచేయనని, పార్టీ ఎన్నికల గుర్తులు కూడా తమకే చెందుతాయన్నారు. తన మద్దతుదారులతో మాట్లాడుతూ ఎన్నికల గుర్తు పోతుందన్న ఆందోళన వద్దని భరోసా ఇచ్చారు. ఇపుడు ఎంతమంది ఎమ్మెల్యేలు తమతో ఉన్నారన్నదే చర్చనడుస్తోందని, అయితే తానేమీ ఈ విషయాలపైశ్రద్ధపెట్టలేదని, గతంలో మాకు 68 మంది ఎమ్మెల్యేలున్నారని, తాను కొంతకాలం బయటకు వెళ్లడంతో 62 మంది తమను వీడివెళ్లిపోయారని ఆసమయంలో నావద్ద కేవలం ఆరుగురు మాత్రమే ఉన్నారని శరద్‌పవార్ గుర్తుచేసారు. ఎన్నికల్లో 62 మంది ఫిరాయింపుదారుల్లో కేవలం నలుగురు మాత్రమే వెనక్కిరాగలిగారని, మేం ఎన్నికల్లో కొత్తముఖాలతో గెలిచామని శరద్‌పవార్‌పేర్కొన్నారు. ఎవరైనాసరే రెబెల్ వర్గం తమ గుర్తును లాగేసుకుంటుందని భావిస్తుంటే నేను ఒక్కటే చెపుతున్నానని, పార్టీ గుర్తు మాతోనే ఉంటుందని, ఎక్కడికీ పోదని అన్నారు. పార్టీ కార్యకర్తలు ఎలాంటి ఆందోళన చెందనవసరం లేదని, నేనుసైతం గతంలో అనేక గుర్తులపై వేరువేరు ఎన్నికల్లో పోటీచేసిన అంశాన్ని శరద్‌పవార్ గుర్తుచేసారు.

# 4 రాష్ట్రాల పర్యటన

≫ ప్రారంభిస్తారు.6760 కోట్ల ఖర్చుతో ఈ ప్రాజెక్టునిర్మించారు. వారణాసి బిహెచ్‌యు క్యాంపస్‌లో పెట్రోకెమికల్స్ ఇంజనీరింగ్ టెక్నాలజీ వృత్తిశిక్షన కేంద్రాన్ని సందరిశస్తారు. కర్సారా గ్రామంలో సింధౌరా పోలీస్‌స్టేషన్ క్వార్టర్లు, ఇతర వసతుల కేంద్రాన్ని ప్రారంభిస్తారు. ఇక 8వ తేదీ ప్రధానిమోడీ తెలంగాణలోని వరంగల్‌కు చేరుకుంటారు. అక్కడ జరిగే బహిరంగ కార్యక్రమాల్లో పాల్గొని వివిధప్రాజెక్టులకు శంకుస్థాపనచేస్తారు. తెలంగాణలో 6100 విలువైన ప్రాజెక్టులకు భూమిపూజచేస్తారు. హైవే ప్రాజెక్టులే 5550కోట్లవరకూ ఉన్నాయి. కరీంనగర్ వరంగల్‌సెక్షన్ ఆధునీకరణ, రెండునుంచి నాలుగులేన్ల రహదారిగా మార్పునిర్మాణపనులను ప్రార:బిస్తారు. ఖాజీపేట్‌లో రైల్వే ఉత్పత్తియూనిట్‌కు శంకుస్థాపనచేస్తారు. సాయంత్రం 4.15 గంటలకు ప్రధానిమోడీ రాజస్థాన్‌లోని బికనీర్‌కు చేరుకుని 24,300 కోట్లతో రూపొందించిన అభివృద్ధిప్రాజెక్టులను ప్రారంభిస్తారని ప్రధాని కార్యాలయం ప్రకటించింది.

## నాంపల్లి నియోజకవర్గం బోగస్ ఓట్లపై ఎన్నికల కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నేతలు

**హైదరాబాద్, జులై 5 ప్రభాతవార్త:** హైదరాబాద్ జిల్లా పరిధిలోకి వచ్చే నాంపల్లి నియోజకవర్గంలో బోగస్ ఓట్లపై రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్‌కు కాంగ్రెస్ నేతలు ఫిర్యాదు చేశారు. బుధవారం నాంపల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ ఫిరోజ్ ఖాన్, టిపిసిసి ఉపాధ్యక్షులు నిరంజన్,కాంగ్రెస్ ఫిషర్‌మెన్ కమిటీ ఛైర్మన్ మెట్టు సాయికుమార్ బృందం వికాస్‌రాజ్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. నాంపల్లి నియోజక వర్గంలో నమోదైన బోగస్ ఓట్లపై వెంటనే విచారణ చేసి తొలగించాలని డిమాండ్ చేశారు.



## టీమిండియా ఆటతీరు మాకు బాగా తెలుసు

### వెస్టిండీస్ కెప్టెన్ బ్రాత్‌వైట్

**డొమినికా:** తమకు భారత్ టీమ్‌గురించి బాగా తెలుసునని దానికితోడు బాగా తెలిసిన పిచ్‌లపై ఆడుతున్నామని వెస్టిండీస్ కెప్టెన్ క్రెగ్ బాత్‌వైట్ అన్నాడు. భారత్ విండీస్ రెండు జట్లు ఈనెల 12నుంచి తొలిటెస్టు ఆడనున్నాయి. డొమినికా వేదికగా జరిగే ఈ మ్యాచ్‌కోసం ఇప్పటికే భారత్‌జట్టుప్రాక్టీస్‌ప్రారంభించింది. కెన్నింగ్టన్ ఓవల్‌లో భారత బృందం ప్రాక్టీస్ చేస్తోంది. టెస్టుసిరీస్‌కోసం ఆతృతగా ఎదురుచూస్తున్నట్లు విండీస్ కెప్టెన్ చెప్పారు. ప్రపంచకప్ క్వాలిఫయర్స్‌లో విండీస్ ఓటమి పాలయిన సంగతి తెలిసిందే..వరుస మూడు ఓటములతో వరల్డ్‌కప్ రేసు నుంచి టీమ్ తప్పుకుంది.కోలుకుని తమ డబ్ల్యుటిసి సైకిల్‌ను పాజిటివ్‌గా ఆరంభించేందుకు విండీస్‌కృషిచేస్తోంది. ఆటీమ్‌లో ఉన్న జేసన్ హభోల్డర్, అల్జారీ జోసెఫ్‌లు ఇద్దరూ విండీస్ జట్టుతో కలిసారు. కరీబియన్ జట్టు చివరిగా భారత్‌ను 2002లో ఓడించింది. తర్వాత నాలుగు సార్లు తలపడ్డాయి. ఈసారి పట్టుదలగా ఆడి విజయం సాధిస్తామని బ్రాత్‌వైట్ అన్నాడు. పిచ్ ఎలా ఉంటుందో మాకు ఒక ఐడియా ఉంటుంది. టీమిండియా ఎలా ఆడుతుందో కూడా మాకు బాగా తెలుసని మెంటల్‌గా సిద్ధం కావడంముఖ్యమని, బౌలర్లు, బ్యాటర్లుగా రెండు విభాగాల్లో ప్లాన్లు సరిగా అర్థం చేసుకోవాలి. వాటిని ఎలా అమలుచేస్తామనేదే ఫలితాన్ని నిర్దేశిస్తుందని బ్రాత్‌వైట్ అన్నాడు. డొమినికాలో తొలిమ్యాచ్ జరుగుతుందని ఫ్యాన్స్ అంతా స్టేడియానికి వచ్చి మద్దతివ్వాలని కోరాడు.

### మార్పులు చేర్పులతో యాషెస్ మూడో టెస్టుకు

# ఇంగ్లిష్‌టీమ్ రెడీ



**లండన్:** యాషెస్‌కు ఆతిథ్యం ఇస్తున్న ఇంగ్లండ్‌కు దారుణపరాభవం ఎదురవుతోంది. వరుస విజయాలతో పట్టుమీదున్న ఇంగ్లండ్‌కు ఆస్ట్రేలియా షాక్ ఇచ్చింది. రెండుమ్యాచ్‌ల్లో గెలిచి ఇంగ్లండ్‌ను సవాల్‌చేసింది. ఈక్రమంలో హెడింగ్లే వేదికగా ఆరోతేదీ మూడో టెస్టుకు రెండు జట్లు రెడీ అవుతున్నాయి. రెండో టెస్టులో బెయిర్‌స్టో స్టంపౌట్‌తో రెండుజట్లమధ్య వివాదం జరుగుతోంది. ఇంగ్లండ్ టీమ్‌తో ఈఘటన పెద్ద నిప్పురాజేసినట్లు తెలుస్తోంది. అందరూ ఊహించినట్లు లెజెండరీ పేసర్‌ను పక్కనపెట్టింది. ఇంగ్లండ్‌ఓడితే యాషెస్ సిరీస్ నష్టపోయినట్లే. గత యాషెస్‌ను కూడా ఆసీస్ గెలిచింది. ఈమ్యాచ్‌తోనే సిరీస్ ముగించేయాలని ట్రోఫీ తమ ఖాతాలో వేసుకోవాలని ఆస్ట్రేలియా భావిస్తోంది. ఆసీస్ స్టార్ స్టీవ్‌స్మిత్‌కు ఇది వందోటెస్టు అవుతుంది. గాయపడిన స్టీవ్‌స్మిత్ ఈ మూడో టెస్టుకు దూరం అయ్యాడు. యువ స్పిన్నర్ టాడ్‌మర్ఫీ ఈ మ్యాచ్‌లో స్పిన్‌బాద్యతలు తీసుకుని ఆసీస్‌జట్టును నడిపిస్తున్నాడు. ఇక ఇంగ్లండ్‌జట్టుపరంగాచూస్తేమ ఊడో టెస్టు ఆడే జట్టులోకి మార్క్‌వుడ్, క్రిస్ వోక్స్‌ను తీసుకున్నారు. ఇద్దరికోసం జేమ్స్ ఆండర్సన్, జోష్‌టంగ్‌ను పక్కనపెట్టింది. టంగ్ చివరిటెస్టులో భాగా రాణించాడు. మూడు కీలక వికెట్లు తీసుకుని సత్తాచూపించాడు. క్రిస్‌వోక్‌తో బ్యాటింగ్‌లోకూడా బలం పెరిగినట్లయింది. ఇక మోయిన్ ఆలీకూడా రీ ఎంట్రీ ఇస్తున్నాడు. దీనితోమూడో టెస్టుకు ఇంగ్లండ్ టీమ్‌లో జాక్‌క్రాలీ, బెన్‌డకెట్, హ్యారీబ్రూక్,జోరూట్, జానీ బెయిర్‌స్టో, బెన్‌స్టోక్స్, మొయిన్ ఆలీ, క్రిస్‌వోక్స్, ఓలిరాబిన్సన్, స్టువర్ట్‌బ్రాడ్, మార్క్‌వుడ్ తదితరులు ఉన్నారు.

## మా కుటుంబాలకు అదనపు భద్రత పెంచండి

### లీడ్స్ మేనేజ్‌మెంట్‌కు ఆసీస్‌జట్టు వెల్లడి



**లండన్:** యాషెస్‌సిరీస్‌లో ఇంగ్లండ్, ఆస్ట్రేలియాజట్లమధ్య జరుగుతున్న మూడో టెస్టు సందర్భంగా మా కుటుంబాలకు మరింతభద్రత కల్పించాలని ఆసీస్ జట్టు సభ్యులు కోరుతున్నారు. లీడ్స్ వేదికగా జరిగేమూడో టెస్టులోను విజయం సాధిస్తే యాషెస్ సిరీస్ ఆసీస్ సొంతం అవుతుంది. రెండోటెస్టు సందర్భంగా లార్డ్స్ లాంగ్‌రూమ్‌లోని సంఘటనల దృష్ట్యా అలాగేప్రేక్షకులు ప్రవర్తించిన తీరుతో తమ కుటుంబాలకు మరింతభద్రత కల్పించాలని ఆసీస్ ఆటగాళ్లు కోరారు. బెయిర్‌స్టో వివాదాస్పద స్టంపౌట్‌పై రాద్ధాంతం జరుగుతున్న సంగతి తెలిసిందే. ఇంగ్లండ్‌ఫ్యాన్స్ మోసగాళ్లు, మోసగాళ్లు అంటూ ఆసీస్‌టీమ్‌ను లాంగ్‌రూమ్‌వద్ద నినాదాలుచేసి హేళన చేసారు. అలాగే ఆసీస్ ఆటగాళ్లపట్ల ఎంసిసి సభ్యులు దురుసుగా ప్రవర్తించారు. దీనితో వారిపై ఎంసిసి సస్పెన్షన్ వేటువేసింది. మూడో టెస్టు జరిగే లీడ్స్‌లో బెయిర్‌స్టో సొంతమైదానంకావడంతో తమ కుటుంబసభ్యులకు అదనపు భద్రత కేటాయించాలని ఆసీస్ ఆటగాళ్లు విజ్ఞప్తిచేసారు. రెండో టెస్టుతర్వాత లార్డ్స్ మైదానంలో ఫ్యాన్స్ ఆసీస్‌జట్టు సహాయక సిబ్బంది కుమారుడిపట్ల అసభ్యంగా ప్రవర్తించినట్లు మాదృష్టికి వచ్చింది. మరో ప్లేయర్ తల్లిపట్లకూడా దురుసుగా వ్యవహరించినట్లు ఫిర్యాదులు వచ్చాయి. ఆసీస్ స్టార్ బ్యాటర్ స్టీవ్‌స్మిత్ తల్లి మైదానంనుంచి కాస్త ముందుగా బయటకువెళ్లేందుకు వస్తే ఆమెను గుర్తించిన పలువురు అసభ్యంగా వ్యవహరించారు.



## టీమిండియా మాజీ క్రికెటర్‌కు తృటిలో తప్పిన ప్రమాదం

**మీరట్:** టీమిండియా మాజీ క్రికెటర్‌ప్రవీణ్‌కుమార్‌కు తృటిలో పెద్దప్రమాదం తప్పింది. యుపిలోని మీరట్‌లో ప్రవీణ్‌కారును ఒక వాహనం ఢీకొట్టింది. కమిషనర్ నివాసం సమీపంలోనే ఈప్రమాదంజరిగింది. ప్రవీణ్‌తో పాటు ఆతడికుమారుడుకారులోఉన్నారు. పాండవ్‌నగర్ నుంచి తన ల్యాండ్‌రోవర్‌కారులో వస్తుండగా ఈప్రమాదంజరిగింది. కారుతీవ్రంగా ధ్వంసంకాగా ప్రవీణ్ ఆతడికుమారుడు మాత్రం సురక్షితంగా బయటపడ్డారు. ప్రమాదానికి కారణమైన వాహనం డ్రైవర్‌ను స్థానిక పోలీసులు అరెస్టుచేసారు. ప్రవీణ్ మీరట్‌లోనిముల్తాన్‌నగర్‌లో ఉంటున్నాడు. 2008లోలో ఆస్ట్రేలియాపై భారత్ సిబి సిరీస్ గెలవడంలో కీలకంగా ఉన్నాడు. టీమిండియా తరపున ఆరు టెస్టులు 68 వన్డేలు, పది టి20లు ఆడినప్రవీణ్‌కుమార్ 119 ఐపిఎల్‌మ్యాచ్‌లు ఆడాడు. వన్డేల్లో 5.13 ఎకానమీతో 78 వికెట్లుతీసాడు. ఆతడి అత్యుత్తమ బౌలింగ్‌ప్రదర్శన 4/31.



## విండీస్ దిగ్గజంతో టీమిండియా ముచ్చట్లు!

**డొమినికా:** వెస్టిండీస్‌తో టెస్టుసిరీస్‌కోసం భారత జట్టు సన్నద్ధం అవుతోంది. భారత బృందం అంతా విండీస్‌చేరింది. కెన్నింగ్టన్ ఓవల్‌ప్రాక్టీస్ సమయంలో టీమిండియాను ఒక విశేష అతిథి కలుసుకున్నారు. మాజీ లెజెండ్ విండీస్ దిగ్గజం సర్‌గారీఫీల్డ్‌సోబర్స్ అందరినీ కలిసారు. గ్యారీఫీల్డ్‌ను చూడగానే టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ, విరాట్‌కోహ్లీ వంటి వాళ్లు ఆతని దగ్గరకు వెళ్లి కలిసారు. గారీఫీల్డ్‌తో ఆటపై చర్చలు జరిపారు. టీమిండియా హెడ్‌కోచ్ రాహుల్‌ద్రావిడ్‌కూడా వచ్చి కలిసాడు. తనతోపాటు శుభ్‌మన్‌గిల్‌ను తీసుకొచ్చి పరిచయంచేసాడు. ఆ తర్వాత శార్దూల్‌ఠాకూర్‌ను ద్రావిడ్‌పరచియంచేసాడు. అజింక్యరహానె, రవిచంద్రన్ అశ్విన్‌లు కూడా గారీఫీల్డ్‌తో కరచాలనంచేసారు. గ్రేట్‌నెస్‌ముందు నిలబడితే అంటూ ఒక విడియోను బిసిసిఐ షేర్‌చేసింది. విండీస్‌లో ఉన్న అతిగొప్ప ఆల్‌రౌండర్లలో గారీఫీల్డ్‌సోబర్స్ ఒకడు. తన గౌరవార్థం కెన్నింగ్టన్ ఓవల్‌లో ఒక పెవిలియన్‌కు ఆయనపేరుపెట్టారు. ప్రస్తుతం సోబర్స్ వయసు 86 ఏళ్లు. ఆయినా క్రికెట్‌గురించి టీమిండియా జట్టుతో ఉత్సాహంగా మాట్లాడాడు.చిన్నతనంలో చూసినమ్యాచ్‌లు గుర్తొచ్చాయనిఅశ్విన్‌పోస్టుచేసాడు. 1990లు, 2000ల సంవత్సరాల్లో భారత్ ఇక్కడ ఆడుతుంటే టివిలోచూసిన రోజులు గుర్తొచ్చాయని ఆంటిగ్వాలో సర్‌వివ్‌రిచర్డ్స్‌ను కలిసానని,ఇపుడు సర్‌గ్యారీని కలిసిన గౌరవం దక్కిందని అశ్విన్‌పోస్టుచేసాడు.

## విండీస్ ప్రాక్టీస్‌లో జైస్వాల్‌కు కోహ్లీ పాఠాలు




**డొమినికా:** వెస్టిండీస్‌తో టెస్టుసిరీస్‌కుముందు టీమిండియాస్టార్‌బ్యాటర్ విరాట్‌కోహ్లీ నెట్స్‌లో తీవ్రంగా శ్రమిస్తున్నాడు. సహచర ఆటగాళ్లతోకలిసి నెట్‌ప్రాక్టీస్‌లో బిజీగా గడుపుతున్నాడు. రవిచంద్రన్‌అశ్విన్, రవీంద్ర జడేజా, జయదేవ్ ఉనద్కత్ వంటి సీనియర్ల బౌలింగ్‌లో కోహ్లీప్రాక్టీస్‌లో ఉన్నాడు. వెటరన్ ఆఫ్‌స్పిన్నర్ అశ్విన్‌బౌలింగ్‌లో రివర్స్ స్వీప్‌షాట్లను కోహ్లీప్రాక్టీస్‌చేసాడు. అంతర్జాతీయ క్రికెట్‌లోకోహ్లీ ఎప్పుడూ రివర్స్ స్వీప్‌షాట్లకు ప్రయత్నించడు. అయితేనెట్స్‌లో మాత్రం అశ్విన్‌బౌలింగ్‌లో రివర్స్‌స్వీప్ షాట్‌కు రవీంద్రజడేజా ఫిదా అయిపోయాడు. నెట్స్‌లో జైస్వాల్‌తో చాలా సమయం కోహ్లీగడిపాడు. ఆతడికి చాలా విషయాలు నేర్పాడు. తొలిసారిగా భారత టెస్టుజట్టులో జైస్వాల్‌కు చోటు దక్కింది. దేశవాళీ క్రికెట్‌తోపాటు ఐపిఎల్‌లో అద్భుతంగా రాణించడంతో సెలక్టర్లు ఈ యువ ఆటగాడికి పిలుపునిచ్చారు. డొమినికా వేదికగా జులై 12నుంచి ఈ రెండుమ్యాచ్‌ల టెస్టుసిరీస్‌ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌జ ఐస్వాల్ టెస్టుల్లో అంతర్జాతీయ అరంగేట్రంచేసే ఛాన్స్ ఉంది.

# మారుతి సుజుకీ నుంచి 'ఇన్విక్టో'

**ముంబై, జూలై 5:** హైబ్రిడ్ కార్ల మార్కెట్‌పై పట్టు బిగించేందుకు మారుతి మరో అడుగు ముందుకేసింది. స్ట్రాంగ్ హైబ్రిడ్ విభాగంలో రెండో కారును వినియోగదారులకు అందుబాటులోకి తెచ్చింది. 'ఇన్విక్టో' పేరిట ఎంపివిని బుధవారం మార్కెట్లోకి విడుదల చేసింది. ఈ కారు బుకింగ్స్‌ను జూన్ 19 నుంచే మారుతీ స్వీకరించడం మొదలుపెట్టిన విషయం విదితమే. ఇన్విక్టో విక్రయాలను మారుతి ప్రీమియం రేంజి కార్లకోసం ఏర్పాటు చేసిన నెక్సా షోరూంలలో చేపట్టనున్నారు. మూడు వరుసల సీట్లున్న ఈ కారు అందుబాటులో ఉంటుంది. ఈ కారు 4,755 ఎంఎం పొడవు, 1,850 ఎంఎం వెడల్పు, 1,795 ఎంఎం ఎత్తు ఉంది. నెక్సా బ్లూ, మిస్టిక్ వైట్, మెజిస్టిక్ సిల్వర్, స్టెల్లార్ బ్రాంజ్ వర్ణాల్లో ఇది విక్రయానికి సిద్ధమైంది. ఈ కారులో ఇంటెలిజెంట్ ఎలక్ట్రిక్ హైబ్రిడ్ సిస్టమ్‌తో 2.0 లీటర్ ఇంజిన్, 10.1 అంగుళాల స్మార్ట్ ప్లే మాగ్నమ్, డ్రైవ్ మోడ్ కలర్ థీమ్‌లతో కూడిన 7 అంగుళాల మల్టీ ఇన్ఫోటైన్‌మెంట్, ఆరు ఎయిర్ బ్యాగ్స్, నెక్స్ట్ జెన్ సుజుకీ కనెక్ట్ నుంచి 50 ఫీచర్లు, వన్‌టచ్ పవర్ టెయిల్ గేట్, హిల్‌హోల్డ్ అసిస్ట్, టిపిఎంఎస్, డ్యూయల్ జోన్ క్లైమెట్ కంట్రోల్, 360 డిగ్రీ వ్యూ మానిటర్, యాంబియంట్ లైటింగ్, పనోరమిక్ సన్‌రూఫ్ వంటి ఆకర్షణయమైన ఫీచర్లున్నాయి. ఇటీవల మా కొత్త కార్లు గ్రాండ్ విటారా, ఫ్రాంక్స్, జిమ్ని రాకతో విక్రయాలు స్థిరంగా వృద్ధి చెందుతున్నాయి. కార్బన్ న్యూట్రాలిటీకి మారుతి కట్టుబడి ఉంది. 2030-31 నాటికి సంస్థ మొత్తం ఆరు ఎస్‌యువిలను మార్కెట్లోకి తీసుకురానుంది. భారత మార్కెట్లో నెక్సా లైనప్‌లోని ఎనిమిదో కారు ఇన్విక్టో. ఈ కారు విసయవంతమై మార్కెట్లో మా విక్రయాల సంఖ్యను పెంచుతుందని బలంగా నమ్ముతున్నాం అని ఈ సందర్భంగా కంపెనీ ఎండి, సిఇఒ హిసాషీ టకేయుచి పేర్కొన్నారు. యువి విభాగంలో గత ఆరేళ్లగా మారుతి లీడర్‌గా ఉంది. బ్రెజ్జా, ఎర్టిగా, ఎక్స్‌ఎల్-6 వాహనాలు బ్రాండ్‌ను నిలబెట్టాయి అని సంస్థ విక్రయాలు, మార్కెటింగ్ విభాగం సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శశాంక్ శ్రీవాస్తవ వెల్లడించారు. తాజాగా టయోటా ఇన్నోవా హైక్రాస్ వాహనాన్ని మారుతి రీబ్యాడ్జ్ చేసి ఇన్విక్టోగా తీసుకొచ్చింది.



## జిఎస్‌టి దెబ్బకు 'హవాయి' కనుమరుగు

**ముంబై, జూలై 5:** పేదలు, దిగువ మధ్యతరగతి ప్రజలు ధరించే హవాయి చెప్పులు జిఎస్‌టి దెబ్బకు కనుమరుగవుతున్నాయి. పెరిగిన జిఎస్‌టితో వందలాది తయారీ కేంద్రాలు మూతపడుతున్నాయి. జిఎస్‌టి పెంపు కారణంగా దాదాపు 325 హవాయి చెప్పుల తయారీ యూనిట్లు మూతపడ్డాయని జలంధర్ రబ్బర్ గూడ్స్ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ తాజాగా తెలిపింది.

ఏడేళ్లక్రితం ఒక్క జలంధర్‌లోనే 400 హవాయి చెప్పుల తయారీ యూనిట్లు ఎంఎస్‌ఎంఇ పరిశ్రమలుగా ఉండేవి. జిఎస్‌టిని పెంచడం, అదే సమయంలో ప్రభుత్వ ప్రోత్సాహం లేకపోవడంతో వీటిలో దాదాపు 325 యూనిట్లు మూత



పడ్డాయని అసోసియేషన్ పేర్కొంటోంది. హవాయి చెప్పులపై జిఎస్‌టిని 5శాతం నుంచి 12 శాతానికి పెంచడమే యూనిట్ల మూసివేతకు కారణమని ఆయా పరిశ్రమల నిర్వాహకులు ఆరోపిస్తున్నారు. జలంధర్ రబ్బర్ గూడ్స్ తయారీదారుల సంఘం కార్యదర్శి రాకేష్ బెహల్ మాట్లాడుతూ, 2017 జులై 1న జిఎస్‌టిని ప్రవేశపెట్టినప్పుడు రూ.1000 కంటే తక్కువ ధర ఉన్న పాదరక్షలు, వస్త్రాలను 5శాతం జిఎస్‌టి శ్లాబ్ కింద ఉంచాలని నిర్ణయించారు. ఆ తర్వాత జిఎస్‌టి 7శాతం పెంచి 2 శాతం శ్లాబ్ కిందకు చేర్చారు. దీని ప్రభావం దేశవ్యాప్తంగా హవాయి చెప్పుల డిమాండ్, సరఫరాపై తీవ్రంగా పడింది అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతకుముందు ఈ ఉత్పత్తులపై వ్యాట్ రేటు చాలా రాష్ట్రాల్లో సున్నా లేదా కొన్ని రాష్ట్రాల్లో 0.5శాతం ఉండేది. పేదలు, దిగువ మధ్యతరగతి ప్రజలు ధరించే తక్కువ ధర హవాయి చెప్పులపై 12 శాతం జిఎస్‌టి అస్సలు సమర్థనీయం కాదని, వెంటిలేటర్‌పై ఉన్న హవాయి చెప్పుల పరిశ్రమను బతికించాలని పరిశ్రమల నిర్వాహకులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## స్టార్టప్ వ్యవస్థ బలోపేతానికి కృషి: పియూష్ గోయల్

**గురుగావ్, జూలై 5:** అంకుర సంస్థలను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ చెప్పారు. స్టార్టప్‌ల వ్యవస్థను ప్రోత్సహించేందుకే తప్ప నియంత్రించేందుకు ప్రభుత్వం ప్రయత్నించబోదని ఆయన స్పష్టం చేశారు. ఆ వ్యవస్థలో భాగమైన వర్గాలే స్వీయ నియంత్రణ పాటించాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. స్టార్టప్ 20 సదస్సులో పాల్గొన్న సందర్భంగా మంత్రి ఈ విషయాలు చెప్పారు. అంకుర సంస్థల పురోగతికి అవరోధాలు కల్పించాలనేది ప్రభుత్వాల ఉద్దేశం కాదనే స్పష్టమైన సందేశం స్టార్టప్‌లకు చేరాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. భారత్‌లో అవకాశాలను అందిపుచ్చుకోవాలని అంకుర సంస్థలను ఆహ్వానించారు. 2030 నాటికి అంకుర సంస్థల వ్యవస్థలోకి జీ20 దేశాలన్నీ కలిసి యేటా లక్ష కోట్ల డాలర్ల పెట్టుబడులు పెట్టేలా చూసేందుకు స్టార్టప్ 20 గ్రూప్ చేస్తున్న ప్రయత్నాలు సాకారమైతే స్టార్టప్‌లకు మరిన్ని ప్రయోజనాలు చేకూరగలవని గోయల్ చెప్పారు. సరైన అంకుర సంస్థలకు పెట్టుబడుల కొరతేమీ లేదని జీ20 షెర్పా అమితాబ్ కాంత్ స్పష్టం చేశారు. పటిష్టమైన వ్యాపార విధానాలున్న మంచి స్టార్టప్‌లకు నిధుల లభ్యత బాగానే ఉందని ఆయన చెప్పారు. ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్లకు పరిష్కార మార్గాలను కనుగొనేందుకు స్టార్టప్ వ్యవస్థ చురుగ్గా పని చేస్తోందని స్టార్టప్ 20 శిఖర సదస్సులో పాల్గొన్న సందర్భంగా ఆయన పేర్కొన్నారు. భారత్‌లో లక్ష పైచిలుకు స్టార్టప్‌లు, 108 యూనికార్న్‌లు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.



## రూ.15లకే లీటరు పెట్రోల్..కేంద్ర మంత్రి గడ్కరీ!


**న్యూఢిల్లీ, జులై 5:** భారీగా పెరిగిన పెట్రోల్ ధరలతో సామాన్యులు ఇబ్బందిపడుతున్నారు. అయితే పెట్రోల్ ధరకు సంబంధించి కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ కీలక ప్రకటన చేశారు. లీటరు పెట్రోల్‌ను రూ.15లకే అందించవచ్చని చెప్పారు. కానీ సగటున 60శాతం ఇథనాల్, 40శాతం విద్యుత్ తీసుకుంటే లీటరుకు రూ.15 చొప్పున పెట్రోల్ లభిస్తుందని తెలిపారు. ఇలా చేస్తే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. రాజస్థాన్‌లోని ప్రతప్‌గఢ్‌లో రూ.5,600 కోట్ల విలువైన 11 జాతీయ రహదారి ప్రాజెక్టులకు గడ్కరీ శంకుస్థాపన చేశారు. 219 కిలో మీటర్ల దూరం రూ.3,775 కోట్ల వ్యయంతో నాలుగు జాతీయ రహదారులు ప్రారంభించారు. 'సగటున 60శాతం ఇథనాల్, 40శాతం విద్యుత్ తీసుకుంటే, పెట్రోల్ లీటరుకు రూ.15 చొప్పున అందుబాటులో ఉంటుంది. ప్రజలకు ప్రయోజనం చేకూరుతుంది. కాలుష్యం, దిగుమతులు తగ్గుతాయి. దిగుమతులు సొమ్ము రూ.16లక్షల కోట్లు రైతుల ఇళ్లకు వెళ్తుంది అని గడ్కరీ అన్నారు. ప్రతాప్‌గఢ్ బైపాస్ నిర్మాణం వల్ల నగరంలో ట్రాఫిక్ ఒత్తిడి తగ్గుతుంది. రాస్ నుంచి బియోరా వరకు రోడ్డు నిర్మాణంతో భిల్వారా వైపు వెళ్లే వాహనాలు సులభ తరం అవుతాయన్నారు. దుంగార్‌పూర్, ఉదయ్‌పూర్, బన్స్వారా ప్రాంతాల్లోని గిరిజన ప్రాంతాలకు మెరుగైన కనెక్టివిటీ లభిస్తుందని చెప్పారు.



## వాణిజ్యం

## నష్టాల్లో సెన్సెక్స్, లాభాల్లో నిఫ్టీ

**ముంబై, జులై 5:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుస లాభాలకు బ్రేక్ వేసి నష్టాల్లో ముగిసాయి. విదేశీ ఇన్వెస్టర్ల కొనుగోళ్లతో కొత్త రికార్డులు నెలకొల్పుతూ దూసుకెళ్లిన సూచీలు బుధవారం అవాంతరం ఎదురైంది. ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు, ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు దిగడంతో ఒడుదుడుకుల అనంతరం సూచీలు ఫ్లాట్‌గా ముగిసాయి. చివరికి సెన్సెక్స్ 33.01 పాయింట్లు క్షీణించి 65,446.04 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 9.50 పాయింట్ల లాభంతో 19,398.50 పాయింట్ల వద్ద నిలిచింది. మారుతి సుజుకీ, టెక్ మహీంద్రా, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఐటిసి, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి, బజాజ్ ఫైనాన్స్, విప్రో, టాటా మోటార్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. కన్‌స్ట్రక్షన్, హాస్పిటాలిటీ సంస్థ పికెహెచ్ వెంచర్స్ తన ఐపిఒను ఉపసంహరించుకుంది. మంగళవారంతో ముగిసిన ఐపిఒ సబ్‌స్క్రిప్షన్‌కు ఆశించిన స్థాయిలో ఇన్వెస్టర్ల నుంచి స్పందన లేకపోవడంతో ఈ నిర్ణయం తీసుకుంది. 2,56,32,000 షేర్లు సబ్‌స్క్రిప్షన్‌కు ఉంచగా, 1,67,25,800 షేర్లకు మాత్రమే బిడ్లు లభించాయి. ఈ నేపథ్యంలో ఐపిఒను ఉపసంహరించుకుంటున్నట్లు ఆ కంపెనీ ఎన్ఎస్ఇకి సమాచారం అందించింది.



## మస్క్ నిర్ణయం సరైనదే: ట్విట్టర్ సిఇఒ

**వాషింగ్టన్, జులై 5:** ట్వీట్స్ వీక్షణకు లిమిట్ తీసుకొచ్చిన మస్క్ నిర్ణయంపై ట్విట్టర్ సిఇఒ లిండా యాకారినో స్పందించారు. మస్క్ తీసుకున్న కొత్త నిర్ణయాన్ని ఆమె సమర్థించారు. ట్విట్టర్ లాంటి ప్లాట్‌ఫామ్‌ను బలపరచడానికి ఈ నిర్ణయం సహాయపడుతుందన్నారు. ఈ విషయాన్ని ఆమె తన అధికారిక ట్విట్టర్ ఖాతాలో పంచుకున్నారు. మస్క్ నిర్ణయంపై తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో సిఇఒ ట్వీట్ చేశారు. 'ట్విట్టర్ లాంటి ప్లాట్‌ఫామ్‌ను బలోపేతం చేయడానికి ఇటువంటి నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ నిర్ణయం సరైనది' అంటూ ట్విట్టర్ సిఇఒ యాకారినో తన అభిప్రాయాన్ని వెల్లడించారు. ట్విట్టర్‌లోని బాట్స్‌ను గుర్తించి అరికట్టడం కోసమే ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. అయితే ఈ నిర్ణయంతో సాధారణ యూజర్లపై ఎక్కువ ప్రభావం ఉండదన్నారు.



ఎలాన్‌మస్క్ నిర్ణయం తీసుకున్న మూడు రోజుల తర్వాత ఈ సంస్థ సిఇఒ చేసిన మొదటి ట్వీట్ ఇదే కావడం విశేషం. ట్విట్టర్ సేవల్లో శనివారం రాత్రి నుంచి అంతరాయం ఏర్పడింది. ట్వీట్లను చూడలేకపోతున్నామంటూ చాలా మంది యూజర్లు యాప్‌లో నెలకొన్న అంతరాయంపై ఫిర్యాదు చేశారు. దీనిపై మస్క్ స్పందిస్తూ ట్విట్టర్‌లో పోస్టులను వీక్షించడంపై పరిమితులు తీసుకొచ్చినట్లు ప్రకటించారు. డేటా స్క్రాపింగ్, సిస్టమ్ మానిప్యులేషన్ల సమస్యలను పరిష్కరించడానికి ఈ నిర్ణయం తీసుకొచ్చినట్లు ఆయన వివరించారు. అయితే మస్క్ నిర్ణయంపై చాలా మంది అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇదే సరైన సమయంగా భావించిన మెటా, ట్విట్టర్‌కు పోటీగా థ్రెడ్స్‌ను తీసుకురానున్నట్లు ప్రకటించిన విషయం విదితమే.

## ఇన్ఫోసిస్‌కు సిఐఎస్ఒ గుడ్‌బై

**న్యూఢిల్లీ, జులై 5:** భారత ఐటి సేవల సంస్థ ఇన్ఫోసిస్ వరుసగా ఎదురు దెబ్బలు చవిచూస్తోంది. ఆరు నెలల కాలంలోనే ఇద్దరు ఉన్నత స్థాయి అధికారులు కంపెనీని వీడడం ఇన్వెస్టర్లను కొంత కలవరానికి గురి చేస్తోంది. ప్రస్తుతం కంపెనీలో చీఫ్ ఇన్ఫర్మేషన్ స్ట్రాటజీ ఆఫీసర్ (సిఐఎస్ఒ)గా ఉన్న విశాల్ సాల్వి ఇన్ఫోసిస్‌ను వీడారు. ఆయన సైబర్ సెక్యూరిటీ కంపెనీ క్విక్‌హీల్‌కి నూతన సిఇఒగా బాధ్యతలు చేపట్టేందుకు తాజా నిర్ణయం తీసుకున్నారు. సైబర్ సెక్యూరిటీ, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో సాల్వి విస్తృతమైన నైపుణ్యాన్ని కలిగి ఉన్నారు. ఇన్ఫోసిస్, పిడబ్ల్యూసి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, స్టాండర్డ్ చార్టర్డ్ బ్యాంకు, గ్లోబల్ ట్రస్ట్ బ్యాంకు, డెవలప్‌మెంట్ క్రెడిట్ బ్యాంకు, క్రాంప్టన్ గ్రీవ్స్ వంటి ప్రఖ్యాత సంస్థల్లో కీలక పాత్రల్లో పనిచేశారు. సైబర్ సెక్యూరిటీ రంగంలో 29యేళ్ల పాటు సుదీర్ఘ అనుభవం కలిగిన సాల్వి ఇన్ఫోసిస్ కంపెనీలో దాదాపు 7 సంవత్సరాలు పనిచేశారు. సైబర్ సెక్యూరిటీ పరిశ్రమలో విశ్వసనీయ సంస్థగా ఉన్న క్విక్ హీల్ సిఇఒగా విశాల్ బాధ్యతలు చేపట్టం కంపెనీకి కలిసొచ్చే అంశంగా ఉంది. నిరంతరం పెరుగుతున్న సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ భద్రత ప్రాధాన్యతలు ఈ రంగంలో వ్యాపారాన్ని పెంచుతున్నాయి. ఈ క్రమంలో సైబర్ భద్రతను అందరికీ ప్రాథమిక హక్కుగా మార్చే భాగస్వామ్య లక్ష్యానికి తాను పూర్తిగా కట్టుబడి ఉన్నట్లు విశాల్ సాల్వి తన నియామకం తర్వాత ఒక ప్రకటనలో తెలిపారు. సాల్వి బాధ్యతలు స్వీకరించిన క్విక్ హీల్ సైబర్ సెక్యూరిటీ కంపెనీ వ్యవస్థాపకుడు, అవుట్‌గోయింగ్ సిఇఒ కైలాష్ కట్కర్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా మారతారు. కస్టమర్ సెంట్రిసిటీ, ఇన్నోవేషన్ తమను ముందుకు నడుపుతుందని ఆయన తెలిపారు. భారతదేశంలోని సైబర్ సెక్యూరిటీ పర్యావరణ వ్యవస్థను మార్చడంతో పాటు ప్రపంచ పటంలో తమ స్థానాన్ని పటిష్టం చేసుకునేందుకు పూర్తిగా కట్టుబడి ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ మధ్యకాలంలో ఐటి కంపెనీ నుంచి ఉన్నతాధికారి స్థాయి వ్యక్తులు రాజీనామాలు చేయడం కొనసాగుతున్నాయి. 2023 ప్రారంభంలో ఇన్ఫోసిస్ ప్రెసిడెంట్ మోహిత్ జోషి, టెక్ మహీంద్రా సిఇఒగా చేరడానికి కంపెనీని వీడారు. దీనికి ముందు ప్రెసిడెంట్ రవికుమార్ ఎస్ కాగ్నిజెంట్ సిఇఒగా చేరారు. అలాగే సుదీప్ సింగ్ ఇన్ఫోటెక్ సిఇఒగా చేరడానికి వైదొలిగారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14